
FREE

# మనం-మన పరిసరాలు

## మూడో తరగతి



తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ,
హైదరాబాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

పరిసరాల విజ్ఞానం



రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,
తెలంగాణ, హైదరాబాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

# ఈ చిత్రాలున్న చోట కింద సూచించిన విధంగా చేయాలి




మీ టీచర్ చెప్పేది
వినండి - ఆలోచించండి, చెప్పండి



జట్టు పని



మీరు ఒక్కరే చేసే పని



విషయావగాహన



బొమ్మలు గీసి రంగులు వేయడం



సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని



ప్రశంస



ప్రశ్నించండి



చేసి చూపండి - చెప్పండి



నేనివి చేయగలనా?

# నేను కోరుకుంటున్న మార్పు నాతోనే వస్తుంది

1. ఎల్లప్పుడూ నాతో ఒక చేతిసంచీని తీసుకువెళతాను. షాపులో ఇచ్చే పాలిథీన్ కవర్లు వద్దని చెబుతాను!
2. పంపు (కుళాయి / నల్లా) నుంచి నేరుగా నీళ్లను వాడకుండా అవసరం మేరకు పాత్రల్లో పట్టుకుని వాడతాను! నీటి వృథాను నియంత్రిస్తాను!
3. విద్యుత్తును ఆదాచేసి, నెలనెలా కరెంటు బిల్లులఖర్చును తగ్గిస్తాను! కాలుష్యాన్ని నియంత్రిస్తాను!
4. చెక్కవస్తువులను వాడటంతోపాటు, చెట్లను నేను పెంచుతాను!
   ఇంటి లోపలా చుట్టూ బయటా మొక్కలను నేను నాటుతాను, నాటిస్తాను, వాటిని కాపాడతాను.
5. తడి, పొడి వ్యర్థ పదార్థాలను (చెత్తను) రెండుగా వేరు చేస్తాను - చెత్తను సేకరించే వ్యక్తికి నేరుగా నేను అందిస్తాను.
6. పాత వస్తువులను సేకరించి లేదా ఇంట్లోని పాతవస్తువుల్ని అవసరమైనవాళ్లకు ఇస్తాను.
7. అనవసరపు ప్రయాణాలు తగ్గిస్తాను. అవకాశం ఉన్నప్పుడల్లా నలుగురితో కలిసి ప్రయాణిస్తాను. సామాజిక రవాణా సౌకర్యాలను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగిస్తాను.
8. సూర్యకాంతిని పగలంతా ఉపయోగించి కరెంటు వాడకం వీలైనంతగా తగ్గిస్తాను.
9. కంప్యూటర్‌లో టిక్కెట్ బుకింగ్, ఈ-సేవలో బిల్లుల చెల్లింపు ద్వారా రోడ్లపై రద్దీని, ఇంధన వ్యయాన్ని, వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాను.
10. నేను అవసరమున్నంతనే ఆహారాన్ని వడ్డించుకొని తింటాను. వృథా చేయను.

పచ్చని జీవన శైలికి ఈ పది సూత్రాలు ... పదిమందికీ నేను పంచి, కనీసం ముగ్గురు వ్యక్తులు నాలాగ పాటించేలా కృషిచేస్తాను.



**పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు.**
**చెట్లను నాటుదాం - చెట్లను కాపాడదాం.**
**చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని కాపాడతాయి.**
**నీటివృథాను అరికడదాం - నీటిని పొదుపుగా వాడదాం.**
**తినేముందు, తిన్న తరవాత చేతులు, కాళ్లు కడుక్కుందాం.**
**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం -**
**ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.**

## తెలంగాణ ప్రభుత్వం
## మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

CHILD LINE
1098
NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

**1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి**

SCERT TELANGANA

# మనం - మన పరిసరాలు

## మూడో తరగతి

## పరిసరాల విజ్ఞానం


**సంపాదకులు**

**ప్రొఫెసర్ వి. సుధాకర్**
ఆంగ్లం, విదేశీయభాషల విశ్వవిద్యాలయం (EFLU), హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

**శ్రీ బి.ఆర్. జగదీశ్వర్ గౌడ్**
ప్రిన్సిపాల్, జిల్లా విద్య, శిక్షణ సంస్థ, ఆదిలాబాద్

**విషయనిపుణులు**

**శ్రీ సువర్ణ వినాయక్**
కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి, హైదరాబాద్

**శ్రీ అలెక్స్ ఎం. జార్జ్**
ఏకలవ్య, మధ్యప్రదేశ్

**శ్రీ కమల్ మహేంద్రూ**
విద్యాభవన్ సొసైటీ, ఉదయ్‌పూర్


**పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి**


**చారు సిన్హా** IPS (అడ్వైజర్, జెండర్ సెన్సిటివిటి)

డైరెక్టర్, ఎ.సి.బి. తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీమతి బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**డా॥ నన్నూరు ఉపేందర్‌రెడ్డి**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
హైదరాబాద్.



**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**




తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2012*
*New Impressions 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

మానవులందరూ సంఘజీవులు. ఆయా సమాజాలకు చెందిన నియమాలతో, జీవన విధానాలలో మమేకం కావడం ద్వారా సమాజంలో జీవించగలుగుతారు. ఇందుకోసం పిల్లలందరికీ తమ చుట్టూ ఉన్న పరిసరాలతో, సమాజాల గురించీ అవగాహన ఏర్పడాలి. ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం పేరుతో నేర్చుకుంటే, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిల్లో సాంఘికశాస్త్రం, విజ్ఞానశాస్త్రం పేర్లతో మరింత విస్తృతంగా నేర్చుకుంటారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాల గురించి, పరిసరాల ద్వారా, పరిసరాల కోసం అభ్యసించాల్సి ఉంటుంది.

జాతీయ విద్యాప్రణాళికా చట్రం 2005 (NCF), నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009 మార్గదర్శకాల ప్రకారం మన రాష్ట్ర విద్యాప్రణాళికా పరిధి పత్రం 2011 (SCF) రూపొందించారు. వీటి ప్రకారం తరగతివారీగా సాధించాల్సిన విద్యాప్రమాణాలను కూడా నిర్ధారించారు. వీటిని సాధించడానికి జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ (NCERT) ఇతివృత్తాలను, రాష్ట్ర విద్యాప్రమాణాలను, సిలబస్‌ను పరిగణనలోకి తీసుకుని 3వ తరగతికోసం పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకాన్ని **"మనం-మన పరిసరాలు"** అనే పేరుతో రూపొందించారు.

ఈ పాఠ్యపుస్తకంలో కుటుంబం, స్నేహితులు వాళ్ళ మధ్య సంబంధాలు, పని, ఆటలు, జంతువులు, మొక్కలు, ఆహారం, నీరు, నివాసాలు, ప్రయాణం, మన గ్రామం, తయారుచేసే వస్తువులు అనే ఇతివృత్తాలతో 16 పాఠాలు రూపొందించారు. పిల్లలందరికి అర్థమయ్యేలా సరళమైన భాష, చిత్రాలు, వాస్తవ చిత్రాలతో పాఠాలు ఉన్నాయి. పిల్లలకు ఉండే సహజమైన కుతూహలం, జిజ్ఞాస, ప్రశ్నించేతత్వం కొనసాగేలా చేయడానికి అభ్యాసాలు, కృత్యాలు ఉన్నాయి. ప్రతీ పాఠంలో పిల్లలు సొంతంగా సమాచారాన్ని సేకరించి జ్ఞాననిర్మాణం చేసుకోడానికి వీలుగా పరిశీలనలకు, అన్వేషణలకు, సమాచార నైపుణ్యాలకు సంబంధించిన కృత్యాలు, ప్రాజెక్టు పనులు వంటి అభ్యాసాలను చేర్చారు. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకుని కృత్యాలు, అభ్యాసాలు, ప్రశ్నలను ప్రతీ పాఠ్యాంశంలో అంతర్భాగంగా పొందుపరిచారు. పాఠం అనంతరం **'ఇవి చేయండి'** పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిలో విషయావగాహన, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు, ప్రశంస, ప్రశ్నించడం అనే సామర్థ్యాలను సాధించడానికి వీలుగా అభ్యాసాలు లోగోలతో కూడి ఉన్నాయి. అలాగే పాఠానికి సంబంధించిన ముఖ్యమైన భావనలను **'కీలకపదాలు'** రూపంలో చేర్చారు. పాఠంలోని ముఖ్యాంశాలను పునశ్చరణకోసం **'మనం నేర్చుకున్నవి'** అనే శీర్షికతో పొందుపరిచారు. పిల్లలు, తమను తాము సొంతంగా అంచనావేసుకోడానికి వీలుగా **'నేనివి చేయగలను'** అనే స్వీయమూల్యాంకనం అభ్యాసాన్ని కూడా చేర్చారు.

ఈ పాఠ్యపుస్తకం పిల్లలకు నేరుగా సమాచారాన్ని అందించకుండా, సొంతంగా గ్రహించడానికి ప్రాధాన్యమిచ్చింది. ఇందుకోసం తమతోటివారితో, ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో, సమాజ సభ్యులతో చర్చించేలా పూర్తి తరగతి గది కృత్యాలు, జట్టు కృత్యాలు, వ్యక్తిగత కృత్యాలు ఉన్నాయి. పరిసరాల గురించి పిల్లలు పరిసరాల్లోకి వెళ్ళి అధ్యయనం చేసినప్పుడు వాటిలో ఉండే విభిన్నత్వాన్ని, వైవిధ్యాన్ని అర్థంచేసుకోగలుగుతారు. సమాజంలో, పరిసరాల్లోని విభిన్నత్వాన్ని ఒక సహజమైన అంశంగా గుర్తించి దాన్ని ప్రశంసించగలుగుతారు. తమను తాము అవసరాలకనుగుణంగా మార్చుకొని సర్దుబాటు చేసుకోగలుగుతారు.

ఇందుకోసం ఉపాధ్యాయులు అనువైన సామగ్రిని, బోధన వ్యూహాలను రూపొందించుకొని అమలుపరచాలి. ఈ కోణంలో పాఠ్యపుస్తకాన్ని ఒక సహకారిగా మాత్రమే చూడాలి. పిల్లల అనుభవాలను, స్థానిక పరిసరాలను ఒక బలమైన వనరుగా భావించి పాఠ్యపుస్తకాన్ని సమర్థంగా అమలు చేస్తారని ఆశిస్తున్నాం. దీనివల్ల పిల్లల్లో ప్రక్రియా నైపుణ్యాలు వృద్ధిచెంది శాస్త్రాభ్యసనం పట్ల ఆసక్తి పెరుగుతుందని నమ్ముతున్నాం.

దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, చిత్రకారులు, విషయనిపుణులు, డి.టి.పి, లే-ఔట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికావిభాగసభ్యులకు అభినందనలు. పాఠ్యపుస్తకాన్ని అందంగా, ఆకర్షణీయంగా పిల్లల్లో ప్రక్రియా నైపుణ్యాలు వృద్ధిచెందేలా రూపొందించడంలో దిశానిర్దేశం చేసిన విషయనిపుణులకు ప్రత్యేక కృతజ్ఞతలు. సంపాదకవర్గానికి కూడా ధన్యవాదాలు. భాషాపరమైన సవరణలు చేసిన శ్రీ పోరంకి దక్షిణామూర్తి, విశ్రాంత ఉపసంచాలకులు తెలుగు అకాడమి, హైదరాబాద్, వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

**శ్రీమతి బి. శేషుకుమారి**
సంచాలకులు
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

తేది : 27-03-2012
స్థలం : హైదరాబాద్.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా!
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరినీ గౌరవిస్తాను. ప్రతివారితోనూ మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశం పట్లా, నా ప్రజలపట్లా సేవానిరతి కలిగిఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్,
విద్యాప్రణాళిక, పాఠ్య పుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాద్.

**శ్రీ కె. లక్ష్మీనారాయణ**
ఉపన్యాసకులు, జిల్లా విద్యాశిక్షణ సంస్థ,
అంగలూరు, కృష్ణాజిల్లా.

**శ్రీ బి. రామకృష్ణ,** స్కూల్ అసిస్టెంట్
GGHS నల్లగుట్ట, (న్యూ) సికింద్రాబాద్, హైదరాబాద్.

**శ్రీ ఎస్.సి. జగన్నాథ్,** ఎస్.జి.టి.
GHS కుల్సుంపురా, హైదరాబాద్.

**శ్రీ ఇ.డి. మధుసూదన్ రెడ్డి,** స్కూల్ అసిస్టెంట్
ZPHS. (Boys), కోస్గి మహబూబ్‌నగర్.

**శ్రీ కె.వి. సత్యనారాయణ,** ఎం.ఆర్.పి.
గరిడేపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

**శ్రీ షేక్ బ్రహ్మాజి షా,** ఎస్.జి.టి.
PS చిన్నతాళ్లపాలెం, రామచంద్రపురం మండలం,
తూర్పుగోదావరి జిల్లా.

**శ్రీ మేడా హరిప్రసాద్,** స్కూల్ అసిస్టెంట్
ZPHS ఆకుమళ్ల, సంజామల మండలం, కర్నూలు జిల్లా.

**శ్రీ గడ్డమీది రథంగపాణి రెడ్డి,** స్కూల్ అసిస్టెంట్
జి.ప.ఉ.పా. పోల్కంపల్లి, మూసాపేట (మం.)
మహబూబ్‌నగర్ జిల్లా.

**శ్రీమతి పులిపాటి పరమేశ్వరి,** ఎస్.జి.టి.,
M.P.U.P.S., తక్కళ్ళపల్లి, చింతపల్లి మం॥,
నల్లగొండ జిల్లా.

**శ్రీమతి వంగీపురం స్వర్ణలత,** స్కూల్ అసిస్టెంట్
ZPHS, పాత పట్టిసం, పశ్చిమ గోదావరి జిల్లా.

**శ్రీ కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.
PS పీర్యాతాండ, తుర్కపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

**కుమారి శాలిని**
విద్యాభవన్ సొసైటీ, ఉదయ్‌పుర్.

**శ్రీ ఎ. మహేందర్ రెడ్డి**
LFL HM, ప్రాథమిక పాఠశాల,
సోమనగుర్తి, రంగారెడ్డి జిల్లా.

**డా॥ ఆర్. సతీశ్‌బాబు**
PS బుర్కపిట్ట తాండా, సూర్యాపేట మండలం,
నల్లగొండ జిల్లా.

## సమన్వయం

**శ్రీమతి డి. విజయలక్ష్మి**
ఉపన్యాసకులు, రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణసంస్థ,
హైదరాబాద్.

**శ్రీ గడ్డమీది రథంగపాణి రెడ్డి**
స్కూల్ అసిస్టెంట్, ZPHS పోల్కంపల్లి, అడ్డాకల్ (మం.),
మహబూబ్‌నగర్ జిల్లా.

## చిత్రకారులు

**శ్రీ కూరెళ్ల శ్రీనివాసు,** స్కూల్ అసిస్టెంట్ తెలుగు, జి.ప.ఉ.పా. పోచంపల్లి, నల్లగొండ జిల్లా.

**శ్రీ బి. కిశోర్ కుమార్,** ఎస్.జి.టి. యు.పి.ఎస్. అల్వాల అనుమల మండలం, నల్లగొండ జిల్లా.

**శ్రీ సయ్యద్ అస్మదుల్లా,** డ్రాయింగ్ టీచరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖాజీపేట, వరంగల్ జిల్లా.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలు తమ చుట్టూ ఉన్న పరిసరాల గురించి అర్థం చేసుకోవాలి. ఆ పరిసరాలతో సర్దుబాటు కావాలి. ఇందుకోసం తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించడం, అన్వేషించడం ద్వారా పరిసరాల గురించి అవగాహన పొందాలి. కాబట్టి ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకానికి **'మనం-మన పరిసరాలు'** అని పేరుపెట్టారు.
- జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ (NCERT) పాఠ్యపుస్తకాల ఇతివృత్తాలను పరిగణనలోకి తీసుకొని మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా సిలబస్‌ను, పాఠ్యాంశాలను రూపొందించారు.
- మన కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, పని, ఆటలు, జంతువులు, మొక్కలు, ఆహారం, దుస్తులు, నివాసాలు, ప్రయాణం, నీరు, తయారుచేసే వస్తువులు, గ్రామం అనే ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలను రూపొందించారు.
- ఈ పాఠ్యపుస్తకంలోని 16 పాఠాలను నాలుగు భాగాలుగా (ఫార్మాటివ్ అసెస్‌మెంట్ కొరకు) చేశారు. మొదటి భాగంలో 4 పాఠాలు, 2వ భాగంలో 4 పాఠాలు, 3వ భాగంలో 5 పాఠాలు, 4వ భాగంలో 3 పాఠాలు ఉన్నాయి.
- ప్రతి పాఠంలో పిల్లలు సులభంగా అర్థంచేసుకోడానికి వీలుగా చిత్రాలు ఉన్నాయి. ప్రతీ పాఠం కూడా నిత్యజీవిత సన్నివేశాలు, సంఘటనలు లేదా పిల్లలకు పరిచయమున్న అనుభవాలతో ప్రారంభమౌతుంది.
- ఏ పాఠాన్ని బోధించినా ఆ పాఠం గురించి పిల్లల చేత మాట్లాడించాలి. వాళ్ళ అనుభవాలను చర్చించాలి. ఇందుకు సంబంధించిన కీలక ప్రశ్నలతో పాఠ్యబోధన ప్రారంభం కావాలి.
- పిల్లలు పరిశీలించేలా, తమ తోటివారు / కుటుంబ సభ్యులు / పెద్దలు / సమాజసభ్యుల నుండి సమాచారాన్ని సేకరించేలా, సేకరించిన సమాచారాన్ని పట్టిక రూపంలో తయారుచేసేలా, తోటివారితో చర్చించేలా, చిన్నచిన్న ప్రయోగాలు, అన్వేషణలు, ప్రాజెక్టుపనులతో కూడిన అభ్యాసాలు ఉన్నాయి.
- ఈ పాఠ్యపుస్తకం ప్రధానంగా పిల్లల్లో ప్రక్రియానైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దేశించినది. కాబట్టి పూర్తి తరగతి గదిలో, జట్టులో, వ్యక్తిగతంగా చేసేలా కృత్యాలు, అభ్యాసాలు ఉన్నాయి. వీటిని నిర్వహించడానికి వీలుగా లోగోలను కూడా చేర్చారు. వీటికి అవసరమైన సామగ్రిని ఉపయోగించి నిర్వహించాలి.
- పిల్లలు, ఏమి నేర్చుకున్నారో తెలుసుకోడంతోపాటు పిల్లల అనుభవాలను, ఆలోచనలను సృజనాత్మకతను వ్యక్తపరచడానికి ఉద్దేశించినవే అభ్యాసాలు. కాబట్టి పిల్లలందరూ పాల్గొనేలా అవకాశం ఇవ్వాలి.
- ప్రతీ పాఠం చివర **'ఇవి చేయండి'** అనే పేరుతో విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలు చేర్చారు. వీటిని పిల్లలు జట్టుగా లేదా వ్యక్తిగతంగా చేసేలా చూడాలి.
- ప్రతీ పాఠం చివర **'కీలక పదాలు'** ఉన్నాయి. ఇవి ఆ పాఠానికి సంబంధించిన ముఖ్యమైన భావనలు. పాఠం పూర్తి కాగానే కీలక పదాల మీద పిల్లల అవగాహనను పరీక్షించాలి. అట్లే **'మనం నేర్చుకున్నవి'** అనే శీర్షికతో పాఠంలోని ముఖ్యాంశాలు ఉన్నాయి. వీటిని పిల్లల చేత చదివించాలి. ఇవి పునశ్చరణకు ఉద్దేశించినవి.
- పాఠం చివర **'నేనివి చేయగలనా?'** అనే శీర్షికతో అభ్యాసం ఉంది. వాటిలోని అంశాలను పిల్లలే సొంతంగా గుర్తించేలా చూడాలి. వీటిలో తరగతిలోని 80% మంది పిల్లలు చేయగలిగినప్పుడే తరవాత పాఠాన్ని ప్రారంభించాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ పాఠంలో ప్రశ్నలు, కృత్యాలు / అభ్యాసాలను అంతర్భాగంగా చేర్చారు. అలాగే **'నేనివి చేయగలనా?'** అనే స్వీయమూల్యాంకన అభ్యాసం కూడా ఇందుకు ఉద్దేశించినదే. ప్రతీ పాఠం పూర్తికాగానే అభ్యాసాలలో పేర్కొన్న విధంగా సామర్థ్యాలవారీగా పిల్లల ప్రగతిని నమోదు చేయడానికి ఒక ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసుకుని నమోదు చేయాలి.
- జూలై, సెప్టెంబర్, డిసెంబర్, ఫిబ్రవరి మాసాల్లో ఫార్మాటివ్ మదింపు ప్రగతిని, అలాగే సెప్టెంబర్/అక్టోబర్, మార్చి/ఏప్రిల్ మాసాల్లో సమ్మేటివ్ మదింపు ప్రగతిని నిరంతర సమగ్ర మూల్యాంకనంగా నమోదుచేయాలి.
- ఉపాధ్యాయుల మార్గదర్శనం కోసం బోధనాభ్యసన వ్యూహాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను, తరగతి వారీగా, విషయం వారీగా, సిలబస్ వారీగా కరదీపిక రూపంలో తయారుచేసి పాఠశాలలకు అందివ్వడం జరిగింది. ఈ కరదీపిక సహాయంతో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించి తద్వారా విద్యార్థులందరూ ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.
- ఉపాధ్యాయుల మార్గదర్శనం కోసం బోధనాభ్యసన వ్యూహాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను, తరగతి వారీగా, విషయం వారీగా, సిలబస్ వారీగా కరదీపిక రూపంలో తయారుచేసి పాఠశాలలకు అందివ్వడం జరిగింది. ఈ కరదీపిక సహాయంతో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించి తద్వారా విద్యార్థులందరూ ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.



SCERT TELANGANA

# 3వ తరగతి పరిసరాల విజ్ఞానం - సిలబస్‌లోని అంశాలు

| | |
|---|---|
| 1. కుటుంబం, కుటుంబ సభ్యులు, స్నేహితులు వాళ్ళ మధ్య సంబంధాలు | కుటుంబంలోని సభ్యులు, పోలికలు, కుటుంబ చరిత్ర, రకరకాల కుటుంబాలు. |
| 2. పనులు, ఆటలు | కుటుంబంలోని సభ్యులు చేసే పనులు, ఒకరికొకరు సహకరించుకోడం, గ్రామంలో వృత్తులు, ఇతర పనులు చేసేవాళ్లు, వాళ్ల అవసరం, పనిచేసే పిల్లలు. |
| | రకరకాల ఆటలు, ఆటల ఆవశ్యకత, వస్తువులతో ఆడే ఆటలు, వస్తువులు లేకుండా ఆడే ఆటలు, వ్యక్తిగతంగా ఆడే ఆటలు, జట్లలో ఆడే ఆటలు, ఆటల నియమాలు, క్రీడాస్ఫూర్తి. |
| 3. జంతువులు | మన చుట్టూ ఉన్న జంతువులు, పక్షులు, వాటి నివాసాలు, పెంపుడు జంతువులు, వలస పక్షులు, ఏవి ఎలా వెళ్తాయి? జంతువులపట్ల దయ; కీటకాలు, వాటివల్ల లాభాలు, నష్టాలు. |
| 4. మొక్కలు | రకరకాల చెట్లు, ఇంట్లో పెంచుకునే మొక్కలు, వాటివల్ల ఉపయోగాలు, మనమెందుకు చెట్లను పెంచుకోవాలి? మన చుట్టూ పెరగని చెట్లు, నీటిమొక్కలు, ఎడారిమొక్కలు. |
| | ఆకులలోని రకాలు (పరిమాణం, అంచు, కొన, ఆకారం, రంగు) ఆకులు రాలడం, ఆహారంగా ఆకులు, ఆకులతో అలంకరణ, ఆకులతో ఆకారాల తయారీ, ఆకులతో ఆటలు, కంపోస్టు గుంత. |
| 5. ఆహారం | మనం ఆహారం ఎందుకు తినాలి? ఆహారం ఎక్కడినుంచి లభిస్తుంది? వండి తినే ఆహారం, వండకుండా తినే ఆహారం, వండే విధానంలో వైవిధ్యం, రకరకాల వంట పాత్రలు వాటి ఉపయోగం. |
| | వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లు, జంతువుల పక్షుల ఆహారపు అలవాట్లు, కలిసి భోజనం చేయడంవల్ల కలిగే ప్రయోజనం, వయస్సును బట్టి ఆహారపు అలవాట్లు. |
| 6. మన గ్రామం, పట నైపుణ్యాలు | గ్రామాలు, గ్రామంలోని సంస్థలు – ఉపయోగాలు, గ్రామానికి రాకపోకలు, గ్రామంలోని వాళ్లు చేసే పనులు. |
| | పటం గురించి అవగాహన, పటంలో గుర్తుల ఆవశ్యకత, పటం గీసే విధానం, పటం ద్వారా సమాచారాన్ని గ్రహించడం, తరగతిగది, బడి, వీధి, గ్రామపటం గీయడం. |
| 7. నివాసాలు | ఇల్లు ఆవశ్యకత, ఇళ్లలో రకాలు, తాత్కాలిక నివాసాలు, వివిధ ప్రాంతాల్లోని ఇళ్ళు, అపార్ట్‌మెంట్లు, ఇళ్ల పైకప్పులు. |
| | ఇంటిని అలంకరించుకునే విధానం, శుభ్రమైన ఇల్లు, ఇంట్లో పూలమొక్కలు పెంచడం, ఇంటిని అందంగా ఉంచడంలో సహకరించుకోడం, మన పనులు మనం చేసుకోడం, అపరిశుభ్రమైన ఇల్లు, వ్యర్థపదార్థాలను చెత్త కుండీలో వేయడం. |
| 8. మనం తయారుచేసే వస్తువులు, దుస్తులు | రకరకాల మట్టిబొమ్మలు, మట్టితో చేసిన పాత్రలు, వాటి ఉపయోగాలు, మట్టితో విగ్రహాలు, కుండల తయారీ, మట్టిపాత్రలు తగ్గడం, మట్టితో రకరకాల బొమ్మల తయారీ. |
| | బట్టల ఆవశ్యకత, బట్టల రకాలు, పిల్లలు వేసుకునేవి, పెద్దలు వేసుకునేవి, ఆడవాళ్లు, మగవాళ్ళు వేసుకునేవి, కాలానుగుణంగా వేసుకునే బట్టలు, దుస్తులు, సంప్రదాయాలు, కుట్టించుకున్నవి, రెడీమేడ్ దుస్తులు, వృత్తులను బట్టి ధరించే బట్టలు, ఉతికిన బట్టలు వేసుకోడం, బట్టలపై డిజైన్లు. |
| 9. నీరు | నీటి ఆవశ్యకత, నీటి వనరులు, నీటినిలవ, మనుషులకు, జంతువులకు మొక్కలకు నీళ్ల అవసరం, పరిశుభ్రమైన నీరు, అపరిశుభ్రమైన నీరు, మంచి అలవాట్లు, నీటికొరత, నీటిపొదుపు. |
| 10. ప్రయాణం | ప్రయాణం, ప్రయాణానికి వాహనాల ఆవశ్యకత, దూరం, అవసరాన్నిబట్టి ప్రయాణ సాధనాలు, ప్రయాణసాధనాల వర్గీకరణ, ప్రయాణాల్లో ప్రమాదాలు. |

SCERT TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

3వ తరగతి **"మనం-మన పరిసరాలు"** అనే పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన విద్యాప్రమాణాలను కింద పేర్కొన్నారు. వీటిని విద్యాసంవత్సరంలోగా సాధించాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంలోని పాఠాలకు వీటిని అన్వయించి బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. పరిశీలించడం, పోలికలు భేదాలు చెప్పడం, వర్గీకరించడం, సమాచార పట్టికలు తయారు చేయడం, విశ్లేషించడం, కారణాలు చెప్పడం, ప్రయోగాలు చేయడం, నిర్ధారణకు రావడం వంటి నైపుణ్యాలు పిల్లలందరూ పొందాలి.

**(1)** **విషయావగాహన :** ఈ పాఠ్యపుస్తకంలోని 16 పాఠాలకు సంబంధించిన వివిధ విషయాలను పిల్లలు అవగాహన చేసుకోవాలి. వీటిని దైనందిన జీవితానికి అన్వయించుకోవాలి. అవగాహన చేసుకోవాలి. ఉదాహరణలు ఇవ్వడం, పోలికలు భేదాలు చెప్పడం, వర్గీకరించడం, వివరించడం, కారణాలు చెప్పడం వంటివి చేయగల్గాలి.

**(2)** **ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం :** పిల్లలు తాము చూసిన, విన్న వాటి గురించి, సన్నివేశాలు, సంఘటనలు, పరిసరాల గురించి ప్రశ్నించగలగాలి.

**(3)** **ప్రయోగాలు చేసి చూడడం, చెప్పడం :** పిల్లలు చిన్నచిన్న ప్రయోగాలు చేయడం ద్వారా విషయాన్ని గ్రహించి వివరించగలగాలి. తాము ప్రయోగాలు ఎలా చేశారో, ఏమేమి ఉపయోగించారో క్రమపద్ధతిలో చెప్పగలగాలి.

**(4)** **సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు :** పిల్లలు ఇతరులను అడగడం ద్వారా, చూడడం ద్వారా, చదవడం ద్వారా సమాచారాన్ని గ్రహించాలి. ఇలా గ్రహించిన సమాచారాన్ని పట్టికలో నమోదు చెయ్యాలి. సమాచార పట్టికలు చూసి విశ్లేషించగలగాలి. నిర్ధారణలు, సాధారణీకరణలు చేయగలగాలి. పాఠాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనుల్లో పాల్గొనాలి. వాటిని తరగతి గదుల్లో ప్రదర్శించి వివరించగలగాలి.

**(5)** **బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం, పట నైపుణ్యాలు :** పిల్లలు బొమ్మలు గీయడంద్వారా విషయాలను వివరించగల్గాలి. ఇందుకోసం పాఠ్యాంశాలకు చెందిన చిత్రాలు గీయడం, రంగులు వేయడం వంటివి చేయగల్గాలి. తమ తరగతి గది, పాఠశాల, వీధి, గ్రామం మొదలయిన వాటి పటాలను గీయగలగాలి. పటాలలో ఉండే గుర్తుల ఆధారంగా సమాచారాన్ని గ్రహించగలగాలి.

**(6)** **ప్రశంస విలువలు, జీవ వైవిధ్యం, నిజజీవిత వినియోగం :** తమ చుట్టూ ఉండే పరిసరాలలోని జంతువులు, పక్షులు, మొక్కలు వ్యక్తులలో ఉండే గొప్పతనాన్ని గుర్తించగలగాలి. ప్రశంసించగలగాలి. దయ, సహకారం, తదానుభూతి, కలిసిపనిచేయడం వంటి లక్షణాలు పెంపొందాలి. తోటివారిని ప్రశంసించగలగాలి. సమాజంలో, పరిసరాల్లో ఉండే వైవిధ్యాలను గుర్తించగలగాలి. విభిన్నమైన ఆహారపు అలవాట్లను, జీవన విధానాలను, సంస్కృతులలోని గొప్పతనాన్ని అర్థం చేసుకోగలగాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను అలవర్చుకోవాలి. తమ పనులు తాము చేసుకోడం, కుటుంబంలోని వృద్ధులకు, ప్రత్యేక అవసరాలు కలిగినవారికి సహకారం అందించాలి.



SCERT TELANGANA



# విషయసూచిక






| | | | |
|---|---|---|---|
| 1. | కుటుంబం | జూన్ | 1 |
| 2. | ఎవరేం పని చేస్తారు? | జూన్ | 12 |
| 3. | ఆడుకుందాం! | జులై | 20 |
| 4. | జంతువులు – వాటి నివాసాలు | జూలై | 27 |
| 5. | మన చుట్టూ ఉన్న మొక్కలు | ఆగస్టు | 39 |
| 6. | ఆకులతో అనుబంధం | ఆగస్టు | 48 |
| 7. | మనం ఏమేమి తింటాం! | సెప్టెంబరు | 59 |
| 8. | ఆహారపు అలవాట్లు | సెప్టెంబరు | 70 |
| 9. | మన గ్రామం | అక్టోబరు | 78 |
| 10. | రకరకాల ఇళ్లు | నవంబరు | 86 |
| 11. | శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు | నవంబరు | 94 |
| 12. | మట్టితో చేసిన మాణిక్యాలు | డిసెంబరు | 101 |
| 13. | రంగురంగుల బట్టలు | డిసెంబరు | 108 |
| 14. | ఏవేవి ఎక్కడెక్కడ? | జనవరి | 115 |
| 15. | నీరు – మన అవసరాలు | ఫిబ్రవరి | 123 |
| 16. | ఊరికి పోదాం | ఫిబ్రవరి | 134 |
| | పునర్విమర్శ | మార్చి | |








SCERT TELANGANA

యూనిట్ 1

# 1. కుటుంబం






రమ : తాతయ్యా! ఈ ఫొటోలో పొడుగ్గా ఉన్న బాలుడు ఎవరు?

తాతయ్య : మీ నాన్న శ్రీనివాస్.

రమ : లంగా, ఓణీ వేసుకున్నవారు ఎవరు?

తాతయ్య : గుర్తుపట్టలేదా? మీ అత్త సుజాత.

రమ : నాన్న పక్కన ఉన్నది చిన్నాన్న వెంకట్ కదా!


తాతయ్య : ఔను, బాగా గుర్తుపట్టావే!

రమ : చిన్నాన్న ఇప్పుడు ఎక్కడున్నాడు?

తాతయ్య : హైదరాబాదులో ఉన్నాడు.

రమ : హైదరాబాదులో ఎందుకుంటున్నాడు తాతయ్యా?

తాతయ్య : ఉద్యోగం చేస్తున్నాడు.



మీ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారు?

........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................

SCERT TELANGANA






సాధారణంగా కుటుంబంలో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మ పిల్లలు ఉంటారు. అన్ని కుటుంబాలు ఒకే రకంగా ఉండవు. కొన్ని కుటుంబాలలో అమ్మ, నాన్న, పిల్లలు మాత్రమే ఉంటారు. మరికొన్ని కుటుంబాలలో వాళ్లతోపాటు తాత, నాయనమ్మ లాంటి వృద్ధులు కూడా ఉంటారు.

ఉద్యోగం, చదువు లేదా ఇతర కారణాల వల్ల కుటుంబ సభ్యుల్లో కొందరు వేరే చోట ఉంటారు.

మరి రమ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారో తెలుసుకుందామా! రమ వాళ్ళ తాతయ్య పేరు రంగయ్య. నాయనమ్మ పేరు గంగమ్మ. రమ వాళ్ళ తాతయ్యకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

**కింది చిత్రం చూడండి.**








**ఎవరికి ఎవరు ఏమవుతారో రాయండి.**

1. గంగమ్మకు శ్రీనివాస్ ..................
2. రంగయ్యకు అనురాధ ....................
3. సునీల్‌కు శ్రీనివాస్ ....................
4. రంగయ్యకు అఖిల ....................
5. లతకు సుజాత ....................
6. రమకు శ్రీనివాస్ ....................
7. రమకు లత ....................
8. అఖిలకు ప్రసాద్ ....................
9. రంగయ్యకు సునీల్ ....................
10. సుజాతకు రమణ ....................





SCERT TELANGANA

**రమ వాళ్ల అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మల పేర్లు తెలుసుకున్నారు కదా! మరి మీరు కూడా మీ తాతయ్య, నాయనమ్మ, అమ్మ, నాన్నల పేర్లు, మిగతావారి పేర్లు రాయండి.**





| తాతయ్య పేరు | నాయనమ్మ పేరు |
|---|---|
| | |

| నాన్న పేరు | అమ్మ పేరు | చిన్నాన్న/ పెదనాన్న పేరు | చిన్నమ్మ / పెద్దమ్మ పేరు | అత్త పేరు | మామ పేరు |
|---|---|---|---|---|---|
| | | | | | |

| పిల్లల పేర్లు | పిల్లల పేర్లు | పిల్లల పేర్లు |
|---|---|---|
| | | |

పైన తెలిపిన విధంగా కుటుంబ సభ్యులు వారి పూర్వీకుల వివరాలతో రాసిన పట్టికను **'వంశవృక్షం'** అంటారు.



రమ వాళ్ళ చిన్నమ్మకు పాప పుట్టింది. పాపను చూడడానికి బంధువులు వచ్చారు.

SCERT TELANGANA





సాధారణంగా పిల్లలు తమ తల్లిదండ్రులు, తాతయ్య, నాయనమ్మ, అమ్మమ్మ, అత్త, మామ, పెదనాన్న, చిన్నాన్న(కాక), చిన్నమ్మలను పోలి ఉంటారు. కొందరు పై వారిని ఎవరినీ పోలి ఉండరు.



**సరియైన జవాబును ( ✓ ) తో గుర్తించండి.**

1. ఎవరైన అపరిచితులు నీకు మిఠాయి ఇస్తే తీసుకొంటావు. (అవును / లేదు)
2. అపరిచిత వ్యక్తితో నీవు వెళ్తావు. (అవును / లేదు)
3. నిన్ను ఎవరైనా ఇబ్బంది పెడితే నీవు నీ పెద్దవారికి చెబుతావు. (అవును / లేదు)

కుటుంబంలోని వ్యక్తులు వివిధ గుణాలను కలిగి ఉంటారు. కొన్ని సార్లు మనకు కోపం వచ్చినపుడు ఇతరులను బాధించే పదాలను వాడుతాము. కాని ఇది సమస్యను పరిష్కరించదు. దీనికి బదులుగా మనము ఆ వ్యక్తితో మన కోప కారణం తెలుపుదాం. మనకు నచ్చని ప్రవర్తన లేదా సందర్భం గురించి తెలుపుదాం. మన ఇద్దరికి బాధ కలిగించని పరిష్కారాన్ని సూచిద్దాం.



**మీ కుటుంబ సభ్యుల్లో మీకు నచ్చిన ఒక గుణాన్ని రాయండి.**

| బంధుత్వం | గుణం |
|---|---|
| అమ్మ | సాహసించడం |
| నాన్న | కాపాడడం |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |

**కుటుంబ చరిత్ర**

బడిలో చేర్చడానికి రమను వాళ్లనాన్న బడికి తీసుకువచ్చారు. రమ పేరును వాళ్లనాన్న 'చిలుకూరి రమ' అని రాశారు. 'చిలుకూరి అనే ఇంటిపేరు ఎలా వచ్చింది?' అని ప్రధానోపాధ్యాయులు అడిగారు. మా పూర్వీకులు చిలుకూరి నుంచి రావడం వల్ల ఆ పేరు వచ్చిందని రమ వాళ్ల నాన్న చెప్పారు.

SCERT TELANGANA




రమవాళ్ళ తాతయ్యగారు గ్రామంలోని వాళ్లందరికీ ఏ కష్టం వచ్చినా సహాయంచేసి ఆదుకుంటారు. కాబట్టి ఆయనను అందరూ గౌరవిస్తారు. ఆయనవల్ల వాళ్ల కుటుంబం మొత్తానికి మంచి పేరు వచ్చింది. రమవాళ్ల నాన్న బట్టల వ్యాపారం చేస్తారు. ఆయనకు కూడా చుట్టుపక్కల గ్రామాల్లో మంచిబట్టలు అమ్ముతారని ఎంతో పేరుంది. రమ ఇంటిపేరు, వాళ్ల కుటుంబ చరిత్రను గురించి తెలుసుకున్నారు కదా!

మీ కుటుంబ చరిత్రను గురించి పెద్దవారిని అడిగి తెలుసుకోండి.

మీ తరగతిలోని విద్యార్థుల ఇంటిపేర్లు ఎలా వచ్చాయో చర్చించండి.



## కుటుంబాలు - రకాలు




SCERT TELANGANA




చిత్రాలు చూశారు కదా!

- ఎవరి ఇంట్లో ఎక్కువమంది ఉన్నారు? ఎవరి ఇంట్లో తక్కువమంది ఉన్నారు?
- ఎవరెవరి ఇళ్లలో వృద్ధులు (ముసలివాళ్లు) ఉన్నారు?
- డేవిడ్, హసీనా, శివలలో ఎవరిది ఏ రకమైన కుటుంబం?
- మరి మీది ఏ రకమైన కుటుంబం ?
- మీకు తెలిసిన కుటుంబాలలోని రకాలు ఏవి ?
- మీ బంధువులలో ఎవరిని ఎలా పిలుస్తారో చెప్పండి. రాయండి.



SCERT TELANGANA



ఆడుకుందామా!



- మీరందరూ గుండ్రంగా నిల్చోవాలి.
- ఒకరి కళ్ళకు చేతిరుమాలుతో గంతలు కట్టాలి.
- కళ్లకు గంతలు కట్టుకున్న విద్యార్థి మిగతావాళ్లలో ఒకరిని పట్టుకుని వాళ్లెవరో చెప్పాలి.
- సరిగ్గా చెపితే కళ్లకు గంతలు విప్పాలి.
- ఈ విధంగా ఒకరి తర్వాత మరొకరికి గంతలు కట్టి ఆటను కొనసాగించాలి.
- కళ్ళకు గంతలు కట్టుకున్నప్పుడు అందరినీ గుర్తించ గలిగారా? ఎందుకు?

**మీకు తెలుసా?**



కళ్లులేనివాళ్లు చదవడంకోసం బ్రెయిలీ అనే లిపిని వాడతారు. ఈ లిపిని లూయిస్ బ్రెయిలీ కనిపెట్టాడు.



## ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వృద్ధులు

కళ్లు ఉండి కూడా కళ్లకు గంతలు కట్టుకోడంవల్ల అందరినీ గుర్తుపట్టలేక పోయారు కదా! మరి అసలే కళ్లు లేనివారు పనులు చేసుకోడానికి ఎంత ఇబ్బంది పడతారో ఆలోచించండి. అలాగే కొంతమందికి

SCERT TELANGANA





చెవులు సరిగా వినిపించవు. కొంతమంది పిల్లలు సరిగ్గా మాట్లాడలేరు. కొందరు నడవలేరు. ఇలాంటివాళ్లకు ఏ యే ఇబ్బందులు వస్తాయో, వాళ్లకు మనం ఎలాంటి సహాయం చేయాలో ఆలోచించండి. చెప్పండి.

**కింది చిత్రం చూడండి.**



- చిత్రంలో ఎవరెవరున్నారు?
- వీళ్లు ఏయే పనులు చేసుకోడానికి ఇబ్బందిపడతారు?
- వీళ్లకు ఎలాంటి సహాయం చేయాలి?
- మీరు ఇలాంటి వాళ్లకు ఎప్పుడైనా సహాయంచేశారా? ఎలాంటి సహాయంచేశారు?

కళ్లు లేనివాళ్లకు, శారీరక వికలాంగులకు, మూగ, చెవిటి వాళ్లకు అవసరమైన సహాయాన్ని అందించాలి. మాట్లాడడంలో ఇబ్బంది ఉన్నవాళ్లు సైగలద్వారా మాట్లాడుకుంటారు. వినికిడి సమస్య ఉన్నవాళ్లు చెవిలో మిషన్ పెట్టుకొని, కంటి చూపు సరిగా లేనివాళ్లు చూపుడు కర్రతోను, స్పర్శ ద్వారాను విషయాలను గ్రహిస్తారు. అలాగే కొంతమంది అనారోగ్యంవల్ల లేదా ప్రమాదంవల్ల తమ పనులు తాము చేసుకోలేరు. అలాంటి వాళ్లకు మనం అవసరమైన సహాయం చేయాలి.

ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న **"ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం"** జరుపుతారు.

**మీకు తెలుసా?**



ప్రతి సంవత్సరం అక్టోబరు 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా **"వృద్ధుల దినోత్సవం"** జరుపుతారు.

అలాగే వృద్ధులు కూడా చాలా పనులు సొంతంగా చేసుకోలేరు. వాళ్ల అవసరాలు తెలుసుకొని కావలసిన సహాయం అందించాలి.

## కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కుటుంబం | 2. | కుటుంబ సభ్యులు | 3. | పోలికలు |
| 4. | వంశవృక్షం | 5. | బ్రెయిలీ లిపి | 6. | కుటుంబ చరిత్ర |
| 7. | ఇంటిపేరు | 8. | వృద్ధుల దినోత్సవం | 9. | వృద్ధులు |
| 10. | పూర్వీకులు | 11. | బంధువులు | 12. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు |

## మనం నేర్చుకున్నవి

★ సాధారణంగా కుటుంబంలో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, పిల్లలు ఉంటారు.
★ ఇలా ఒకే కుటుంబంగా కలిసి ఉండేవాళ్లను కుటుంబ సభ్యులు అంటారు.
★ అమ్మ, నాన్న, అవ్వ, తాత, వాళ్ల పూర్వీకుల వివరాలు తెలిపే పట్టికను 'వంశవృక్షం' అంటారు.
★ మనకుండే నైపుణ్యాలు, స్వభావాలతో ప్రత్యేకంగా గుర్తించబడతాం.
★ కుటుంబంలోని పిల్లలకు కుటుంబ సభ్యుల, బంధువుల పోలికలు వస్తాయి.
★ అందరి ముఖాలూ ఒకేలా ఉండవు.
★ ప్రతి కుటుంబానికీ ఒక చరిత్ర ఉంటుంది. దీన్ని 'కుటుంబ చరిత్ర' అంటారు.
★ కుటుంబంలోని సభ్యుల సంఖ్యను బట్టి కుటుంబాలలో రకాలు ఉంటాయి.
★ ప్రత్యేక అవసరాలు గల అందరికీ అవసరమైన సహాయం చేయాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. కుటుంబం అంటే ఏమిటి? మీ కుటుంబంలో ఎవరెవరు ఉన్నారు?

2. చందు అన్నవరంలో ఉంటాడు. ఇప్పుడు మూడో తరగతి చదువుతున్నాడు. వాళ్ళమ్మ కమల కాగితంతో సంచులను తయారుచేసే చిన్నతరహా పరిశ్రమను ఇంట్లోనే నడుపుతూ తోటి మహిళలకు సహాయం చేస్తుంది. చందు తమ్ముడు ఆదిత్య. ఇద్దరూ సెలవుల్లో వాళ్ళ మామయ్య రాఘవ ఇంటికి వెళ్ళారు. అక్కడ అత్త ఉష, తాత గోపాల్, అమ్మమ్మ లక్ష్మీదేవి ఉన్నారు. చందు వాళ్ళ వదిన హేమతోను, బావ రవితోను ఎన్నో ఆటలు ఆడుకున్నాడు.

| పేరు | చందుతో ఉన్న బంధుత్వం |
|---|---|
| ఆదిత్య | తమ్ముడు |
| కమల | .................. |
| లక్ష్మీదేవి | .................. |
| రాఘవ | .................. |
| ఉష | .................. |
| రవి | .................. |



SCERT TELANGANA





3. మీ ఇంటిపేరు ఏమిటి? ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసుకొని చెప్పండి.

4. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మనం చేయాల్సిన సహాయం ఏమిటి?

ఎ) కళ్ళు కనిపించనివాళ్లకు చేయాల్సిన సహాయం :

బి) మాటలు వినబడనివాళ్లకు చేయాల్సిన సహాయం :

సి) మాట్లాడలేనివాళ్లకు చేయాల్సిన సహాయం :

డి) నడవలేనివాళ్లకు చేయాల్సిన సహాయం :

ఇ) వృద్ధులకు చేయాల్సిన సహాయం :



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రుల ఇళ్లల్లో ఎవరెవరు ఉన్నారో అడిగి కింది పట్టికలో రాయండి.

| మిత్రుని పేరు | కుటుంబ సభ్యులు | కుటుంబ సభ్యుల సంఖ్య |
|---|---|---|
| 1. ఉదా : మురళి | అమ్మ, నాన్న, తాత, చెల్లెలు, అక్క, మురళి | 6 |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |
| 7. | | |
| 8. | | |
| 9. | | |

పై పట్టిక ఆధారంగా జవాబులు చెప్పండి.

- ఎవరి ఇంట్లో ఎక్కువమంది ఉన్నారు?
- ఎవరి ఇంట్లో తక్కువమంది ఉన్నారు?
- ఎవరెవరి ఇళ్లల్లో వృద్ధులు ఉన్నారు?

2. మీ వంశవృక్షంలోని వ్యక్తుల ఫొటోలు సేకరించి ఆల్బమ్ తయారుచేయండి. మీ తరగతిలో దాన్ని ప్రదర్శించి ఒక్కొక్కరి గురించి చెప్పండి.

SCERT TELANGANA





## బొమ్మలు గీసి రంగులు వేయండి

1. వివిధ భావాలు చూపే ముఖ చిత్రాలు గీయండి.

2. మీ తల్లిదండ్రుల చిత్రాలను గీసి, పేర్లు రాయండి.



## ప్రశంస, విలువలు, నిజజీవిత వినియోగం

1. ఒక రోజు మీ కళ్ళకు గంతలు కట్టుకొని ఊహించండి. పాఠశాలకు ఎలా వెళ్తారు? స్నేహితులతో ఎలా ఆడుకుంటావో, నేర్చుకుంటావో క్లుప్తంగా రాయండి.

2. మీ కుటుంబం చరిత్ర మరియు విశేషాలు ఏమిటి? తెలుసుకొని రాయండి.



## ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం

1. రమ తాతయ్య దగ్గరికి వెళ్లింది. వాళ్ల వంశవృక్షం గురించి తెలుసుకోవాలనుకుంది. ఇందుకోసం తాతయ్యను రకరకాల ప్రశ్నలను అడిగింది. రమ వంశవృక్షం గురించి ఏమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు? తాతయ్య ఏమి సమాధానాలు చెప్పి ఉంటాడు? ఇంటిపేరును గురించి తెలుసు కోవాలనుకుంటే మీరు ఏయే ప్రశ్నలు అడుగుతారు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | కుటుంబమంటే ఏమిటో వివరించగలను. | ఔను / కాదు |
| 2. | కుటుంబసభ్యుల మధ్య చుట్టరికాలను చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కుటుంబ వంశవృక్షాన్ని గీయగలను. కుటుంబ చరిత్ర చెప్పగలను. | ఔను / కాదు |
| 4. | కుటుంబ సభ్యుల గురించిన సమాచారాన్ని పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 5. | ప్రత్యేక అవసరాలుగల అందరికీ కావలసిన సహాయం చేయగలను. | ఔను / కాదు |
| 6. | కుటుంబ చరిత్ర, వంశవృక్షాన్ని గురించి ప్రశ్నించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA





# ౨. ఎవరేం పని చేస్తారు?



ఇది కమల ఇల్లు. వాళ్ల ఇంట్లో అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, తమ్ముడు ఉంటారు. వాళ్లు ఏం చేస్తున్నారో పరిశీలించండి.



కమల తల్లిదండ్రులిద్దరూ తమ ఇంటిపనులలో ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. కమల, ఆమె తమ్ముడు వారి తల్లిదండ్రులకు వివిధ పనులలో సహాయం చేస్తారు. కమల అవ్వ, తాతలు కూడా ఇంటిపనులలో సహాయం చేస్తారు. ఈ విధంగా ఇంట్లోని వారందరూ ఒకరికొకరు సహాయం చేసుకుంటూ పనులను చేస్తారు.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

కుటుంబాలలో పెద్దవాళ్లు ఇంటిపనులతో పాటు బయటిపనులు కూడా చేస్తారు. పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, ఇళ్లుకట్టడంలో, రోడ్డువేయడంలో, కార్యాలయాల్లో రకరకాల పనులు చేస్తారు. పెద్దలు చేసే వివిధ రకాల పనులవల్ల కుటుంబానికి ఆదాయం వస్తుంది.



మీ ఇంట్లోవాళ్లు ఏ ఏ పనులు చేస్తారో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

| కుటుంబ సభ్యుల పేర్లు | ఇంట్లో చేసే పనులు | ఆదాయంకోసం బయట చేసేపనులు |
|---|---|---|
| | | |



## ఒకరికొకరు సహకరించుకోవడం

కుటుంబంలోవాళ్లు రకరకాల పనులు చేస్తారు. కుటుంబాల్లోని పెద్దలు ఒక్కొక్కరు ఒక్కో రకమైన పని చేస్తారు. కొన్ని పనులను ఇంట్లోవాళ్లంతా కలసి చేస్తారు.

**కింది చిత్రం చూడండి. ఎవరెవరు ఏపని చేస్తున్నారో చెప్పండి.**





- తల్లిదండ్రులు వివిధ రకాల పనులు చేయడం చిత్రంలో గమనించారు కదా! అయితే తండ్రి వంట చేయడం సరైనదని మీరు అనుకుంటున్నారా? ఏవిధంగా?
- మీ కుటుంబంలో కూడా ఇలాగే ఒకరికొకరు ఏయే పనుల్లో సహాయం చేసుకుంటారు?
- మీరు ఏయే పనులు చేస్తారు? ఎవరికి సహకరిస్తారు?
- మీ ఇంట్లో అందరూ కలిసిచేసే పనులు ఏవి?

SCERT TELANGANA







## చర్చించండి. వివరాలు పట్టికలో రాయండి.

మీ తరగతిలోని ఆరుగురు విద్యార్థులను అడగండి. వాళ్ల అమ్మ, నాన్నలు ఏయే పనులు చేస్తారు? ఇంట్లోవాళ్లందరూ కలిసి చేసే పనులు ఏవి? కింది పట్టికలో రాయండి.

| స్నేహితుని పేరు | అమ్మ చేసే పని | నాన్న చేసే పని | ఇంట్లో అందరూ కలసి చేసే పనులు |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |
| 6. | | | |

- ఎక్కువమంది తల్లులు చేసే పనులు ఏవి?

........................................................................................................

........................................................................................................

- ఎక్కువమంది తండ్రులు చేసే పనులు ఏవి?

........................................................................................................

........................................................................................................

- కుటుంబ సభ్యులు అందరూ కలసి చేసే పనులు ఏవి?

........................................................................................................

........................................................................................................

కుటుంబంలోని వ్యక్తులందరూ కలసిమెలసి పనులు చేసుకోవాలి. ఇలా ఒకరికొకరు సహాయం చేసుకోవడం వల్ల పనులు చేయడం సులభం అవుతుంది, ఒకరిపై ఒకరికి ప్రేమ, అభిమానం కలుగుతాయి.



## వృత్తులు

కుటుంబంలో అమ్మ, నాన్న, అందరూ రకరకాల పనులు చేయడంవల్ల మన అవసరాలు తీరుతాయి. మన కుటుంబంలోలాగా ఊరిలో కూడా రకరకాల పనులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్ల గురించి మీకు తెలుసా?





SCERT TELANGANA

గ్రామంలో వివిధ రకాల పనులు చేసేవాళ్ల చిత్రాలు కొన్ని కింద ఉన్నాయి. వాళ్ల వల్ల ఎలాంటి ఉపయోగముంటుందో చెప్పండి.



ఈమె సమ్మక్క. బుట్టలు అల్లుతుంది.



ఈయన వెంకన్న. చెప్పులు కుడతాడు.



ఈయన కొమరయ్య. క్షౌరం చేస్తాడు.




ఈయన శంకరయ్య. కట్టెపని చేస్తాడు.

- మీ గ్రామంలో కూడా ఈ పనులు చేసేవాళ్లు ఉన్నారా?
- మీ గ్రామంలో ఇంకా ఏయే పనులు చేసేవాళ్లు ఉన్నారు?



## చర్చించండి



మీ ఊళ్లో వివిధ పనులు చేసేవాళ్లు ఉంటారు కదా! రాజయ్య రోడ్లు ఊడవడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తాడు. ఊరిలో రకరకాల పనులు చేసేవాళ్లు ఇంకా ఎవరెవరు ఉంటారు? వాళ్లు ఆ పనులు చేయకపోతే ఏమౌతుంది?

SCERT TELANGANA





అన్నిపనులూ ముఖ్యమైనవే. ఆదాయంకోసం నైపుణ్యంతో చేసే పనులను 'వృత్తులు' అంటారు. అన్ని వృత్తులవాళ్లు గ్రామ అభివృద్ధికి అవసరం. అందుకే అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.



## పనిచేసే పిల్లలు



ఈమె కమల. కమలకు బడికి వెళ్లడం చాలా ఇష్టం. కాని ఇప్పుడు బడికి వెళ్లడం లేదు. ఇంటిదగ్గర చెల్లెల్ని ఎత్తుకొని ఆడిస్తుంది. కమలవాళ్ల నాన్న పొలానికి, అమ్మ కూలిపనికి వెళ్తారు. కమల ఇంటిపని చేస్తూ రోజంతా ఇంటి దగ్గరే ఉంటుంది. ఎప్పుడైనా ఖాళీ సమయం దొరికితే తన పుస్తకాలను తీసి చదువుకుంటుంది. బడికి పోయే పిల్లల్ని చూసినప్పుడల్లా కమలకు బడికి వెళ్ళాలనిపిస్తుంది.

> పిల్లలు బడికి వెళ్లకుండా పనికి వెళ్లడంవల్ల కలిగే నష్టం ఏమిటి?
>
> బడికి వెళ్లని పిల్లలు కనిపిస్తే మనం ఏం చేయాలి?

తల్లిదండ్రులు పిల్లలను బడిలో చేర్పించాలి. చదువుకోవడం పిల్లల హక్కు. కాబట్టి పిల్లలందరూ రోజూ బడికి వెళ్లాలి.

### కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఇంట్లో పనులు | 2. | బయటిపనులు | 3. | ఆదాయం |
| 4. | సహకారం | 5. | వృత్తులు | 6. | కలిసిచేసే పనులు |
| 7. | పనిచేసే పిల్లలు | 8. | పిల్లలందరూ బడికి వెళ్లాలి | | |

### మనం నేర్చుకున్నవి

- ఇంట్లో వాళ్లంతా ఇంట్లో, బయట రకరకాల పనులు చేస్తారు.
- కుటుంబంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలి.
- పెద్దలు బయట చేసే పనులవల్ల కుటుంబానికి ఆదాయం వస్తుంది.
- ఇంటిపనుల్లో పిల్లలు పెద్దలకు సహాయం చేయాలి.
- అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.
- గ్రామంలో రకరకాల వృత్తులవాళ్లు ఉంటారు.
- బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్లి చదువుకోవాలి.

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

## ఇవి చేయండి

### విషయావగాహన

1. కుటుంబంలోని పెద్దలు ఎందుకు పనులు చేస్తారు?
2. కుటుంబంలోని వాళ్లు కలిసి చేసే పనులకు రెండు ఉదాహరణలు రాయండి.
3. కింది పనులలో ఆదాయాన్నిచ్చేవాటికి '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| వండడం | బుట్టలు అల్లడం | ఇల్లు ఊడ్చడం |
| కుండలు చేయడం | బట్టలు ఉతకడం | చదువు చెప్పడం |
| పాత్రలు కడగడం | పండ్లు అమ్మడం | పొలంపని చేయడం |
| ఆటలు ఆడడం | చదువుకోవడం | బట్టలు కుట్టడం |
| స్నానం చేయడం | భోజనంచేయడం | పాలు అమ్మడం |


4. మీ ఊరిలో ఏయే పనులు చేసే వాళ్లున్నారు?
5. కింది చిత్రాలు చూడండి. వీళ్లు ఏ యే పనులు చేస్తున్నారు? వీళ్లు లేకుంటే ఏమౌతుంది?







### బొమ్మలు గీసి రంగులు వేయండి.

1. కింది బొమ్మలు వాటి పక్కన ఇవ్వబడిన ఖాళీల బాక్స్‌లలో గీయండి, రంగులు వేయండి. వాటిని గురించి వివరించండి.



SCERT TELANGANA







## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. రకరకాల పనులు చేసేవాళ్ల వివరాలు సేకరించండి. వాళ్ల గురించి మాట్లాడండి. బొమ్మలు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.
2. మీ ప్రాంతంలో బడికి వెళ్లని పిల్లల పేర్లు తెలిపి, వారు బడికి ఎందుకు వెళ్లడం లేదో తెలపండి.
3. మీ మిత్రులను అడిగి వాళ్ల అమ్మ, నాన్న ఏయే వృత్తులు చేస్తున్నారో వివరాలు సేకరించండి. పట్టికలో రాయండి.

| క్ర.సంఖ్య. | మిత్రుల పేరు | తల్లి వృత్తిపేరు | తండ్రి వృత్తిపేరు | చేసేపని |
|---|---|---|---|---|
| 1. | | | | |
| 2. | | | | |
| 3. | | | | |
| 4. | | | | |
| 5. | | | | |
| 6. | | | | |
| 7. | | | | |





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

4. మీ ఇంట్లో ఈ కింది పనులు ఎవరెవరు కలిసి చేస్తారో '✓' చేయండి

| పనిపేరు | అమ్మ | నాన్న | నేను | తమ్ముడు/అన్న | అక్క/చెల్లి | తాత | నానమ్మ |
|---|---|---|---|---|---|---|---|
| ఇల్లు శుభ్రంచేయడం | | | | | | | |
| వంటచేయడం | | | | | | | |
| నీళ్లు తేవడం | | | | | | | |
| బట్టలు ఉతకడం | | | | | | | |
| పొలం పనులు | | | | | | | |
| కూరగాయలు తేవడం | | | | | | | |
| దుకాణంనుంచి సరుకులు తేవడం | | | | | | | |



## ప్రశంస

1. మీ గ్రామంలో వివిధ రకాల వృత్తులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్లను గౌరవించాలి. వాళ్లు ఆ వృత్తులు చేయకపోతే ఏం జరుగుతుందో చెప్పండి. రాయండి.



## ప్రశ్నించడం

1. శివయ్య వాళ్ల ఊర్లోని కమ్మరి, కుమ్మరి వృత్తులు చేసేవారి దగ్గరికి వెళ్లాడు. వాళ్లు చేసే పనుల గురించి ప్రశ్నలు అడిగాడు. శివయ్య వారిని ఏయే ప్రశ్నలు అడిగి ఉంటాడో రాయండి.



## నేనివి చేయగలను



1. కుటుంబంలోని వ్యక్తులు చేసే పనుల ఆవశ్యకతను వివరించగలను. ఔను / కాదు
2. కుటుంబంలో కలిసి చేసే పనులేవో, వ్యక్తిగతంగా చేసే పనులేవో పట్టిక ఆధారంగా వివరించగలను. ఔను / కాదు
3. మా మిత్రుల అమ్మానాన్నలు ఏ ఏ వృత్తులు చేస్తున్నారో పట్టికలో రాయగలను. ఔను / కాదు
4. పిల్లలందరూ పనికి వెళ్లకుండా బడికి వెళ్లాలని తెలుసుకున్నాను. పనిచేసే పిల్లలు కన్పిస్తే బడిలో చేరమని చెప్తాను. ఔను/ కాదు
5. కొన్ని పనిముట్లు / వస్తువుల బొమ్మలు గీయగలను. ఔను/ కాదు
6. వివిధ వృత్తులు చేసే వారిని కలిసి వాళ్ల పనులను గురించి ప్రశ్నించగలను. ఔను / కాదు





SCERT TELANGANA

# 3. ఆడుకుందాం!



మస్తాన్, రహీం, లత, కమల, జాని, గిరి ఆటలాడడానికి మైదానానికి వెళ్లారు. అక్కడ ఇంకా చాలామంది పిల్లలు ఉన్నారు. వాళ్లంతా రకరకాల ఆటలు ఆడుతున్నారు. వారు ఏయే ఆటలు ఆడుతున్నారో చూద్దామా!



- పై చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారు?
- మీరూ ఈ ఆటలే ఆడతారా? మీరు ఏయే ఆటలు ఆడతారు?
- ఆటలంటే ఎవరికైనా చాలా ఇష్టం కదా! మరి ఆటలు ఎందుకు ఆడాలి?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

## ఆటలు – రకాలు



ఆదివారంనాడు గిరి ఇంట్లోనే వాళ్ల అక్కతో, చెల్లితో రకరకాల ఆటలు ఆడాడు. మస్తాన్ తన స్నేహితులతో కలిసి ఆటస్థలంలో రకరకాల ఆటలు ఆడాడు.

గిరి ఏయే ఆటలు ఇంట్లో ఆడి ఉండవచ్చు? మస్తాన్ ఏయే ఆటలు ఆటస్థలంలో ఆడి ఉండవచ్చు? జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఇంటిలో ఆడుకునే ఆటలు | ఆట స్థలంలో / ఆరుబయట ఆడుకునే ఆటలు |
|---|---|
| | |



ఇంట్లో ఆడుకునే ఆటలు, ఆరుబయట ఆడుకునే ఆటల పట్టిక తయారు చేశారు కదా! మరి మీ అమ్మ, నాన్న, నానమ్మ, తాతయ్యలు వాళ్ల చిన్నతనంలో ఇవే ఆటలు ఆడేవారా? వాళ్లు ఆడిన ఆటలు ఏవి? తెలుసుకొని రాయండి.


| మీరు ప్రస్తుతం ఆడే ఆటలు | తాతయ్య, నానమ్మలు చిన్నతనంలో ఆడిన ఆటలు |
|---|---|
| | |





- మీ తాతయ్య, అమ్మ, నాన్నలు వారి చిన్నతనంలో ఆడిన ఆటల్లో ఇప్పుడు మీరు కూడా ఆడుతున్న ఆటలు ఏవి? మీరు ఆడని ఆటలేవి?

SCERT TELANGANA





కింది చిత్రాలను చూడండి. వీటిని ఆడడానికి ఏయే ఆటవస్తువులు అవసరమవుతాయో రాయండి. అట్లాగే వాటిని ఎక్కడ ఆడతారు? ఇంట్లోనా?  ఆరుబయటా?  కింది పట్టికలో రాయండి.

| ఆటలు | ఆట వస్తువులు |  ఎక్కడ ఆడతారు  |
|---|---|---|
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |
|  | | |





SCERT TELANGANA




## రకరకాల ఆటలు

మీరు రకరకాల ఆటలు ఆడుతుంటారు కదా! వీటిలో కొన్నింటిని ఒక్కరే ఆడుతుంటారు. మరికొన్ని ఆటలను తోటివారితో కలిసి ఆడుతారు. ఇంకా కొన్ని ఆటలను ఎక్కువమంది కలిసి ఆడుతారు. ఇలాంటి ఆటల వివరాలు జట్లలో చర్చించి కింది పట్టికలో రాయండి.

| ఒక్కరే ఆడే ఆటలు | ఇద్దరు కలిసి ఆడే ఆటలు | ఎక్కువమంది కలిసి ఆడే ఆటలు |
|---|---|---|
| | | |

## ఆటవస్తువులు

శ్వేత, నిఖిల్, సల్మా, అజిత్, మేరీ, సంకల్ప్, మురళిలు సాయంత్రం క్రికెట్ ఆడుకోడానికి వెళ్లారు. ఇందుకోసం బ్యాటు, బంతి, వికెట్లను తమ వెంట తీసుకొని వెళ్లారు. ఇలా మీరు ఆడుకునే కొన్ని ఆటలకు ఆటవస్తువులు కావాలి కదా? అలాగే కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువుల అవసరం లేదు. దాగుడుమూతలు ఆడడానికి ఎలాంటి ఆటవస్తువులు అవసరం లేదు.



ఇలా ఆటవస్తువులు అవసరం లేని ఆటలు ఏవి? ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు ఏవి? పట్టికలో రాయండి.

| ఆటవస్తువులు అవసరం లేని ఆటలు | ఆటవస్తువులు అవసరం ఉన్న ఆటలు |
|---|---|
| | |

SCERT TELANGANA



### ఆటలు - నియమాలు

రాము, జాని, గోపి, ముంతాజ్, శ్రీను, మురళి, శ్రద్ధ, పీటర్, జబ్బర్, మస్తాన్ కబడ్డీ ఆడుతున్నారు. ఆట మధ్యలో అందరూ గొడవపడ్డారు. ఆటలో చేసిన తప్పులమీద గొడవ జరిగింది. ఆట ఆగిపోయింది. మురళి, జాని, మస్తాన్ ఆట ఆడమని ఇంటికి వెళ్లిపోయారు.

**ఆలోచించి చెప్పండి.**


- పిల్లలు ఆటను మధ్యలో ఎందుకు ఆపేశారు?
- ఆటల్లో గొడవలు లేకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఆలోచించండి.

ఏ ఆటకైనా నియమాలు ఉంటాయి. నియమాల మేరకే ఆటలు ఆడాలి. ఆటలు ఆడేటప్పుడు నియమాలను అతిక్రమించరాదు. ఆటలలో ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోతారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి. మనం ప్రతిరోజూ తప్పక ఆటలు ఆడాలి. ఆటలాడితే ఆరోగ్యంగా ఉంటాం. స్నేహితులు పెరుగుతారు. ఆటలలో నియమాలలో మాదిరిగానే వ్యక్తిగత శరీర భద్రతకు కూడా కొన్ని నియమాలు ఉన్నాయి. వీటిని వ్యక్తిగత శరీర భద్రతా నియమాలుగా పిలుస్తాము.

**మీకు తెలుసా?**



కొన్ని ఆటలను జంతువుల సహాయంతో ఆడతారు. పోలో ఆటలో ఆటగాళ్లు గుర్రాలపై స్వారీచేస్తూ బంతిని మల్లెట్ అనే కర్రతో కొడుతూ ఆడతారు.



నవంబర్ 14, బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆటల పోటీలు పెట్టారు. పరుగుపందెంలో గోపి అందరికన్నా వేగంగా పరుగెత్తి మొదటి బహుమతి పొందాడు. పాఠశాలలోని పిల్లలు, ఉపాధ్యాయులు గోపిని అభినందించారు.

- మీ పాఠశాలలో బాగా ఆటలు ఆడేవాళ్లను ఎప్పుడెప్పుడు అభినందించారు?
- ఆటలలో గెలిచిన జట్టును ఏమని అభినందిస్తారు?

**కీలకపదాలు**

| | | |
|---|---|---|
| 1. రకరకాల ఆటలు | 2. ఇంట్లో ఆడుకునే ఆటలు | 3. బయట ఆడుకునే ఆటలు |
| 4. ఆటవస్తువులు | 5. నియమాలు | 6. జట్లలో ఆడే ఆట |
| 7. అతిక్రమించరాదు | 8. పరుగు పందెం | 9. గెలుపు - ఓటమి |
| 10. ఆటల పోటీలు | 11. ఆటగాళ్ల లక్షణం | 12. అభినందిస్తారు |

SCERT TELANGANA



## మనం నేర్చుకున్నవి

- ఆటలు ఆడడంవల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఆనందం కలుగుతుంది. స్నేహం పెరుగుతుంది.
- ఆటలు ఎన్నో రకాలు – ఒక్కరే ఆడేవి, జట్లుగా ఆడేవి; ఇంట్లో ఆడేవి, బయట ఆడేవి.
- ఒకప్పటికీ, నేటికీ ఆటలలో ఎన్నో మార్పులు వచ్చాయి. నేడు అనేక కొత్త ఆటలు వచ్చాయి.
- కొన్ని ఆటలు ఆడడానికి ఆటవస్తువులు అవసరం. కొన్నిటికి అవసరం లేదు.
- ఆటలలో గెలుపు–ఓటములను సమానంగా తీసుకోవాలి.
- ఆటలు నియమాల ప్రకారం ఆడాలి. అలాగే వ్యక్తిగత శరీర భద్రత నియమాలు కూడా పాటించాలి.

## ఇవి చేయండి





### విషయావగాహన

1. ఆటలు ఎందుకు ఆడాలి?
2. బంతితో ఆడే కొన్ని ఆటల పేర్లు రాయండి.
3. ఖోఖో ఆటకి, క్రికెట్ ఆటకి మధ్యగల భేదాలను చెప్పండి. రాయండి.
4. మీరు ఇంట్లో ఆడే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
5. మీరు ఆటస్థలంలో ఆడుకొనే ఆటలు ఏవి? వీటిని ఎప్పుడెప్పుడు ఆడతారు?
6. క్రికెట్, ఖోఖో వంటి ఆటలను ఆరుబయట ఆడతాం. ఎందుకు?
7. వ్యక్తిగత శరీర భద్రత నియమాలు అని వేటిని అంటారు?



### సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మీ తరగతిలోని మిత్రులకు ఏయే ఆటలు ఇష్టమో అడగండి. వాటి వివరాలు పట్టికలో రాయండి.

| | మిత్రుని పేరు | ఇష్టమైన ఆటలు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |

ఎక్కువమంది ఇష్టపడే ఆటలు ఏవి?


2. వివిధ రకాల ఆటలకు సంబంధించిన చిత్రాలను దినపత్రికలనుంచి సేకరించండి. స్క్రాప్ పుస్తకంలో అతికించండి. వాటి పేర్లు రాయండి. అవి ఆడడానికి ఏయే ఆటవస్తువులు కావాలో పేర్లు రాయండి.

SCERT TELANGANA

## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలను మీ నోటు పుస్తకంలో గీయండి. రంగులు వేయండి.





## ప్రశంస

1. మీ బడిలో ఆటలు బాగా ఆడేవాళ్లు ఎవరు? వారు ఎప్పుడైనా గెలిచినప్పుడు మీరు ఏమని అభినందిస్తారు?

2. ఆటల్లో గెలుపొందినవాళ్లను చూసి మనం ఏం నేర్చుకోవాలి? అట్లాగే ఓడిన వాళ్లను చూసి కూడా మనం ఏం నేర్చుకోవచ్చు?

## ప్రశ్నించడం

1. పిల్లలు ఆటస్థలంలో కబడ్డీ (చెడుగుడు) ఆడుతున్నారు. ఇంతలో వాళ్ల మధ్య గొడవ మొదలైంది. ఇంతలో అక్కడికి ఉపాధ్యాయుడు వచ్చాడు. ఆయన వాళ్లను ఏం అడిగి ఉండవచ్చు? పిల్లలు ఏం సమాధానం చెప్పి ఉంటారు. మీరైతే ఏ ప్రశ్నలు అడుగుతారు?

## నేనివి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | వివిధ రకాల ఆటలను గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 2. | ఇంట్లో ఆడే ఆటలు, ఆరుబయట ఆడుకొనే ఆటలేవో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఎవరికి ఏ ఏ ఆటలు ఇష్టమో వివరాలు సేకరించగలను. పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఆటవస్తువుల చిత్రాలు గీయగలను. | ఔను / కాదు |
| 5. | ఆటలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# యూనిట్ 2 4. జంతువులు – వాటి నివాసాలు



ఆరోజు ఆదివారం. మహేశ్, కమల, లత, సలీం, డేవిడ్ తోటకు వెళ్లారు. తోట పక్కనే మహేశ్ వాళ్ల పొలాలున్నాయి. తోటలో, పొలాల్లో వాళ్లకు రకరకాల జంతువులు, పక్షులు కన్పించాయి. కింది బొమ్మను చూడండి. వాళ్లు ఏమేమి చూశారో చెప్పండి.




- పై చిత్రంలో ఏ ఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?
- మీ చుట్టుపక్కల మీరు ఏ ఏ జంతువులను, పక్షులను చూశారు?

తోటలో అందరూ మధ్యాహ్నం వరకు ఆడుకున్నారు. అక్కడ చాలా మంది పెద్దవాళ్లు చేపలు పడుతున్నారు. మహేశ్ చేపలు పట్టడం చూడడానికి చెరువు దగ్గరకు వెళ్లాడు. చెరువులో, చెరువు గట్టుమీద కూడా రకరకాల జంతువులు కనిపించాయి. వెంటనే స్నేహితులందరినీ చెరువు దగ్గరకు రమ్మని పిలిచాడు. నీళ్లలోని జంతువులను చూడమన్నాడు. వాళ్లు నీటిలో ఏయే జంతువులు చూసి ఉంటారో చెప్పండి.


SCERT TELANGANA







కింది చిత్రం చూడండి. ఏమేమి కనిపిస్తున్నాయి? అవి ఎక్కడ ఉంటాయో చెప్పండి.



చేపలు నీటిలోనే ఉంటాయి. కొన్ని రకాల పాములు నీటిలో ఉంటాయి; మరికొన్ని నేలమీద ఉంటాయి. అట్లాగే కప్పలు, తాబేళ్లు, మొసళ్లు, ఎండ్రకాయలు వంటివి నీటిలోనూ, నేలమీదా కూడా ఉంటాయి.

జంతువులు వేరువేరు స్థలాల్లో నివసిస్తాయి. కొన్ని చెట్లమీద, కొన్ని నీళ్లలోను, కొన్ని నేలపైన, మరికొన్ని నేల లోపల బొరియలు చేసుకుని నివసిస్తాయి.

**కింది చిత్రాలు చూడండి.**










ఏయే జంతువులు ఎక్కడెక్కడ నివసిస్తాయో చెప్పండి. రాయండి.

| జంతువు పేరు | నివాసం |
|---|---|
| ................................... | ................................... |
| ................................... | ................................... |
| ................................... | ................................... |

SCERT TELANGANA




కొన్ని జంతువులు మన ఇళ్లలో  కూడా నివసిస్తాయి. కింది చిత్రం చూడండి. ఇళ్లలో ఉండే జంతువుల బొమ్మలకు రంగులు వేయండి. ఇళ్లలో పెంచుకునే జంతువులను "పెంపుడు జంతువులు" అంటారు.



SCERT TELANGANA







## పక్షులు ఎక్కడ నివసిస్తాయి?



రంగా వాళ్లింటికి వాసు వచ్చాడు. ఇంటి పైకప్పుకు వేలాడదీసిన గిన్నెలోని నీళ్లను పిచ్చుకలు తాగుతూ స్నానం చేయడం చూశాడు. రంగా గుప్పిటితో నూకలు తెచ్చి చల్లగానే పిచ్చుకలన్నీ వచ్చి వాలి నూకలను గబగబా తినడం చూసి వాసుకు చాలా ఆనందం కలిగింది. పిచ్చుకలన్నీ ఎంత ముద్దుగా ఉన్నాయో! అన్నాడు వాసు. రంగా వాసును పెరట్లోకి తీసుకెళ్లాడు.

పెరట్లో చెట్టుకొమ్మ మీద కాకిగూడు కనిపించింది. అందులో కాకిపిల్లలు కనిపించాయి. వాటిని చూడగానే ఆనందం కలిగింది.

- కాకులు గూళ్ళను ఎందుకు కట్టుకుంటాయి?
- ఇలా చెట్లమీద గూడు కట్టుకునే ఇతర పక్షుల పేర్లు చెప్పండి. రాయండి.



పక్షులు చెట్లమీద గూడు కట్టుకొంటాయి కదా! కింది బొమ్మలు చూడండి. అవి ఏ పక్షులో చెప్పండి. అట్లాగే అవి ఎక్కడ ఉంటున్నాయో చెప్పండి.







| | | |
|---|---|---|
| పక్షి పేరు ........................ | పక్షి పేరు ........................ | పక్షి పేరు ........................ |
| నివాసం .......................... | నివాసం .......................... | నివాసం .......................... |

ఇవే కాకుండా ఇంకా కొన్ని పక్షులు ఎక్కడ నివసిస్తుంటాయో పెద్దవారిని అడిగి తెలుసుకోండి.

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20



## వలస పక్షులు



రంగా, వాసు సాయంత్రం ఆడుకుంటూ ఆకాశంలో ఎగిరే కొంగల గుంపును చూశారు. అవన్నీ ఒకే వరసలో ఆకాశంలో ఎగురుతుంటే ఎంతో అందంగా కనిపించాయి. ఇవి అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి కదా! ఇవి ఎక్కడ ఉంటాయని వాసు అడిగాడు. ఇవి ఎప్పుడూ కనిపించేవి కావు. వర్షాకాలంలో కనిపిస్తాయి అని రంగా చెప్పాడు.

కొన్ని పక్షులు గుడ్లుపెట్టి పిల్లల్ని పొదగడంకోసం, ఆహారం కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళతాయి. అట్లాగే మరికొన్ని పక్షులు వేసవికాలంలోను, చలికాలంలోను అక్కడి వాతావరణానికి తట్టుకోలేక ఇతర ప్రాంతాలకు వలసపోతాయి. ఇలాంటి పక్షులను "వలసపక్షులు" అంటారు.

వలసపక్షులు గుంపులుగా వెళ్లడాన్ని మీరు ఎప్పుడైనా చూశారా? వాటి గురించి చర్చించండి.




## ఏవి ఎలా వెళతాయి?

జంతువులు మరియు పక్షులు ఒక చోటునుంచి మరో చోటుకు వెళ్లడానికి – కొన్ని నడుస్తూ వెళతాయి, కొన్ని పాకుతూ వెళతాయి, కొన్ని గెంతుతూ వెళతాయి, మరికొన్ని ఎగురుతూ వెళతాయి. ఇంకా కొన్ని ఈదుతూ పోతాయి. ఇందుకోసం అవి వాటి కాళ్లు, రెక్కలు, ఒక్కోసారి తోకను కూడా ఉపయోగిస్తుంటాయి. జంతువులలో ఏవేవి ఎగురుతుంటాయి? ఏవేవి పాకుతాయి? ఏవేవి గెంతుతాయి? కింది చిత్రం చూడండి. వాటిని గుర్తించండి.



SCERT TELANGANA









## చేసి చూద్దామా!

- మీకు నచ్చిన లేదా మీరు చూసిన జంతువు చిత్రాన్ని మీ నోటు బుక్కులో గీయండి.
- ఇప్పుడు మీరు ముగ్గురు చొప్పున ఒక జట్టుగా కూర్చోండి. ఒక్కొక్క జట్టు వారు ఒక కాగితం తీసుకోండి. దాన్ని మూడు భాగాలుగా మడవండి.


1. ప్రతి జట్టులో ఒకరు మొదటి మడతపైన నచ్చిన జంతువు తల, మెడ బొమ్మ గీయాలి. గీసిన భాగాన్ని మడిచి రెండోవారికి ఇవ్వాలి.




2. జట్టులోని రెండోవారు రెండో మడతలో నచ్చిన జంతువు మొండెం బొమ్మ గీయాలి. గీసిన భాగాన్ని మడిచి మూడో వారికి ఇవ్వాలి.



3. జట్టులోని మూడోవారు మూడో మడతలో నచ్చిన జంతువు కాళ్ళు గీయాలి.



4. ఇప్పుడు కాగితం మడతలు విప్పి చూడండి. ఇదొక వింత జంతువులా ఉంది కదా!



అలాగే మిగిలిన జట్లలోని విద్యార్థులు గీసిన బొమ్మలను కూడా చూడండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA




జయ, విజయ, లతలు కూడా ఇలాగే గీశారు. వారు గీసిన బొమ్మను చూడండి. దీంట్లో ఏ భాగం ఏ జంతువుదో చెప్పండి.




## జంతువుల పట్ల దయ చూపాలి

ఒకరోజు కిట్టూ బడికి వెళుతుంటే దారిలో మూలుగుతూ బాధతో అరుస్తూ ఉన్న కుక్కపిల్ల కన్పించింది. దాని కాలికి గాయం అయింది. కిట్టూ దాన్ని ఇంటికి తీసుకొని వెళ్లి వాళ్ల నాన్నకు చూపాడు. వాళ్ల నాన్న కుక్కపిల్ల గాయానికి కట్టుకట్టాడు. తర్వాత కిట్టూ గిన్నెలో పాలుపోసి దానికి తాగించాడు. పాలు తాగిన కుక్కపిల్ల ఆనందంగా తోక ఊపుతూ కిట్టూ దగ్గరకు వెళ్లింది. కిట్టూ దానికి ముద్దుగా 'పింకి' అని పేరు పెట్టుకున్నాడు. ఆ రోజునుండి పింకి, కిట్టూవాళ్ల కుటుంబంలో కలిసిపోయింది. కిట్టూ చేసిన పనిని బడిలో ఉపాధ్యాయులూ, తోటిపిల్లలు ఎంతగానో మెచ్చుకున్నారు.



SCERT TELANGANA






కిట్టూ ఏం చేశాడో తెలుసుకున్నారు కదా! మీరు ఇలా ఎప్పుడైనా చేశారా? ఏం చేశారు?

మీ ఇంట్లోగాని, వీధిలోగాని ఆకలితో తిరిగే పిల్లికూనలు, కుక్కపిల్లలు కనిపిస్తే మీరేం చేస్తారు?

## సీతాకోకచిలుకకు రంగులు వేయండి.




సీతాకోకచిలుక ఎంత అందంగా ఉందో కదా! చెట్లపైన వాలుతూంటే చూడడానికి ముచ్చటగా ఉంటుంది. అలాగే తూనీగలు (బూగలు) కూడా గాలిలో ఎగురుతూ ఉంటే ఎంతో అందంగా కనిపిస్తాయి. ఇలాంటి వాటిని మనం కాపాడుకోవాలి. కాని కొంతమంది తుంటరి పిల్లలు చెట్లు ఎక్కి పక్షి గూళ్లను పడగొట్టడం, గిజిగాడి గూటిలోని గుడ్లను పగలగొట్టి వాటి గూళ్లతో ఆడుకోడం, సీతాకోకచిలుక, తూనీగ వంటివాటి రెక్కలు విరవడం, రోడ్లమీద కనిపించే కుక్కల మీదకు రాళ్లు విసరడం వంటివి చేస్తుంటారు. ఇది చాలా తప్పు.

మనతో పాటు మన పరిసరాలలో అనేక జంతువులు జీవిస్తుంటాయి. అవన్నీ మనలాంటి జీవులే. గాయపడితే మనలాగే బాధపడతాయి. అందుకే వాటిని బాధపెట్టకూడదు.

## కీటకాలు

కింది కీటకాలను చూడండి. వీటిలో మీరు వేటిని ఎక్కడెక్కడ చూశారో చెప్పండి.





SCERT TELANGANA




## కీటకాలు కుడితే ఏమౌతుంది?

రాజువాళ్ల తాతకు చలిజ్వరం వచ్చింది. డాక్టరు దగ్గరికి తీసుకొని పోయారు. డాక్టర్ పరీక్ష చేసి, మలేరియా జ్వరం వచ్చిందని చెప్పాడు. మలేరియా జ్వరం ఎందుకు వచ్చిందని రాజు డాక్టరును అడిగాడు. ఒకరకం దోమలు కుట్టడంవల్ల మలేరియా వచ్చిందని డాక్టరు చెప్పాడు.

> దోమలు కుట్టకుండా మనం ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?
>
> దోమలు పెరగకుండా మనం ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

వీటిని చూశారా? ఇవి ఎందుకు వాడతారో చెప్పండి.







దోమలు నిలువ ఉన్న నీటిలో పెరుగుతాయి. మన పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. నిలువ నీటిలో కిరోసిన్ లేదా మలాథియాన్ వంటి మందులు చల్లితే దోమలు చనిపోతాయి. కొంత మంది దోమలు కుట్టకుండా మస్కిటో కాయిల్స్ వంటివి వాడతారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. కాబట్టి దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం మంచిది.


అట్లాగే ఈగలవల్ల కూడా మనకు అనేక నష్టాలు కలుగుతాయి. ఈగలు పెంటకుప్పలమీదా, అపరిశుభ్రమైన ప్రదేశాలలోనూ ఉంటాయి. ఇలాంటిచోట్ల వ్యాధులను కలగచేసే క్రిములు కూడా ఉంటాయి. మనం తినే ఆహారపదార్థాల మీదికి వచ్చి ఈగలు వాలుతూంటాయి. ఇలా ఈగలు వాలిన కలుషిత ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, కలరా వంటి రోగాలు వస్తాయి. అందుకే ఆహారపదార్థాలమీద ఈగలు వాలకుండా మూతలు ఉంచాలి.

> మూతలు లేకుండా, దుమ్మూ ధూళీ పడేటట్లుగా ఉన్న ఆహార పదార్థాలను / తినుబండారాలను మీరెక్కడైనా చూశారా? అటువంటివాటిని ఎందుకు తినగూడదో చెప్పండి.

ఈగలు, దోమలు పెరగకుండా ఉండాలంటే మన పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. చెత్తను చెత్తకుండీలలో వేయాలి. మురుగునీటిమీద దోమలు పెరగకుండా కిరోసిన్ లేదా మలాథియాన్ వంటి మందులను పిచికారి చేయాలి. నీటిగుంటలు ఉండకుండా, వాటిలో చెత్తా చెదారమూ వేయకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లో, బయట పరిశుభ్రత పాటిస్తే దోమలుండవు.

SCERT TELANGANA





## కీలక పదాలు

| | | |
|---|---|---|
| 1. జంతువుల నివాసాలు | 2. నీటిలో ఉండే జంతువులు | 3. వలస పక్షులు |
| 4. నేలమీద నడిచే జంతువులు | 5. పెంపుడు జంతువులు | 6. కీటకాలు |
| 7. జంతువులపట్ల దయ | 8. జీవులు | 9. పరిసరాల పరిశుభ్రత |
| 10.. మస్కిటో కాయిల్స్ | 11. మలాథియాన్ | |

## మనం నేర్చుకున్నవి

- జంతువులు నేలమీద, నీటిలోను, చెట్లమీద నివసిస్తాయి.
- ఇళ్లలో పెంచుకునే జంతువులను 'పెంపుడు జంతువులు' అంటారు.
- ఒక చోటునుంచి మరొక చోటుకు జంతువులు నడుస్తూ, పాకుతూ, ఎగురుతూ, ఈదుతూ పోతాయి.
- పక్షులు ఆహారంకోసం, అనుకూల పరిసరాలకోసం వలసపోతాయి. ఇలాంటి పక్షులను 'వలసపక్షులు' అంటారు.
- జంతువుల పట్ల దయ చూపాలి. వాటికి కావలసిన ఆహారం, నీరు ఇవ్వాలి. వాటిని సంరక్షించాలి.
- నిలవ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయి.
- అపరిశుభ్రమైన పరిసరాలలో ఈగలు, దోమలు ఉంటాయి. కాబట్టి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. పెంపుడు జంతువులకు నాలుగు ఉదాహరణలు రాయండి.
2. దోమలు లేకుండా చేయాలంటే ఏం చేయాలి?
3. పక్షులు ఎందుకు వలసపోతాయి?
4. పక్షులకు, జంతువులకు ఉన్న ఏవైనా మూడు భేదాలను చెప్పండి, రాయండి.
5. కిందివాటికి మూడు పేర్లను చెప్పండి, రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఎ) ఎగిరేవి | 1. ................ | 2. ................ | 3. .................. |
| బి) పాకేవి | 1. ................. | 2. ................ | 3. .................. |
| సి) నడిచేవి | 1. .................. | 2. ................ | 3. ................... |





SCERT TELANGANA

6. ఎవరిని? నేనెవరిని?

అ) నేను పొడవుగా ఉంటాను.
కాళ్లుండవు. చెవులుండవు.
పాకుతూ వెళ్తాను. పుట్టలో ఉంటాను.
ఎవరిని? నేనెవరిని?

ఆ) నీటిలో ఉంటాను.
నేనసలు నిద్రపోను.
మొప్పలతో శ్వాసిస్తాను.
ఎవరిని? నేనెవరిని?


ఇ) నాకు నాలుగు కాళ్లుంటాయి.
'మే' 'మే' అంటాను.
ఆకులు తింటాను
ఎవరిని? నేనెవరిని?


ఈ) నాకు రెక్కలు ఉంటాయి.
ఆకాశంలో చాలా ఎత్తులో ఎగురుతాను.
ఎత్తునుంచి కూడా కింద నున్న చిన్నవాటిని
చూడగలను. ఎవరిని? నేనెవరిని?



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.






### కథ చదవండి:

మీ పాఠశాల గ్రంథాలయానికి వెళ్లి భీష్మసహాని రాసిన "గిజిగాని గూడు" కథ చదవండి.

SCERT TELANGANA







## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. జంతువుల చిత్రాలను సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి. ఒక్కొక్క జంతువును పరిశీలించి రెండు, మూడు వాక్యాలు రాయండి.
2. మీరు మీ మిత్రుల ఇళ్లకు వెళ్లి వాళ్లు ఏయే జంతువులను, పక్షులను పెంచుకుంటున్నారో వివరాలు సేకరించండి. కింది పట్టికలో రాయండి.

| క్ర.సం. | మిత్రుని పేరు | పెంచుకునే జంతువులు / పక్షుల పేర్లు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

ఎక్కువమంది పెంచుకునే జంతువులు ఏవి?



## ప్రశంస

1. చెట్టుగూటి నుంచి పక్షి పిల్ల కింద పడింది. అది చూసిన మీరు ఏం చేస్తారో చెప్పండి, రాయండి.
2. జంతువులు కూడా మనలాంటి జీవులే. జంతువులు బాధపడకుండా ఉండాలంటే మనం ఏ ఏ పనులు చేయకూడదో మూడింటిని చెప్పండి, రాయండి.



## ప్రశ్నించడం

1. రీతు, సీత ఇద్దరూ చెట్టుపైన ఉన్న పక్షుల గూళ్లను ఆసక్తిగా చూస్తున్నారు. వాటిని గురించి తెలుసుకోవాలనుకున్నారు. అక్కడే ఉన్న పెంచలయ్యను పక్షుల గూళ్లను గురించి ప్రశ్నలు అడిగారు. వాళ్లు అడిగిన ప్రశ్నలు ఏమై ఉంటాయి? వాటిని రాయండి.



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | వివిధ జంతువులు, పక్షులు ఎక్కడెక్కడ నివసిస్తాయో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పెంపుడు జంతువుల వివరాలు సేకరించి పట్టిక తయారు చేయగలను. | ఔను / కాదు |
| 3. | పక్షులు / జంతువుల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 4. | పక్షులు, జంతువులంటే నాకిష్టం. వాటిమీద దయచూపిస్తాను. | ఔను / కాదు |
| 5. | పక్షుల గూళ్ల గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# 5. మన చుట్టూ ఉన్న మొక్కలు



సలీమాకు పూలమొక్కలంటే చాలా ఇష్టం. ఇంట్లో రకరకాల పూలచెట్లు పెంచుతున్నది. రోజూ వాటికి నీళ్లు పోస్తుంది. ఎవ్వరు కూడా వీటి ఆకులు, కొమ్మలను తెంపకుండా జాగ్రత్తగా చూసుకుంటుంది.

సలీమా పాఠశాలలో కూడా కొన్ని మొక్కలను దత్తత తీసుకుంది. వాటిని కూడా ఇంట్లో పెంచుకొనే మొక్కలలాగ జాగ్రత్తగా చూసుకుంటుంది. సెలవుల్లో కూడా అప్పుడప్పుడు వెళ్ళి నీళ్ళు పోస్తుంది. ఒకరోజు అఖిల పూలకోసం సలీమా ఇంటికి వచ్చింది. ఇద్దరు కలిసి పెరటిలోని పూలను కోసారు.

ఇద్దరు కలసి రకరకాల పూలచెట్లను చూశారు.



TELANGANA







అఖిల, సలీమా ఏయే పూలమొక్కల్ని చూసి ఉంటారు?

మీకు తెలిసిన మరికొన్ని పూలమొక్కల పేర్లు రాయండి.

పూలతో అఖిల, సలీమా ఏం చేసి ఉంటారు? పూలను వేటికి, ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు?



సలీమా వాళ్లఇంట్లో పూలమొక్కలే కాకుండా రకరకాల కూరగాయల మొక్కలు, పండ్లచెట్లు కూడా పెంచుతున్నారు. వాటిని చూడండి.





మీ ఇంట్లో, మీ మిత్రుల ఇళ్లల్లో పెంచుకునే మొక్కల వివరాలు తెలుసుకొని రాయండి

| మిత్రుని పేరు | ఇంట్లో పెంచుకునే మొక్కల పేర్లు |
|---|---|
| 1. | |
| 2. | |
| 3. | |
| 4. | |
| 5. | |
| 6. | |

SCERT TELANGANA




ఎక్కువమంది ఇళ్లల్లో పెంచుకుంటున్న మొక్కలేవి?

కొంతమంది ఇళ్లల్లో మాత్రమే పెంచుకుంటున్న మొక్కలేవి?

సాధారణంగా ఇంటిముందర ఖాళీస్థలాల్లో రకరకాల మొక్కలు పెంచుకుంటారు. కొందరి ఇళ్ల ముందర ఖాళీస్థలం ఉండదు. ఇలాంటివాళ్లు ఏయే మొక్కలను, ఎలా పెంచుకుంటారు?

అఖిల, సలీమా ఆడుకుందామని ఆరుబయటకు వెళ్లారు. అక్కడ పిల్లలందరూ మర్రిచెట్టు కింద ఆడుకుంటున్నారు. మర్రిచెట్టుతోపాటు రోడ్డు పక్కన చింత, వేప వంటి చెట్లు కూడా ఉన్నాయి. అఖిల, సలీమా కూడా పిల్లలతో అక్కడే ఆడుకున్నారు.



చెట్లవల్ల మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి?

ఆలోచించండి.



## చెట్లన్నీ ఒకే రకంగా ఉంటాయా?

అఖిల, సలీమా చుట్టు ప్రక్కల ఉన్న చెట్ల ఆకులు, కొమ్మలు, మొదళ్లు చూశారు. వాటిలో కొన్ని చెట్లు పొడుగ్గా, కొన్ని పొట్టిగా ఉన్నాయి. కొన్ని చిన్న చిన్న ఆకులతో, కొన్ని పెద్ద పెద్ద ఆకులతో ఉండే చెట్లను చూశారు. వాళ్లు చూసిన వాటిలో చిన్నచిన్న ఆకులతోను, పెద్దపెద్ద ఆకులతోను ఉండే చెట్లు ఏవై ఉంటాయి? అట్లాగే పెద్దగా ఎత్తుగా ఉండి నీడనిచ్చే చెట్లు ఏవై ఉంటాయో చెప్పండి. రోడ్డు ప్రక్కన ఎత్తుగా, పొడుగ్గా ఉన్న తాటిచెట్టును చూసి, 'అబ్బో! ఎంత ఎత్తుగా ఉందో!' అంది అఖిల.









మనచుట్టూ రకరకాల మొక్కలు, చెట్లు ఉన్నాయి కదా! అవన్నీ ఒకే ఎత్తులో ఉన్నాయా? వీటిలో కొన్ని మీకంటే తక్కువ ఎత్తులో ఉంటాయి. కొన్ని మొక్కలు మీ అంత ఎత్తు ఉంటాయి. మరికొన్ని మీకంటే చాలా ఎత్తుగా ఉంటాయి. మీ పరిసరాలలో పూర్తిగా పెరిగిన మొక్కలను, చెట్లను చూడండి. వాటి వివరాలను కింది పట్టికలో రాయండి.

| మీకంటే చిన్నగా ఉండేవి | మీ అంత ఎత్తు ఉండేవి | మీకంటే చాలా ఎత్తుగా ఉండేవి |
|---|---|---|
| | | |

SCERT TELANGANA






మర్రి, చింత, వేప వంటి చెట్లు చాలా కొమ్మలతో పెద్దగా ఉంటాయి. ఇవి నీడనిస్తాయి. అందుకే రోడ్డుపక్కన ఇలాంటి చెట్లను పెంచుతారు. వీటిలో కొన్నింటి ఆకులు, పూలు, కాయలు మనకు ఉపయోగపడతాయి. ఈ చెట్ల వల్ల మనకు కలప కూడా వస్తుంది. చెట్లకలపతో ఎన్నో వస్తువులు తయారుచేస్తారు. తాటిచెట్టు చాలా ఎత్తుగా పెరుగుతుంది. దీనికి కొమ్మలు ఉండవు. తాటిచెట్టు ఆకులు పెద్ద పెద్ద మట్టలలాగా ఉంటాయి. తాటిమట్టలను గుడిసెలమీద కప్పడానికి వాడుతారు.

ఇలాగే ఇంకా ఏ ఏ చెట్లవల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఆలోచించండి.

## మనమెందుకు చెట్లను పెంచుకోవాలి?



అఖిల వాళ్ల ఇంటి పెరట్లో మామిడిచెట్టు ఉంది. మామిడిచెట్టు వల్ల ఏయే లాభాలు ఉన్నాయో తెలుసా? మామిడికాయలతో పచ్చడి పెట్టుకుంటారు. మామిడిపండ్లు తింటారు. పండుగ రోజుల్లో మామిడిఆకులతో ఇంటికి తోరణాలు కడతారు. చెట్టుకు ఊయల కట్టుకొని ఊగుతారు.



మామిడి చెట్టు మనకు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు కదా! కింది చెట్ల వల్ల మనకు ఏయే ఉపయోగాలు ఉన్నాయో జట్లలో చర్చించండి, రాయండి.



కొబ్బరిచెట్టు



వేపచెట్టు





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

## మనం చెట్లను పెంచుదాం




పైన ఉన్న రెండు చిత్రాలు పరిశీలించండి.



**జట్లలో చర్చించండి.**

- పై వాటిలో మీకు నచ్చిన చిత్రం ఏది? ఎందుకు?
- చెట్లు లేకపోతే ఏమవుతుంది. ఆలోచించి చెప్పండి.
- ఎండ బాగా ఉన్నప్పుడు చెట్ల నీడలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని మీరేప్పుడైనా చూశారా?
- మీ పాఠశాలలో మీరేప్పుడైనా మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారా?
- మీరు నాటిన మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతుంటే మీకేమనిపిస్తుంది?

చెట్లు మనకి చల్లని గాలినిస్తాయి. పచ్చని ఆకులతో రంగు రంగుల పూలతో చూడటానికి ఎంతో బాగుంటాయి.

పార్కుకు గాని, పొలం దగ్గరకు గాని మీరు వెళ్ళినప్పుడు పచ్చని గడ్డిలో ఆడుకొని ఉంటారు కదా! ఊర్లలో ఎండాకాలంలో వెడిని తట్టుకోలేక అందరు చెట్ల కిందకి చేరతారు. పిల్లలు చెట్ల నీడలో రకరకాల ఆటలు ఆడి అనందిస్తారు. మీరు ఎప్పుడైనా ఇలా ఆడారా! ఇలా ఆనందించారా!

చూసారా పిల్లలూ ఇంత ఆనందాన్నిచ్చే చెట్లను మనం కాపాడుకోవాలిగదా! దానితో పాటు పాఠశాలలోను, ఇంటి ఆవరణలోను, రోడ్ల ప్రక్కన, పొలాల గట్ల వద్ద మొక్కలను పెంచటంలో మన వంతు సహాయ సహకారాలు అందించి వాటిని కాపాడుకోవాలి.

మన పాఠశాలలో నాటే మొక్కల రక్షణకు మనం బాధ్యత వహించి వాటిని సంరక్షించాలి.

ఇలా మీరు నాటిన మొక్కలు ఎవరికి ఉపయోగపడతాయో ఆలోచించండి.

## మన చుట్టూ పెరగని చెట్లు

మనం రకరకాల పండ్లను తింటాం. ఈ పండ్ల చెట్లు కొన్ని మన ప్రాంతంలో ఉంటాయి. మరికొన్ని మన ప్రాంతంలో ఉండవు. అఖిలకు ఆపిల్ పండ్లు అంటే చాలా ఇష్టం. కానీ ఆపిల్ చెట్టును ఆమె ఎప్పుడూ చూడలేదు. అలాగే మీరు చూడని పండ్ల చెట్ల పేర్లు రాయండి.

SCERT TELANGANA









| | |
|---|---|
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |
| .................... | .................... |

## నీటిమొక్కలు, ఎడారిమొక్కలు

సలీమా, అఖిల స్నేహితురాళ్లతో కలిసి పొలానికి వెళ్లారు. పక్కనే ఉన్న చెరువులో తామరపూలు చూశారు. చేపలు పడుతున్న సోమయ్య వాళ్లకి తామరపూల గురించి చెప్పాడు. ఇంటికి తిరిగి వస్తూ దారిలో అఖిల ఒక మొక్క దగ్గర ఆగింది. "ఈ మొక్క చూడు, తమాషాగా ఉంది. ఆకులు లేవు. చాలా ముళ్లు ఉన్నాయి ఇదేమిటి?" అని సలీమాను అడిగింది. సలీమా ఏం చెప్పి ఉంటుంది? ఊహించండి.

కింది చిత్రాలు పరిశీలించండి, వీటి గురించి మీకు తెలుసా, ఇవి ఎక్కడ పెరుగుతాయి?


కలువ


తామర


కలబంద


నాగజెముడు

కలువ, తామర వంటివి నీటిలో పెరుగుతాయి. వీటిని 'నీటిమొక్కలు' అంటారు. బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటివి నీరు తక్కువ ఉన్న ప్రాంతాలలోను, ఇసుకలోను పెరుగుతాయి. వీటిని 'ఎడారిమొక్కలు' అంటారు.

SCERT TELANGANA



## కీలకపదాలు

1. చెట్లవల్ల లాభాలు
2. మొక్కల దత్తత
3. ఇంట్లో పెంచుకొనే మొక్కలు
4. ఎడారిమొక్కలు
5. నీటిమొక్కలు
6. ఆరుబయట పెరిగే చెట్లు


## మనం నేర్చుకున్నవి

- మన ఇళ్లల్లో, చుట్టుపక్కల వివిధ రకాల మొక్కలు పెరుగుతాయి.
- మన చుట్టూ ఉండే మొక్కలు రకరకాలుగా ఉంటాయి. కొన్ని చాలా ఎత్తుగా, కొన్ని తక్కువ ఎత్తులో, ఇంకొన్ని మరీ చిన్నగా పెరుగుతాయి.
- వేప చెట్ల వంటివి అనేక కొమ్మలతో పెద్దగా ఉంటాయి. తాటి చెట్ల వంటివి కొమ్మలు లేకుండా ఎత్తుగా పెరుగుతాయి.
- చెట్లవల్ల అనేక ఉపయోగాలున్నాయి. వీటి నుంచి పూలు, పండ్లు, కలప వంటివి లభిస్తాయి.
- కొన్ని చెట్లు మన పరిసరాలలో పెరగవు. కాని వాటినుంచి లభించే పూలు, పండ్లు వంటి వాటిని మనం చూస్తూంటాం, ఉపయోగిస్తూంటాం.
- మనం పాఠశాలలోను, ఇంటి అవరణలోను వీలైనన్ని ప్రదేశాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించుకుంటాము.
- ఇసుకనేలల్లో బ్రహ్మజెముడు, నాగజెముడు, కలబంద వంటి మొక్కలు పెరుగుతాయి. వీటిని ఎడారిమొక్కలు అంటారు.

## ఇవి చేయండి



### విషయావగాహన



1. పూలు, పండ్లనిచ్చే చెట్లకు కొన్ని ఉదాహరణలివ్వండి.
2. ఈత, మామిడి చెట్ల మధ్యగల పోలికలు, భేదాలేవి?
3. మల్లె, మందార మొక్కల మధ్యగల పోలికలు, భేదాలు చెప్పండి, రాయండి.
4. మీ చుట్టూ పెరగని చెట్లేవి?
5. మీ పాఠశాలలో మీరు నాటిని మొక్కను ఎలా సంరక్షించుకుంటారో రాయండి.
5. మర్రిచెట్టుకు, తాటిచెట్టుకు గల భేదాలు పట్టికలో రాయండి.



| | మర్రిచెట్టు | తాటిచెట్టు |
|---|---|---|
| ఎత్తు | | |
| ఆకులు | | |
| కొమ్మలు | | |






SCERT TELANGANA

6. సీత, లక్ష్మి వాళ్ల ఇళ్లు చూడండి. జవాబులు చెప్పండి.



సీత ఇల్లు



లక్ష్మి ఇల్లు

- మీకు ఎవరి ఇల్లు బాగా నచ్చింది? ఎందుకు?
- సీత వాళ్ల ఇంట్లో ఏమేమి ఉన్నాయి? లక్ష్మి వాళ్ల ఇంట్లో ఏమేమి లేవు?
- మీ ఇంట్లో లక్ష్మి ఇంట్లో మాదిరిగా ఖాళీ స్థలం ఉంటే మీరేం చేస్తారు?

7. సీత వాళ్ల ఇంట్లో మొక్కలను పెంచుతుంది. ఇల్లంతా పరిశుభ్రంగా ఉంచుతుంది. మరి మీరు ఈ కింది వాటిలో ఏం చేస్తున్నారో '✓' చేయండి.

- నేను ఇంట్లో మొక్కలను పెంచుతాను. ( )
- వాటికి రోజూ నీళ్ళు పోస్తాను. ( )
- కొమ్మలు,ఆకులు తెంపకుండా చూస్తాను. ( )
- మొక్కల చుట్టూ శుభ్రం చేస్తాను. ( )
- రాలిన ఆకులను తీసేస్తాను. ( )
- నేను పాఠశాలలో మొక్కలను దత్తత తీసుకున్నాను. జాగ్రత్తగా పెంచుతున్నాను. ( )

8. ఇంట్లో మొక్కలు ఉండడం అవసరం. ఎందుకనగా ..................



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.









తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

2. మీ ప్రాంతంలో బాగా ఎత్తుగా పెరిగే ఒక చెట్టు బొమ్మ గీయండి. దానికి రంగులు వేయండి. దాని గురించి రాయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ చుట్టుపక్కల ఉన్న మొక్కలు/ చెట్లలో ఎన్నింటి పేర్లు మీకు తెలుసు? తెలిసినవాటి పేర్లు రాయండి. తెలియనివాటి పేర్లు తెలుసుకొని రాయండి.

2. మీ చుట్టుపక్కల ఉన్న పూలు, పండ్లు, నీడ, కలపనిచ్చే మొక్కల/చెట్ల పేర్లు రాయండి.

| పూలు పూసేవి | పండ్లనిచ్చేవి | నీడనిచ్చేవి | కలపనిచ్చేవి |
|---|---|---|---|
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |
| ..................... | ..................... | ..................... | ..................... |



## ప్రశంస

1. హరితహారంలో నీవు నాటిన మొక్కను ఎవరైనా పీకేస్తే మీకేమనిపిస్తుంది ? అప్పుడు మీరేం చేస్తారు?

2. సలీమావాళ్ల బడిలో మొక్కలు చాలా ఉన్నాయి కదా! సెలవురోజుల్లో కూడా నీళ్లు పోస్తుందని జాగ్రత్తగా చూసుకుంటుందని తెలుసుకున్నారు కదా! అట్లాగే మీరు కూడా మీ బడిలో ఒక మొక్కని నాటండి లేదా దత్తత తీసుకోండి. దానికి రోజూ నీళ్లు పోయండి. నెల తర్వాత ఏం జరిగిందో చెప్పండి.



## ప్రశ్నించడం

1. అఖిల నీటిమొక్కలను గురించి తెలుసుకోవాలని అనుకుంది. ఇందుకోసం చెరువు దగ్గరకు వెళ్లింది. అక్కడ రామయ్యతాతను కలిసింది. నీటిమొక్కలను గురించి ప్రశ్నలు అడిగింది. అఖిల ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు. ఆ ప్రశ్నలు రాయండి. రామయ్య తాత ఏం జవాబులు చెప్పి ఉండవచ్చు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | మన చుట్టూ ఉండే చెట్లలో బాగా ఎత్తుగా పెరిగేవి, చిన్నగా ఉండేవి ఏవో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | చెట్లవల్ల ఉపయోగాలు చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | నీటిమొక్కలు, ఎడారిమొక్కల గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 4. | పూల మొక్కలు, చెట్ల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. | మొక్కల గురించి, చెట్ల గురించి తెలుసుకొనుటకు ప్రశ్నించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA





# ౬. ఆకులతో అనుబంధం



మనచుట్టూ ఎన్నో చెట్లు, మొక్కలు ఉన్నాయి. ఇవన్నీ రకరకాలుగా ఉన్నట్లే వీటి ఆకులు కూడా రకరకాలుగా ఉంటాయి. అరటి ఆకును చూశారా? ఎంత పెద్దగా ఉంటుందో! దీంట్లో భోజనం కూడా చేస్తారు. చింత ఆకు చూశారా? ఎంత చిన్నగా ఉంటుందో! కొబ్బరి ఆకులను చూశారా? ఎలా ఉంటుందో ఆలోచించండి. చిత్రంలో రకరకాల ఆకులు ఉన్నాయి. వీటిని గుర్తుపట్టగలరా?

- చిత్రంలో ఉన్న ఆకుల పేర్లు చెప్పండి, రాయండి.
- ఈ ఆకులన్నీ ఒకేలా ఉన్నాయా? ఏయే తేడాలున్నాయి?

ఆకులన్నీ ఒకేలా ఉండవు. కొన్ని పెద్దగా, మరికొన్ని చిన్నగా ఉంటాయి. వాటి అంచులు, కొనలు వేరువేరుగా ఉంటాయి.




 తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



కింది ఆకుల అంచులు, కొనలు ఎలా ఉన్నాయో పరిశీలించండి.



సాధారణంగా కొన్ని ఆకులు నునుపు అంచుతో, మరికొన్ని రంపపుటంచుతో ఉంటాయి. కొన్ని ఆకుల కొనలు మొనదేలి, మరికొన్ని ఆకుల కొనలు గుండ్రంగా ఉంటాయి. ఇలా మరికొన్ని ఆకుల గురించి చెప్పండి.



మీరు కొన్ని ఆకులను సేకరించండి. సేకరించిన ఆకులను చేతితో తాకి చూడండి. నునుపుగా ఉన్నాయా? గరుకుగా ఉన్నాయా? పరిశీలించి పట్టికలో రాయండి.

| ఉపరితలం నునుపుగా ఉండే ఆకులు | ఉపరితలం గరుకుగా ఉండే ఆకులు |
|---|---|
| | |



## రంగు రంగుల ఆకులు

యూసుఫ్ ఇంట్లో రకరకాల క్రోటన్ మొక్కలు ఉన్నాయి. అవి రకరకాల రంగుల్లో ఉన్నాయి. యూసుఫ్ ఇంటికి వచ్చిన రాముకు రంగు రంగుల ఆకులను చూసినప్పుడు ఆశ్చర్యం వేసింది. రాము మామిడి ఆకులు చూశాడు. దాని చిగురుటాకులు లేత ఎరుపు రంగులో, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో, రాలిపోయే ఆకులు పసుపు రంగులో ఉండడం గమనించాడు. మరి మీరెప్పుడైనా రకరకాల రంగుల్లో ఉన్న ఆకులను చూశారా? వాటి గురించి చెప్పండి.







SCERT TELANGANA



మీరు ఏదైనా ఒక ఆకును తీసుకొని పరిశీలించండి. దాని రంగు, ఆకారం, ఆకు పైభాగం, కింది భాగం చూడండి. అవి ఎలా ఉన్నాయి? దాన్ని చేతితో తాకినప్పుడు మీకు ఎలా అనిపించింది? గరుకుగా ఉందా? నునుపుగా ఉందా? ఆకు వాసన చూడండి. ఆ వాసన ఎలా అనిపించింది? ఆకు కొనలను చూడండి? కొనలు ఎలా ఉన్నాయి?

**మీకు తెలుసా?**

బాదం చెట్టు ఆకుల రంగు, ఆకు వయస్సును బట్టి మారుతుంటుంది.



కొన్ని ఆకులను సేకరించండి. వాటి వివరాలు కింది పట్టికలో రాయండి.

| ఆకు పేరు | లేత ఆకు రంగు | ముదురు ఆకు రంగు | రాలిన ఆకు రంగు | కొనల ఆకారం | పైభాగం | కింది భాగం | వాసన |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

### ఆకులు రాలడం

రాబర్ట్ వాళ్ల పాఠశాలలో పెద్ద చెట్టు ఉంది. సెలవురోజుల్లో పిల్లలందరూ ఆ చెట్టు నీడలో ఆడుకుంటారు. చెట్టుకున్న ఆకులన్నీ రాలిపోవడం రాబర్ట్ చూశాడు. ఆకులు లేకుండా ఉన్న చెట్టును చూసే సరికి రాబర్ట్‌కు బాధ కలిగింది. చెట్టుకు మళ్లీ ఆకులు ఎప్పుడు వస్తాయో? అని ఆలోచించసాగాడు.



- ఏయే చెట్లు ఆకులు రాలుస్తాయో పరిశీలించి చెప్పండి.
- చెట్ల ఆకులు ఎప్పుడు రాలుతాయి?
- రాలిన ఆకులు ఏమవుతాయి?
- ఆకులు రాలిన చెట్లు ఎప్పుడు చిగురిస్తాయి?





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA



## రాలిన ఆకులను ఏం చేయాలి?

సాధారణంగా చెట్ల ఆకులు రాలిపోతుంటాయి. రాలిన ఆకులతో పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తాయి. అందుకే వాటిని ఊడ్చి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.



### మీకు తెలుసా?

రాలిపోయిన ఆకులను కాల్చడం వల్ల వచ్చే పొగవల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అందుకే చెత్తను కంపోస్టు గుంతలో వేయాలి. కాల్చగూడదు.

### కంపోస్టు గుంత

రాబర్ట్‌వాళ్ల పాఠశాలలో ప్రతి రోజూ చెట్ల నుంచి రాలిన ఆకులను, చెత్తను ఊడ్చి పాఠశాల పరిశుభ్రత కమిటీ సభ్యులు గుంతలో వేస్తారు. అలాగే మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మిగిలిన పదార్థాలన్నింటినీ ఆ గుంతలో వేస్తారు. కొంత మట్టిని పైన చల్లుతారు. ఇలా ఎందుకు చేస్తారో తెలుసా? కొద్ది రోజులకు ఇవన్నీ కుళ్లిపోయి ఎరువుగా మారుతాయి. ఈ ఎరువును బడితోటలోని మొక్కలకు వేస్తారు.

> మీ పాఠశాలలోని రాలిన ఆకులను ఏం చేస్తారు?



## ఆహారంగా ఆకులు

రాబర్ట్ బడినుంచి ఇంటికి రాగానే వంటగది నుంచి కూర వండుతున్న వాసన వచ్చింది. కూరలో కరివేపాకు, కొత్తిమీర వేయగానే మరింత ఘుమఘుమలాడే వాసన వచ్చింది.

> వాసన వచ్చే ఆకుల పేర్లు చెప్పండి. రాయండి.

మనం చేసుకునే వంటల్లో ఆకులను వాడడంవల్ల ఆహారానికి వాసనతోపాటు, మంచి రుచి కూడా వస్తుంది. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు. ఎందుకంటే అవి ఎన్నో విటమిన్లను ఇస్తాయి. వీటి ద్వారా విటమిన్లు లభిస్తాయి. కొన్ని రకాల ఆకుకూరలను వండి తింటారు. ఆకు కూరలను వండే ముందు శుభ్రంగా కడగాలి.

SCERT TELANGANA





 కింది చిత్రాలు చూడండి. అవి ఏ ఆకులో చెప్పండి. వాటితో ఏమేమి చేస్తారో చెప్పండి.









 **మీకు తెలిసిన మరికొన్ని ఆకుకూరల పేర్లు చెప్పండి. రాయండి.**

........................... ........................... ...........................

........................... ........................... ...........................

........................... ........................... ...........................

## ఏ ఆకులో చెప్పండి చూద్దాం!



కొత్తిమీర, పుదీనా, యూకలిప్టస్ (నీలగిరి), చింత, నిమ్మ, వేప, తులసి ఆకులను కొన్నింటిని సేకరించండి.

మీలో ఒకరి కళ్లకు గంతలు కట్టండి. అతని చేతికి ఆకును ఇచ్చి రుచి లేదా, వాసన చూసి ఆ ఆకు ఏదో చెప్పమనండి. ఎవరు ఎక్కువ ఆకులను గుర్తిస్తారో చూడండి.





SCERT TELANGANA




## ఆకులతో అలంకరణ

మీరు ఇప్పటి వరకు ఆకుల ఆకారాలు, రంగులు, రుచి, వాసనల గురించి తెలుసుకున్నారు కదా!

ఎప్పుడెప్పుడు ఇంటిని ఆకులతో అలంకరిస్తారో మీకు తెలుసా? మీ ఇంటిని ఎప్పుడైనా ఇలా అలంకరించారా?

పండుగనాడు కమల ఇంటిని ఎలా అలంకరించిందో కింది చిత్రంలో చూడండి.




పై చిత్రంలో ఇంటిని ఏయే ఆకులతో అలంకరించారు?

పండుగలప్పుడు మీరు ఏయే ఆకులను అలంకరణకు ఉపయోగిస్తారు?

మీ బడిని ఆకులతో ఎప్పుడెప్పుడు అలంకరిస్తారు? ఇందుకోసం ఏయే ఆకులను ఉపయోగిస్తారు?

సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లు, జాతరలు జరిగేటప్పుడు ఇళ్లను మామిడి, కొబ్బరి, అరటి వంటి ఆకులతో అలంకరిస్తారు. ఇలా అలంకరించడంవల్ల ఇల్లు అందంగా కనిపిస్తుంది.



## ఆకులతో రంగులు



ఆ రోజు హారిక పుట్టినరోజు. కొత్త దుస్తులు వేసుకుంది. చేతులకు గోరింటాకు పెట్టుకుంది. పాఠశాలలోని పిల్లలందరికీ తన చేతులకు పెట్టుకున్న అందమైన గోరింటాకు డిజైన్లు చూపించింది. పిల్లలందరూ హారికను మెచ్చుకున్నారు. చాలా బాగుందన్నారు.

SCERT TELANGANA






మీరు గోరింటాకుతో వేసే డిజైనును మీ నోటు పుస్తకంలో వేయండి. మీ కుటుంబ సభ్యులను, లేదా టీచర్‌ను అడిగి రంగులనిచ్చే ఇతర మొక్కల జాబితాను తయారుచేయండి.



## ఆకులతో ఆకారాలు

ఆకులను అలంకరణ కోసం వాడతామని తెలుసుకున్నారు కదా! అయితే ఆకులతో రకరకాలైన ఆకారాలు కూడా చేయవచ్చు. రాబర్ట్ పాఠశాలలో రాలిన ఆకులన్నింటినీ సేకరించాడు. వాటిని తెల్లకాగితం మీద అతికించి బొమ్మను చేశాడు. రాబర్ట్ చేసిన ఆకారాన్ని చూసి మిగతా పిల్లలంతా మెచ్చుకున్నారు. రాబర్ట్ ఆకులతో చేసిన ఆకారాలు చూద్దామా!





మీరుకూడా ఆకులు సేకరించండి. రకరకాల జంతువులు, పక్షుల ఆకారాలు తయారుచేయండి. వాటిని అందరికీ చూపండి. గోడపత్రికలో ప్రదర్శించండి.

SCERT TELANGANA




## ఆకులతో ఆటలు

రాబర్ట్ గాలిపువ్వుతో ఆడుకోవడం హారిక చూసింది. ఏ దుకాణంలో కొన్నావని అడిగింది. నేనే తయారు చేశాను అన్నాడు రాబర్ట్. నాకు కూడా నేర్పించు అని అడిగింది హారిక. గాలి పువ్వును రాబర్ట్ ఎలా తయారు చేశాడో చూద్దాం!


1) ఎండిన తాటి ఆకును తీసుకొని చేతి వేలంత పొడవు ఉండేటట్లు కత్తిరించాలి.



2) తుంచిన తాటి ఆకుకు ఒక ముల్లును లేదా చిన్న మేకును గుచ్చాలి.



3) ముల్లు లేదా చిన్న మేకు గుచ్చిన తాటి ఆకును ఒక చొప్పబెండుకు లేదా బెరడు మెత్తగా ఉండే కట్టెకు గుచ్చాలి.



4) ఇలా తాటాకుతో తయారు చేసిన గాలి పువ్వుతో పరుగెత్తితే, అది గిరగిరా తిరుగుతుంది.



ఆకులతో ఇంకా ఏయే ఆటవస్తువులు చేయవచ్చో మీ మిత్రులతో చర్చించి తయారుచేయండి .



### కీలకపదాలు

| | | |
|---|---|---|
| 1. కొనలు | 2. అంచులు | 3. గరుకుదనం |
| 4. నునుపుదనం | 5. లేత ఆకులు | 6. కంపోస్టు గుంత |
| 7. ఎరువు | 8. ముదురు ఆకులు | 9. అలంకరణ |

### మనం నేర్చుకున్నవి

- ఆకులు రకరకాలుగా ఉంటాయి. కొన్ని ఆకుల అంచులు నునుపుగా, మరికొన్ని రంపపు అంచుతో ఉంటాయి. కొన్ని ఆకుల కొనలు మొనదేలి, మరికొన్ని గుండ్రంగాను ఉంటాయి.
- సాధారణంగా చిగురుటాకులు లేత ఎరుపు రంగులో, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో, రాలిపోయే ఆకులు పసుపు రంగులో ఉంటాయి.
- కరివేపాకు, కొత్తిమీర, పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు. ఆకుకూరలను వండే ముందు శుభ్రంగా కడగాలి.
- అరటి, మామిడి వంటి ఆకులను అలంకరణకు వాడతారు. గోరింటాకును చేతులకు పెట్టుకుంటారు.
- రాలిన చెట్ల ఆకులను కాల్చకుండా, కంపోస్టు గుంతలో వేసి మట్టితో కప్పాలి.

SCERT TELANGANA






## ఇవి చేయండి



### విషయావగాహన

1. రంపపుటంచుతో ఉన్న కొన్ని ఆకుల పేర్లు రాయండి.

2. తామర, మందార ఆకుల మధ్య గల పోలికలు, భేదాలు రాయండి.



3. ఆహారంగా ఉపయోగించే నాలుగు రకాల ఆకులకు ఉదాహరణలివ్వండి.

4. కింది పట్టికలో కొన్ని ఆకుల పేర్లు ఉన్నాయి. వాటిని గుర్తించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొ | త్తి | మీ | ర | వే | పా |
| చిం | తా | కు | గూ | తో | ల |
| పు | దీ | నా | గోం | ట | కూ |
| వే | ప | మెం | తి | కూ | ర |
| బ | చ్చ | లి | అ | ర | టి |
| మా | మి | డి | తు | ల | సి |

- వీటిలో వేటిని వాసన ద్వారా గుర్తించవచ్చు?
- అలంకరణకోసం వేటిని వాడతారు?

5. మీకు తెలిసిన కొన్ని ఆకుల పేర్లు రాసి, అవి ఎందుకు ఉపయోగపడతాయో రాయండి.


6. రాలిన ఆకులను ఏం చేయాలి?


SCERT TELANGANA



### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. మీకు నచ్చిన రెండు ఆకుల బొమ్మలు గీసి, వాటి పేర్లు రాయండి.
2. కింద ఇచ్చిన బొమ్మలు గీయండి. రంగులు వేయండి.







### సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మీ స్నేహితుల ఇళ్లల్లో గత రెండు రోజులుగా ఏయే ఆకులను ఆహారపదార్థాలుగా వండారో వివరాలు సేకరించండి. పట్టికలో నమోదు చేయండి.

| క్ర.సం. | స్నేహితుని పేరు | ఆకు కూరపేరు | వండిన పదార్థం |
|---|---|---|---|
| | | | |

- ఎంతమంది ఇళ్ళల్లో ఆకుకూరలను వండారు?
- ఎక్కువమంది ఇళ్లల్లో ఏ ఆకుకూరలతో ఆహార పదార్థాలు వండారు?

2. ఆకులతో వివిధ ఆకారాలు తయారుచేయండి. చార్టుమీద అతికించండి. తరగతిలో ప్రదర్శించండి.
3. కొన్ని ఆకులను సేకరించి, నోటుపుస్తకంలో వారంరోజులు ఉంచండి. చార్టుమీద అతికించి తరగతిగదిలో ప్రదర్శించండి.

SCERT TELANGANA







## చేసి చూడండి - ఏం జరిగిందో చెప్పండి.

1. మందారపు ఆకులను నూరి ఎడమ చేతికి, గోరింటాకును నూరి కుడిచేతికి పెట్టుకోండి. రెండు గంటల తర్వాత చూడండి. ఏం జరిగిందో చెప్పండి.

2. ఏదైనా ఒక ఆకును పదిహేను రోజులు పాతనోటు పుస్తకంలో ఉంచండి. ఎలాంటి మార్పులు కనిపించాయో రాయండి.

3. పరిసరాలలో లభించే ఆకులను వేడినీళ్లలో వేయండి. కొద్దిసేపటి తర్వాత తీసి చూడండి. ఎలాంటి మార్పులు గమనించారు?



## ప్రశంస

1. మీ తరగతిలో ఆకులతో ఎవరు బాగా బొమ్మలు తయారుచేశారు? ఏయే బొమ్మలు తయారు చేశారు? అవి బాగున్నాయని మీకు ఎందుకు అనిపించింది?

2. మీ ఇంట్లో / బడిలో ఆకులు రాలినప్పుడు మీరు ఏం చేస్తారు?



## ప్రశ్నించడం

1. నీరజ వాళ్లింటికి హరిణి వచ్చింది. వాళ్లింట్లో రకరకాల మొక్కల ఆకులను చూసింది. కొన్ని ఆకులను చూసి ఆశ్చర్యపోయింది. వాటి గురించి నీరజను అడిగింది. హరిణి ఏ ఏ ప్రశ్నలు అడిగి ఉంటుంది. ఆ ప్రశ్నలు రాయండి. నీరజ ఏం జవాబులు చెప్పి ఉంటుంది?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | ఆకులను వర్గీకరించగలను. (రకాన్ని బట్టి వేరు చేయగలను) | ఔను / కాదు |
| 2. | ఆకుల ఉపయోగాలు వివరించగలను. | ఔను / కాదు |
| 3. | రకరకాల ఆకుల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |
| 4. | ఆకులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 5. | ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి మంచిది. రోజూ ఆకుకూరలు తింటాను. | ఔను / కాదు |
| 6. | ఆకులను గురించి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA



# 7. మనం ఏమేమి తింటాం!





రవి రెండు రోజులుగా బడికి రాలేదు. ఆ రోజే బడికి వచ్చాడు. మధ్యాహ్న భోజన సమయంలో రవి దగ్గరకు రాము, మేరి, రోజా వచ్చారు.

**రోజా** : రవీ! రెండు రోజులనుంచి బడికి ఎందుకు రాలేదు?

**రవి** : మా మామయ్య పెళ్లికి నల్గొండకు వెళ్లాం. అందుకే రాలేదు.



**మేరి** : మీ మామయ్య పెళ్లికి వెళ్ళావా! పెళ్లి బాగా జరిగిందా?

**రవి** : ఓ! చాలా బాగా జరిగింది. పెళ్లిలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి రకరకాల వంటలు చేశారు.

**రాము** : పెళ్లిలో ఏమేమి తిన్నావు?

**రవి** : చాలా రకాల వంటలు తిన్నాను.





రవి పెళ్లిలో ఏమేమి తిని ఉంటాడో కింది పట్టికలో రాయండి.

| ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| | | | |

పెళ్ళిళ్లలో తినేవన్నీ రోజూ మనం ఇంట్లో తింటామా? తినమా? ఎందువల్ల?





SCERT TELANGANA



మీరు మీ ఇంట్లో రోజూ ఏమి తింటారో కిందిపట్టికలో రాయండి.

| ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం | రాత్రి |
| --- | --- | --- | --- |
| | | | |

మీరు ఏమేమి తింటారో రాశారు కదా!

మరి మీ స్నేహితులు ఎప్పుడెప్పుడు ఏమేమి తింటారో తెలుసుకొని కింది పట్టికలో రాయండి.

| స్నేహితుల పేర్లు | ఉదయం | మధ్యాహ్నం | రాత్రి |
| --- | --- | --- | --- |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఎక్కువమంది ప్రతిరోజు ఉదయం తిన్నవి ఏమిటి? అట్లాగే మధ్యాహ్నం, రాత్రి ఏమేమి తిన్నారు?

## మనం ఆహారం ఎందుకు తినాలో తెలుసా?

రవి ఆలస్యంగా నిద్రలేచాడు. గబగబా స్నానంచేసి బడికి వెళ్ళాడు. ఆలస్యం అవుతుందని ఏమీ తినకుండా వెళ్ళాడు. బడిలో రవికి ఏమనిపించి ఉంటుందో చెప్పండి.

> మీరెప్పుడైనా ఏమీ తినకుండా బడికి వెళ్ళారా! అప్పుడు మీకేమనిపించింది?

మనం ఎందుకోసం తినాలో తెలుసా? మనం ప్రతిరోజు అనేక పనులు చేస్తూంటాం. నడవడం, ఆడుకోడం, పరుగెత్తడం, నీళ్ళు తేవడం లాంటి అనేక పనులు చేస్తాం. ఈ పనులన్నీ చేయడానికి మనకు శక్తి కావాలి. ఇందుకోసం మనకు ఆహారం అవసరం.



## మనం తినే ఆహారం ఎక్కడి నుంచి వస్తుంది?

మనం తినే ఆహారం ఎక్కడి నుంచి వస్తుందో తెలుసా? మనం ఆహారంగా తినే కూరగాయలు, పండ్లు, దుంపలు వంటివి మొక్కలనుంచి వస్తాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటివి జంతువులనుంచి వస్తాయి.

పక్కపేజీలో చిత్రాలు ఉన్నాయి చూడండి. అవి ఏమిటో చెప్పండి. జంతువులనుంచి వచ్చేవాటికి '◯' చుట్టండి. మొక్కలనుంచి లభించేవాటికి '✓' పెట్టండి.





SCERT TELANGANA



## మొక్కలనుంచి లభించేవి ఏవి? జంతువులనుంచి లభించేవి ఏవి?

















SCERT TELANGANA







రవికి వాళ్ల అమ్మ అన్నం పెట్టింది. కోడిగుడ్డు కూర వేసింది. రవి వాళ్ల అమ్మను కోడిగుడ్డుకూర ఎలా చేస్తారని అడిగాడు. కోడిగుడ్డుకూరలో కోడిగుడ్లు, పచ్చిమిరపకాయలు, నూనె, పసుపు, ఉల్లిపాయలు, టమాటా మొదలయినవి వేసి చేస్తారని చెప్పింది. వీటిలో కోడిగుడ్డు కోడి నుంచి వస్తుంది. అట్లాగే పచ్చిమిరపకాయలు, పసుపు, ఉల్లిపాయలు, టమాటాలు మొదలయినవి మొక్కలనుంచి లభిస్తాయి. కింద కొన్ని ఆహారపదార్థాల పేర్లు ఉన్నాయి. అవి వేటినుంచి వచ్చేవాటితో తయారుచేస్తారో కిందిపట్టికలో '✓' పెట్టండి.


| ఆహారపదార్థం | జంతువులనుంచి | మొక్కలనుంచి | రెండింటినుంచి |
|---|---|---|---|
| అన్నం | | ✓ | |
| చికెన్ బిర్యాని | | | ✓ |
| పప్పు | | | |
| సాంబారు | | | |
| ఆమ్లెట్ | | | |
| కాకరకాయ కూర | | | |
| ఆలుగడ్డ కూర | | | |
| నెయ్యి | | | |
| కేకు | | | |
| బ్రెడ్ | | | |
| పెరుగు | | | |
| పాలు | | | |
| పెరుగు పచ్చడి | | | |
| ఆవకాయ/పచ్చడి/తొక్కు | | | |
| చేపల పులుసు | | | |
| కోడికూర | | | |

SCERT TELANGANA





## మనమెందుకు ఆహారాన్ని వండి తింటాం?



ఆహారం ఎక్కడినుంచి వస్తుందో తెలుసుకున్నారు కదా! వండి తినే ఆహారం ఏదో, వండకుండా తినే ఆహారం ఏదో తెలుసుకుందాం.

మేరీ సాయంత్రం బడినుంచి ఇంటికి వచ్చింది. మేరీతో పాటు ఆమె స్నేహితులు రోజా, రవి, రాము కూడా వచ్చారు. తినడానికి ఏమైనా ఉన్నాయా అని వాళ్ల అమ్మను మేరీ అడిగింది. అల్మారాలో ఉన్నాయి, వెళ్ళి మీకు నచ్చినవి తీసుకొని తినండి అని చెప్పింది. అల్మారాలో మేరీ ఏమేమి చూసి ఉంటుంది? ఏమేమి తిని ఉంటుందో ఊహించండి. కింది పట్టికలో రాయండి.

| చూసినవి | తిన్నవి | ఇష్టమైనవి |
|---|---|---|
| | | |

మనం రోజూ అన్నం, పప్పు, కూర, శనగపప్పు, పాలు, వేరుశనగ ఇలా రకరకాల ఆహార పదార్థాలు తింటూంటాం. వాటిలో వండి తినేవి, వండకుండా తినేవి ఉంటాయి కదా!



మీరు తినే వాటిలో వండి తినేవి, వండకుండా తినేవి ఏవో కింది పట్టికలో రాయండి.

| వండి తినేవి | వండకుండా తినేవి | వండి లేదా వండకుండా తినేవి |
|---|---|---|
| | | |

SCERT TELANGANA





కొన్ని ఆహారపదార్థాలను వండి తింటాం. మరికొన్నింటిని వండకుండా తినవచ్చు. ఇలా కొన్ని ఆహార పదార్థాలను వండిన తరువాతే ఎందుకు తినాలో తెలుసా? ఆలోచించండి.

వండడంవల్ల ఆహారం రుచిగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. వండకుండా తింటే కొన్ని జీర్ణం కావు. ఆహారపదార్థాలను ఉడికించి తినాలి. కాని ఎక్కువగా ఉడికించకూడదు. ఎక్కువగా ఉడికించడం వల్ల అందులోని పోషకపదార్థాలు నశించిపోతాయి.



## వేటిలో వండుతారు?

అన్నం వండాలన్నా, పప్పు, కూర ఇలా ఏవి చేయాలన్నా వంటపాత్రలు కావాలి. ఆహారం వండడానికి మీ ఇంట్లో ఏయే వంట పాత్రలు ఉన్నాయి?

కింది చిత్రం చూడండి. ఈ చిత్రంలో రకరకాల వంటపాత్రలు దాగి ఉన్నాయి. చిత్రంలో చుక్క ఉన్న భాగాన్ని మీకు ఇష్టమైన రంగుతో నింపండి. రంగు నింపిన తరువాత ఏమేమి పాత్రలు కనిపించాయో చెప్పండి.



ఏయే వంటపాత్రలు కనిపించాయి? వాటి పేర్లు చెప్పండి. వాటితో ఏమేమి చేస్తారు?



SCERT TELANGANA



ఇలాంటి వంటపాత్రలే మీ ఇంట్లో కూడా చాలా ఉంటాయి. వాటి పేర్లు కింది పట్టికలో రాయండి.

| వంటపాత్ర పేరు | దేనికి ఉపయోగిస్తారు. |
|---|---|
| | |




కింది చిత్రాలలో వంటపాత్రలను గుర్తించండి. వీటిని ఉపయోగించి ఏమేమి వండుతారు? వాటి గురించి తెలుసుకొని చెప్పండి.










SCERT TELANGANA







## అన్నీ ఒకేలా వండుతారా?

నిఖిల్ వంట ఇంట్లోకి వెళ్లాడు. నాన్న వంకాయ ముక్కలు తరుగుతున్నాడు. తరిగిన ముక్కలను నీళ్లున్న గిన్నెలో వేస్తున్నాడు. 'వంకాయ ముక్కలతో ఏం వండుతున్నావు? నాన్నా!' అని నిఖిల్ అడిగాడు. వంకాయ కూర చేస్తానని నాన్న చెప్పాడు. నిఖిల్ కూడా టమాటాలు, పచ్చిమిరప కాయలు తీసి ఇచ్చాడు. వాటిని కడగమని వాళ్ల నాన్న చెప్పాడు. నిఖిల్ కడిగి తెచ్చాడు. టమాటాలు, మిరపకాయలు, కొత్తిమీర అన్నింటినీ చిన్న చిన్న ముక్కలుగా తరిగాడు. ఆ తర్వాత వంకాయ కూర వండాడు. నిఖిల్ వాళ్ళ నాన్న వంకాయ కూర ఎలా వండాడో ఆలోచించండి.

వంకాయ కూరను ఎవరెవరి ఇండ్లలో ఎలా వండుతారు? తెలుసుకొని చెప్పండి.

అన్ని ఆహార పదార్థాలను ఒకేలాగ వండరు. రకరకాల ఆహార పదార్థాలు వండే విధానం వేరువేరుగా ఉంటుంది. కింది ఆహార పదార్థాలను చూడండి. వీటిని ఎలా వండుతారో తెలుసుకొని చెప్పండి.











అన్నం, పప్పు వంటి ఆహార పదార్థాలను ఉడకబెడతారు. బజ్జీలు, సమోసాలు మొదలయిన వాటిని నూనెలో వేయిస్తారు. మొక్కజొన్న కంకులు, రొట్టెలు, మాంసం మొదలయిన వాటిని నిప్పులమీద కాలుస్తారు. ఇడ్లీలను ఆవిరి మీద ఉడికిస్తారు. మామిడికాయ, పెరుగుపచ్చడి వంటివాటిని వేడిచేయకుండానే కలిపి తయారు చేస్తారు. ఇలా రకరకాల ఆహార పదార్థాలను వివిధ పద్ధతుల్లో వండుతారు. మీ ఇంట్లో వేటిని ఎలా వండుతారో తెలుసుకొని చెప్పండి.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

## మీకు తెలుసా?

- ఆకుకూరలు, కూరగాయలను బాగా కడిగిన తర్వాతే ముక్కలుగా కోసి వండుకోవాలి.
- ఆకుకూరలను, కూరగాయలను ముక్కలుగా కోసిన తరవాత కడిగితే వాటిలోని పోషక పదార్థాలన్నీ నశిస్తాయి.
- అన్నం వండే ముందు బియ్యాన్ని ఎక్కువగా కడగకూడదు.
- అన్నం వండేటపుడు గంజి వార్చకుండా వండాలి. వార్చితే దాంట్లోని పోషక విలువలు తగ్గుతాయి.
- ప్రతి రోజూ తినే ఆహారంలో పప్పు, ఆకుకూరలు ఉండేటట్లు చూసుకోవాలి.
- కూరగాయలు ఎక్కువగా ఉడికించకూడదు.
- క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, దోసకాయ, ఉల్లిపాయ, కొత్తిమీర, పుదీనాలను వండకుండ తినవచ్చు.

## కీలక పదాలు


1. ఆహారం
2. వండి తినేవి
3. వండకుండా తినేవి
4. జీర్ణం
5. వంటపాత్రలు
6. పోషకపదార్థాలు

## మనం నేర్చుకున్నవి

- ఆహారంవల్ల మనకు శక్తి లభిస్తుంది.
- మొక్కలనుండి, జంతువులనుండి మనకు ఆహారం లభిస్తుంది.
- కొన్ని ఆహారపదార్థాలను వండి, మరికొన్నింటిని వండకుండా తింటాం.
- వండడం వల్ల ఆహారం రుచిగా ఉంటుంది. తొందరగా జీర్ణమవుతుంది.
- ఒకే ఆహారపదార్థాన్ని అందరూ ఒకే విధంగా వండరు.
- వంటకు కుక్కర్, ఓవెన్ వంటివాటిని ఇప్పటి కాలంలో వాడుతున్నారు.
- అన్ని ఆహార పదార్థాలనూ ఒకేలా వండరు. ఉడకబెట్టడం, వేయించడం, కాల్చడం ఇలా రకరకాలుగా వండుతారు. ఆహారపదార్థాలను వండడానికి రకరకాల వంటపాత్రలు కావాలి.
- వండే ముందు కూరగాయలను, ఆకుకూరలను బాగా కడగాలి.

SCERT TELANGANA





## ఇవి చేయండి



### విషయావగాహన

1. ఆహారం తినకపోతే ఏమవుతుంది?

2. వండకుండా తినేవాటికి ఉదాహరణలివ్వండి.

3. కిందివాటిని వర్గీకరించి పట్టికలో రాయండి.

పూరీ, సపోటా, ఖర్జూరం, గుడ్డు, కోడిమాంసం, బెండకాయ, చేపలు, బాదంపప్పు, చెరుకు, వంకాయ, బత్తాయి, పాయసం, నిమ్మరసం, మామిడికాయ, కంద, బచ్చలి, పాలకూర, కొత్తిమీర, జీడిపప్పు, మిరపకాయలు, అరటికాయ, జామకాయ, పుచ్చకాయ, బంగాళదుంప, ఉల్లిపాయ, చిలగడదుంప.

| వండి తినేవి | వండకుండా తినేవి |
|---|---|
| | |

4. వండి, వండకుండా రెండు విధాలుగా తినేవి ఏవి?

5. బియ్యం, గోధుమలతో చేసే ఆహారపదార్థాల పేర్లు రాయండి.

6. మీ ఇంట్లో ఏయే వంటపాత్రలు ఉన్నాయి?



### బొమ్మలు గీసి రంగులు వేయండి.

1. మీ ఇంట్లో అన్నం దేంట్లో వండుతారు. అట్లాగే కూరలు, బజ్జీలు దేంట్లో చేస్తారు? వాటి బొమ్మలు గీయండి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



2. మీ కిష్టమైన పండ్ల బొమ్మలు గీసి రంగులు వేయండి.

## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రులలో ముగ్గురిని అడిగి నిన్నటి రోజున ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఏమి తిన్నారో వివరాలు సేకరించండి. పట్టికలో నమోదు చేయండి.

| క్ర.సం. | మిత్రుని పేరు | ఉదయం తిన్నవి | మధ్యాహ్నం తిన్నవి | రాత్రి తిన్నవి |
|---|---|---|---|---|
| | | | | |

- అందరూ తిన్న ఆహార పదార్థమేది?
- రాత్రి ఎక్కువమంది తిన్న ఆహార పదార్థమేది?
- ఉదయం తిననివాళ్ళెందరు?

2. మీ ఇంట్లో అన్నం / పప్పు / కూర ... ఇలా ఏదైనా ఒక ఆహారపదార్థాన్ని ఎలా వండుతారో పరిశీలించండి. దేని తరువాత ఏం చేశారో చార్టుమీద రాసి తరగతి గదిలో ప్రదర్శించండి.



## ప్రశ్నించడం

1. మేరి రజనీవాళ్ల ఇంటికి వెళ్లింది. వాళ్లమ్మ వంట చేయడం చూసింది. రజనీవాళ్ల అమ్మ చేస్తున్న వంటను గురించి మేరీ రకరకాల ప్రశ్నలు అడిగింది. ఆమె ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు? రజనీవాళ్ల అమ్మ కూరగాయలను గురించి రకరకాల సూచనలు ఇచ్చింది. ఆమె ఏమి సూచనలు ఇచ్చి ఉండవచ్చు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | ఆహారాన్ని ఎందుకు తినాలో వివరించగలను. | ఔను / కాదు |
| 2. | ఆహారాన్ని వండి తినేవి, వండకుండా తినే పదార్థాలుగా వర్గీకరించగలను. | ఔను / కాదు |
| 3. | వివిధ వంటపాత్రల, కూరగాయల చిత్రాలను గీయగలను. | ఔను / కాదు |
| 4. | వంటచేసే క్రమాన్ని వివరించగలను. | ఔను / కాదు |
| 5. | పోషక పదార్థాలు నశించకుండా ఆహారాన్ని ఎలా వండాలో చెప్పగలను. | ఔను / కాదు |
| 6. | ఆహారపదార్థాలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |






SCERT TELANGANA

# 8. ఆహారపు అలవాట్లు



దసరా సెలవులలో బడి పిల్లలందరూ విహారయాత్రకు హైద్రాబాద్ వెళ్ళారు. అక్కడ వేరు వేరు ప్రాంతాలనుంచి వచ్చిన పిల్లలందరూ కలిశారు. వారందరికీ స్నేహం కుదిరింది. జూపార్కులో అనేక రకాల జంతువులను చూసారు. మధ్యాహ్నం కాగానే పిల్లలందరూ ఒక చోటికి చేరారు. ఇంటిదగ్గరనుంచి తెచ్చుకున్న ఆహార పదార్థాలు తింటున్నారు. వాళ్లేం తింటున్నారో చూద్దామా!




ఎవరెవరు ఏమేమి తింటున్నారో తెలుసుకున్నారు కదా!
మరి మీ ప్రాంతంలో ఏయే ఆహార పదార్థాలు తింటారు?

SCERT TELANGANA





మన రాష్ట్రంలో కొండప్రాంతాల్లోను, అటవీప్రాంతాల్లోను నివసించేవాళ్లు అడవిలో దొరికే రకరకాల దుంపలు, తునికిపండ్లు, ఉసిరి, జామపండ్లు, అల్లనేరేడుపండ్లు, ఉడుగుపండ్లు మొదలైనవాటిని తింటారు. అక్కడ పండే పంటలు, లభించే ఆహారపదార్థాల ఆధారంగా వాళ్ల వాళ్ల ఆహారపు అలవాట్లు ఉంటాయి.

*రాజస్థాన్ రాష్ట్రంలో జొన్నలు ఎక్కువగా పండుతాయి. వాళ్లు జొన్నరొట్టెలు తింటారు. అట్లే ఢిల్లీ, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహారు మొదలయిన రాష్ట్రాలలో గోధుమలతో చేసిన రొట్టెలు, పూరీలు ఎక్కువగా తింటారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరి అన్నం తింటారు.*

ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆహారపు అలవాటు ఉంటుంది. అదే విధంగా వివిధ సందర్భాలలో వివిధ రకాల వంటలు వండుకుని తింటారు. పండుగలప్పుడు, పెళ్ళిళ్ళప్పుడు, పుట్టినరోజులప్పుడు, స్థానికంగా జరుపుకొనే జాతరల సమయంలో రకరకాల వంటలు చేసుకుంటారు.

ఎప్పుడెప్పుడు ఏ రకమైన వంటకాలు తింటారో రాయండి.

| **పండుగలు / ప్రత్యేక సందర్భాలు (పెళ్లిళ్లు, పుట్టినరోజు...)** | **వండే రకరకాల వంటకాలు** |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

మీ మిత్రులను అడిగి వాళ్లు ఏయే రకాల వంటకాలు చేసుకుంటారో రాయండి.



పిల్లలందరూ తినడం పూర్తయ్యాక జంతువులను చూడసాగారు.

**శరత్ :** సుజాతా! అదిగో ఆ పావురాలను చూడు. గింజలు తింటున్నాయి.

**సుజాత :** ఔను. పావురాలన్నీ ఒకచోట చేరి తింటున్నాయి!



SCERT TELANGANA







**రఘు** : అలీ! అదిగో ఏనుగు చూడు. ఏం తింటున్నదో!

**అలీ** : అమ్మో! ఏనుగు పెద్ద పెద్ద చెరుకు గడలను తొండంతో తీసి నోట్లో పెట్టుకొని చకచకా తింటోంది. ఇంకా మిగిలిన జంతువులను చూద్దాం పదండి.





మీకు తెలిసిన జంతువులు ఏయే ఆహారపదార్థాలను తింటాయో కింది పట్టికలో రాయండి.






| జంతువు / పక్షి పేరు | తినే ఆహారం |
|---|---|
| ఆవు | గడ్డి |





మన చుట్టూ అనేక రకాల జంతువులు, పక్షులు ఉన్నాయి. మనలాగే వాటికి కూడా ఆహారం అవసరం. జంతువులన్నీ ఒకే రకమైన ఆహారం తీసుకోవు. వాటికి రకరకాల ఆహారపు అలవాట్లు ఉంటాయి. జంతువులు, పక్షులు రకరకాల ఆహార పదార్థాలను తింటాయి. గింజలు, మొక్కలు, మాంసం, తేనె, పాలు... ఇలా రకరకాల ఆహారాన్ని తీసుకొంటాయి.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



సోనీవాళ్ల ఇంట్లో వాళ్ల అమ్మ, నాన్న, అన్నయ్య ఉంటారు. వాళ్లు ఎలా భోజనం చేస్తున్నారో చూడండి.



రంగయ్య వాళ్ల ఇంట్లో వాళ్ల అమ్మ నాన్నతో పాటు మామయ్య కూడా ఉంటాడు. వాళ్లు ఎలా భోజనం చేస్తున్నారో చూడండి?



పై రెండు చిత్రాలూ చూశారు కదా! సోని ఇంట్లో వాళ్లు ఎలా భోజనం చేస్తున్నారు?

రంగయ్యవాళ్ల ఇంట్లో ఎలా భోజనం చేస్తున్నారు?

ఏ రకంగా భోజనం చేయడం మంచిది? ఎందుకు?

కుటుంబ సభ్యులందరూ ఎప్పుడెప్పుడు కలిసి తింటారు? ఎందుకు కలిసి తినాలి?

SCERT TELANGANA







పండుగకు సోనీవాళ్ల ఇంటికి బంధువులు వచ్చారు. బంధువులందరికీ ఒకేసారి భోజనాలు ఏర్పాటు చేశారు. వీరికి సోనీవాళ్ల అన్నయ్య, నాన్న వడ్డించారు. ఈ చిత్రం చూడండి.



పై చిత్రంలోలాగ ఎప్పుడెప్పుడు ఎక్కువమంది కలిసి తింటారు?

ఎక్కువమంది కలిసి తినేటప్పుడు మీరైతే ఏ పనులు చేస్తారు?

సాధారణంగా పెళ్ళిళ్ళు, పుట్టిన రోజు వేడుకలు, పండుగల సమయంలో అందరూ కలిసి తింటారు. కలిసి తినడంవల్ల మనమంతా ఒక్కటే అనే భావన కలుగుతుంది. కుటుంబ సభ్యులందరూ ప్రతిరోజు ఆ రోజు జరిగిన విషయాల గురించి మాట్లాడుతూ కలిసి తినడం అనేది మంచి అలవాటు.



## అందరూ అన్నీ తినగలరా?

మహేశ్ బడినుంచి ఇంటికి వచ్చేటప్పుడు కాల్చిన మొక్కజొన్న కంకి ఒకటి కొని తెచ్చాడు. ఇంటికి రాగానే ఉయ్యాలలో ఉన్న తమ్మునికి మొక్కజొన్న కంకి తినిపించబోయాడు. చిన్న పిల్లలకు కంకి తినిపించకూడదు అంది అమ్మ. అయితే తాతయ్యకు ఇస్తానని పరుగెత్తుకుంటూ తాతయ్య దగ్గరకు వెళ్లాడు. కంకి తిను తాతయ్యా! అన్నాడు. తాతయ్య నాకొద్దు, నేను తినలేను అన్నాడు.

తమ్మునికి మొక్కజొన్న కంకి తినిపించొద్దని అమ్మ ఎందుకు చెప్పింది?

తాతయ్య కంకిని ఎందుకు తినలేనన్నాడు?

మీ ఇంట్లో మొక్కజొన్న కంకిని ఎవరెవరు తినగలరు?





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



చంటిపిల్లలు, ముసలివాళ్ళు ఇంకా వేటిని తినలేరు. ముసలివాళ్లు ఏమేమి తినగలరు? చంటి పిల్లలు ఏమేమి తినగలరు?

| | తినగలిగినవి | తినలేనివి |
|---|---|---|
| చంటిపిల్లలు | | |
| ముసలివాళ్లు | | |
| ఇతరులు | | |

చిన్నపిల్లలకు దంతాలు ఉండవు. నమిలి తినలేరు. కాబట్టి పాలు తాగిస్తారు. మెత్తటి ఆహారాన్ని పెడతారు. అలాగే దంతాలులేని ముసలివాళ్లు గట్టి వస్తువులు నమలలేరు. ఇలా వయస్సునుబట్టి కూడా ఆహారపు అలవాట్లలో తేడాలుంటాయి. మంచి ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో మంచి అలవాట్లు ఉండడం కూడా అంతే ముఖ్యం. తినేముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ఆహార పదార్థాలను క్రింద వేయరాదు, వృధా చేయరాదు. తిన్న తరవాత ఆ స్థలాన్ని శుభ్రం చేయాలి.

## కీలక పదాలు

1. కలిసి తినడం
2. ఆహార పదార్థాలు
3. ఆహారపు అలవాట్లు
4. కాళ్లూ చేతులూ కడుక్కోవడం

## మనం నేర్చుకున్నవి

- ఒక ప్రాంతంలో ఆహారపు అలవాట్లు అక్కడ పండే పంటలు, లభించే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటాయి.
- పండుగలు, పెళ్ళిళ్ల సమయంలో ప్రత్యేకమైన వంటలు వండుకుంటారు.
- జంతువులకు, పక్షులకు కూడా ఆహారం అవసరం. వీటికి రకరకాల ఆహారపు అలవాట్లు ఉంటాయి.
- ఇంట్లో వాళ్లందరూ కలిసి తినాలి. దీనివల్ల అందరూ అన్ని ఆహారపదార్థాలను తగినంతగా తినే అవకాశముంటుంది. కలిసి తింటే సంతోషంగా ఉంటుంది.
- వయస్సునుబట్టి ఆహారపు అలవాట్లు మారుతుంటాయి.
- తినడానికి ముందు కాళ్లు చేతులు సబ్బుతో కడుక్కోవాలి.





SCERT TELANGANA

## ఇవి చేయండి



### విషయావగాహన


1. మీ ప్రాంతంలో ఎక్కువమంది ఏయే ఆహారపదార్థాలు తింటారు?
2. గడ్డి తినే జంతువులు, గింజలు తినే జంతువులకు ఉదాహరణలివ్వండి.
3. ఆహారం చాలా విలువైనదికదా! దాన్ని వృథా కాకుండా చూడాలంటే మనమేంచేయాలి?
4. కుక్క ఆహారపు అలవాట్లకు, మేక ఆహారపు అలవాట్లకు మధ్య తేడాలేమిటి?
5. అందరూ కలిసి భోజనం చేయడం ఎందువల్ల మంచిది?
6. ఈ కింది ఆహారపు అలవాట్లు మీకు ఉంటే '✓' చేయండి.

- ఆహారం తినేముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కుంటాను. ☐
- తినేముందు, తరువాత కంచాన్ని శుభ్రంగా కడుగుతాను. ☐
- తినేటప్పుడు ఆహారపదార్థాలను నేలమీద పడనియ్యను. ☐
- ఆహారపదార్థాలు ఉండే పాత్రలమీద మూతలు ఉంచుతాను. ☐
- ఆహారపదార్థాలను వృథా చెయ్యను. ☐
- రోడ్లమీద, అపరిశుభ్రమయిన చోట్ల అమ్మే పదార్థాలను కొనను, తినను. ☐
- అందరితో కలిసి తింటాను. ☐



### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మను చూడండి. గీయండి. దాని గురించి రాయండి.




SCERT TELANGANA





## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రులు ఐదుగురిని అడిగి వాళ్ళ ఇంట్లో ఎప్పుడెప్పుడు కలిసి భోజనం చేస్తారో పట్టికలో '✓' చేయండి.

| క్ర.సం. | మిత్రుని పేరు | ఎప్పుడు కలిసి భోజనం చేస్తారు? | | |
|---|---|---|---|---|
| | | ఉదయం | మధ్యాహ్నం | రాత్రి |
| | | | | |

ఎవరెవరి ఇళ్లలో ఎక్కువసార్లు కలిసి తింటున్నారు? ఎప్పుడు కలిసి తింటారు?



## ప్రశంస

1. మీ తరగతిలో ఎవరెవరు ప్రతి రోజూ తినే ముందు కాళ్లూ చేతులూ కడుక్కుంటున్నారు? అట్లాగే కంచంలో ఏమీ మిగలకుండా, కింద పడకుండా ఎవరెవరు శుభ్రంగా తింటున్నారు? తిన్న తరవాత ఆ స్థలాన్ని శుభ్రంగా ఉంచుతున్నారా? మీరైతే ఏం చేస్తారు?



## ప్రశ్నించడం

1. గోపి మధ్యాహ్నం పాఠశాలలో చేతులు, కాళ్ళు కడుక్కోకుండానే భోజనం చేయడానికి కంచం తీసుకొని వచ్చాడు. గోపిమిత్రులు గోపిని చేతులూ, కాళ్లూ కడుక్కోమని చెప్పారు. గోపివాళ్ల మిత్రుల్ని ప్రశ్నలు అడిగాడు. ఆ ప్రశ్నలు ఏమై ఉంటాయి? అవి సరైనవేనా? మీరైతే గోపికి ఏమి చెప్తారు?



## నేనివి చేయగలను



1. ప్రాంతాలనుబట్టి ఆహారపు అలవాట్లు వేరుగా ఉంటాయని వివరించగలను. ఔను / కాదు
2. జంతువుల, పక్షుల ఆహారపు అలవాట్ల గురించి చెప్పగలను. ఔను/ కాదు
3. ఇంట్లోవాళ్లందరూ కలిసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగలను. ఔను / కాదు
4. తినే ఆహారపదార్థాల పట్టిక తయారుచేయగలను. ఔను / కాదు
5. మంచి ఆహారపు అలవాట్లను వివరించగలను, పాటించగలను. ఔను / కాదు
6. ఆహారపు అలవాట్లను గురించి ప్రశ్నించగలను. ఔను / కాదు





SCERT TELANGANA

# 9. మన గ్రామం



రంగాపురం గ్రామం చుట్టూ చిన్న, చిన్న కొండలు ఉన్నాయి. గ్రామానికి దగ్గరలో నది ప్రవహిస్తుంది. గ్రామానికి నదినీరే ఆధారం. గ్రామంలో ఇళ్లు పక్కపక్కనే ఉంటాయి. గ్రామంలో నీళ్ళట్యాంకు ఉంది. నీళ్ళను నల్లాల ద్వారా వదులుతారు. గ్రామంలో అనేక పనులు చేసేవాళ్లు ఉన్నారు. ఇపుడు రంగాపురం గ్రామచిత్రాన్ని పరిశీలిద్దామా!




పై చిత్రం ఒక గ్రామానికి (పల్లెటూరికి) సంబంధించినదని ఎందుకనవచ్చు?

పై చిత్రం ఆధారంగా గ్రామం అంటే ఏమిటో చెప్పండి?

పై చిత్రంలో ఉండేవాటి గురించి మాట్లాడండి?

SCERT TELANGANA









తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20



రంగాపురం గ్రామం ఎలా ఉన్నదో చిత్రంలో చూసారు కదా! రంగాపురం గ్రామంలో ఇంకా ఏమేమి ఉన్నాయో కింది చిత్రంలో చూడండి. చెప్పండి.




రంగాపురం గ్రామంలో ఏమేమి ఉన్నాయి?

మీ గ్రామంలో ఏమేమి ఉన్నాయి?



రంగాపురం గ్రామంలో వీధులు, రకరకాల ఇళ్ళు, బడి, గుడి, మసీదు, చర్చి, గ్రామ పంచాయితి, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, పశువైద్యశాల, పాఠశాల, పోస్టాఫీసు ఉన్నాయి కదా! వీటిని గురించి మీకు తెలుసా?



## గ్రామపంచాయితి కార్యాలయం లేదా గ్రామ సచివాలయం

ఇది రంగాపురం గ్రామపంచాయితి కార్యాలయం. గ్రామపంచాయితి వారు గ్రామానికి మంచినీటి సరఫరా చేయడం,వీధులు, కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాలు వేయడం లాంటివి చేస్తుంటారు.

మీ ఊరి పంచాయితీవారు ఏఏ పనులుచేస్తారు?

SCERT TELANGANA






## పోస్టాఫీసు




ఇది తంతి–తపాల కార్యాలయం. దీనిద్వారా ఉత్తరాలను, డబ్బులను చేరవేయడం, డబ్బు దాచుకోవడం, జీవితభీమా మొదలయిన పనులు చేస్తారు.

> మీ ఊరిలోని పోస్ట్‌బాక్స్ చూశారా? దానిలో ఏమేమి వేస్తుంటారు?
>
> పోస్ట్‌మాన్ ఏ ఏ పనులు చేస్తాడు? ఆయన పేరు ఏమిటి?

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. ఈ కేంద్రంలో వైద్యుడు, ఆరోగ్య కార్యకర్తలుంటారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు ఆరోగ్య విషయాలను గురించి తెలుపుతూంటారు. పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిన్నచిన్న రోగాలకు మందులు ఇస్తూంటారు.

> మీ గ్రామంలో పోలియో చుక్కలు ఎవరు వేస్తారు?
>
> మీ గ్రామంలో ఆరోగ్యకేంద్రం ఉందా? అది ఏ ఏ పనులు చేస్తుంది?

## పశువైద్యశాల




మనకు రోగాలు వచ్చినప్పుడు ఆసుపత్రికి ఎలా వెళతామో, అలాగే పశువులకు రోగాలు వచ్చినపుడు వాటిని పశువుల ఆసుపత్రికి తీసుకెళతారు.

> పశువులను ఎప్పుడెప్పుడు ఆసుపత్రికి తీసుకెళతారో అడిగి రాయండి.
>
> పశువైద్యశాల లేకపోతే ఏమవుతుంది?





## బ్యాంకు

రంగాపురం గ్రామంలో జనాభా ఎక్కువగా ఉండడం వల్ల గ్రామీణ బ్యాంకు కూడా ఉంది. ప్రజలు డబ్బును బ్యాంకులో దాచుకుంటారు. ప్రజల అవసరాలకు బ్యాంకులు అప్పులు కూడా ఇస్తాయి. వాటిని వాయిదాల రూపంలో తిరిగి చెల్లిస్తూ ఉంటారు.

> పెద్దవారిని అడిగి బ్యాంకులవల్ల ఇంకా ఏమేమి లాభాలు ఉన్నాయో తెలుసుకొని చెప్పండి.

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20


## పాఠశాల



రంగాపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నది. ఇక్కడ చదువు పూర్తిచేసినవారు పై చదువుల కొరకు పొరుగు గ్రామానికి వెళతారు.

> పాఠశాల లేకపోతే ఏమవుతుంది?
>
> మీ గ్రామంలో పై చదువులకు ఎక్కడికి వెళతారు?

## నీళ్ళట్యాంకు




నీళ్ళ ట్యాంకుల నుండి నీటిని నల్లాలకు వదులుతారు. నీళ్ళట్యాంకును వారానికి ఒకసారి కడుగుతారు. నీళ్ళలో క్లోరిన్‌ను కలిపి శుద్ధిచేసి నల్లాలకు వదులుతారు. నీటిని వృథా చెయ్యగూడదు. నల్లా నుంచి నీరు వృధాపోకుండా చూడాలి. నీరు వృథా అవుతున్నా, పైపుల్లో లీకేజీ ఉన్నా వెంటనే గ్రామ సర్పంచ్‌కు తెలియచెయ్యాలి.

> మీ గ్రామంలో నీటిని ఎక్కడినుంచి తెచ్చుకుంటారు?
>
> నీళ్ళట్యాంకు ఉపయోగమేమిటి?

## ప్రార్థనా మందిరాలు

కింది చిత్రం చూడండి. ఏమేమి ఉన్నాయి? వీటికి ఎవరెవరు వెళతారు? ఎప్పుడెప్పుడు వెళ్తారు?



ఇలాగే మీ గ్రామంలో ఏమేమి ఉన్నాయి? వాటికి ఎవరెవరు వెళతారు? ఎప్పుడెప్పుడు వెళతారు?





SCERT TELANGANA



## రంగాపురం గ్రామానికి రాకపోకలు

మనం ఏదైనా ఊరికి వెళ్లాలంటే ఎలా వెళతాం ? మరి రంగాపురం గ్రామానికి రాకపోకలు ఎలా ఉంటాయో తెలుసుకుందామా! రంగాపురం గ్రామ చిత్రంలో ఏయే వాహనాలు ఉన్నాయో చెప్పండి.



రంగాపురం గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సు వస్తుంది. దగ్గరి ప్రాంతాలకు ఆటోలో వెళతారు. ఊరిలో వ్యవసాయదారులు ఎడ్లబండిని పొలం పనులకు వాడుతూంటారు. పాఠశాల విద్యార్థులు పై చదువుల కొరకు పొరుగు గ్రామానికి బస్సులో వెళ్ళి వస్తూ ఉంటారు.

> మీ గ్రామానికి ఏయే వాహనాలు వస్తూంటాయి?
>
> మీ గ్రామంలో వాళ్లు ఏయే వాహనాలలో ప్రయాణంచేస్తారు?

రంగాపురం గ్రామంలో ఉన్న సామాజిక సంస్థలు, ప్రయాణ సాధనాలను గురించి తెలుసుకున్నారు కదా!





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మరి ఆ గ్రామంలోవాళ్లు ఏయే పనులు చేస్తారో తెలుసా? ఎక్కువ మంది వ్యవసాయం చేస్తారు. కొంతమంది కూలిపనులు చేస్తారు. ఇంకా గ్రామంలో రకరకాల పనులు చేసేవాళ్లున్నారు. కమ్మరి, కుమ్మరి మొదలయిన వృత్తులవాళ్లు కూడా ఉన్నారు. అలాగే గ్రామాలలో బాగా చదువుకొని ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా ఉన్నారు. మరికొంతమంది చిన్నచిన్న దుకాణాలు పెట్టుకొని వ్యాపారం చేస్తారు. బడి ఈడు పిల్లలందరూ ఆ ఊరి బడిలోనే చదువుకుంటారు. పెద్ద పిల్లలు పొరుగూరికి వెళ్లి పై చదువులు చదువుకుంటున్నారు. గ్రామంలోని ఆడవాళ్లు కూడా అందరూ చదువుకున్నవారే! వాళ్లుకూడా ఏదో ఒక పని చేసి డబ్బు సంపాదించుకొంటున్నారు.

**మీ గ్రామంలో ఏ ఏ పనులు చేసేవారున్నారు?**

రంగాపురం గ్రామంలో ఏమి ఉన్నాయో తెలుసుకున్నారు కదా! ఇలాంటి సౌకర్యాలు అన్ని గ్రామాలలో ఉండకపోవచ్చు. అన్ని సౌకర్యాలూ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది.

## కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | గ్రామం | 2. | గ్రామ పంచాయతీ | 3. | బ్యాంకు |
| 4. | పశువైద్యశాల | 5. | ప్రాథమిక ఆరోగ్య కేంద్రం | 6. | పోస్టాఫీసు |
| 7. | ఆరోగ్య కార్యకర్త | 8. | ప్రార్థనామందిరాలు | 9. | రవాణా సౌకర్యాలు |
| 10. | సామాజిక సంస్థలు | 11. | జీవితభీమా | 12. | పోలియో చుక్కలు |

## మనం నేర్చుకున్నవి

- సాధారణంగా గ్రామంలో గ్రామపంచాయతి, బ్యాంకు, పశువైద్యశాల, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోస్టాఫీసు, గుడి, మసీదు, చర్చి ఉంటాయి.
- గ్రామపంచాయతి మురికి కాలువలు శుభ్రం చేయించడం, వీధిదీపాలు వేయడం, చెత్తను తీసివేయడం, మంచినీటి సరఫరా చేయడం లాంటి పనులు చేస్తుంది.
- గ్రామంలో బ్యాంకు, పోస్టాఫీసు, బడి, ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, గ్రామ పంచాయతి వంటి సంస్థలు ఉండడంవల్ల ఎంతో మేలు జరుగుతుంది.
- గ్రామాలకు రవాణా మార్గాలు ఉంటాయి. వివిధ రకాల రవాణా సాధనాలు వచ్చి వెళుతుంటాయి.
- గ్రామంలో వివిధ రకాల పనులు చేసేవాళ్లు ఉంటారు.

SCERT TELANGANA





## ఇవి చేయండి




### విషయావగాహన

1. రంగాపురం గ్రామంలో ఏమేమి ఉన్నాయి?
2. మీ ఊర్లో / వాడలో ఉన్న ప్రార్థనామందిరాల పేర్లు రాయండి.
3. మీ గ్రామంలో బడి లేకుంటే ఏమౌతుంది?
4. గ్రామంలో బ్యాంకు ఉంటే కలిగే లాభాలు ఏమిటి?
5. బ్యాంకు, పోస్టాఫీసుల మధ్య పోలికలు భేదాలు రాయండి.



### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. పాఠశాల బొమ్మ గీయండి. రంగులు వేయండి.






### సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టుపని

2. రంగాపురం గ్రామంలో ఏమేమి ఉన్నాయో కిందిపట్టికలో రాయండి. వాటిలో మీ గ్రామంలో ఉన్న వాటికి '✓' పెట్టండి.

| | రంగాపురం గ్రామంలో ఉన్నవి | మీ గ్రామంలో ఉన్నవి |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |

SCERT TELANGANA



- రంగాపురం గ్రామంలో ఉన్నవాటిలో, ఏవి మీ ఊరిలో ఉన్నాయి?
- రంగాపురం గ్రామంలో ఉండి మీ ఊరిలో లేనివి ఏవి?
- రంగాపురం గ్రామంలో లేకుండా మీ ఊరిలో ఉన్నవి ఏవి?

3. మీ గ్రామంలోని సామాజిక సంస్థల పేర్లు, అవి చేసే పనులను తెలుసుకొని చెప్పండి, రాయండి.

| క్ర.సం. | సామాజిక సంస్థలు | అవి చేసే పనులు |
|---|---|---|
| | | |



## ప్రశంస

1. గ్రామంలో బడి, బ్యాంకు, పోస్టాఫీసు, వైద్యశాల మొదలయినవి ఉంటే ఏయే లాభాలు ఉన్నాయో తెలుసుకున్నారు కదా! వాటి సేవల గురించి నీవు ఏమనుకుంటున్నావు?



## ప్రశ్నించడం

1. చిన్నయ్య రంగాపురానికి వెళ్లాడు. రంగాపురం గురించి తెలుసుకోవాలనుకున్నాడు. ఇందుకు బడికి వెళ్లి ఉపాధ్యాయులను కలిశాడు. ఊరిని గురించి అడిగాడు. చిన్నయ్య ఏమేమి ప్రశ్నలు అడిగాడు. ఉపాధ్యాయులు ఏమేమి జవాబులు చెప్పి ఉంటారు.





## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | గ్రామం అంటే వివరించగలను. | ఔను / కాదు |
| 2. | గ్రామంలోని సామాజిక సంస్థలు, అవి చేసే పనులు గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 3. | గ్రామంలోని సంస్థల ఉపయోగాలు తెలుసుకొన్నాను. వాటిని ఉపయోగించుకోగలను. | ఔను / కాదు |
| 4. | పాఠశాల బొమ్మ గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. | గ్రామం గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA





# 10. రకరకాల ఇళ్లు



మనందరికీ ఉండడానికి ఇళ్లు అవసరం. ఎండ, వాన, చలి, దుమ్ము, ధూళి మొదలయిన వాటినుంచి రక్షణ పొందడానికి ఇళ్లలో నివాసం ఉంటాం. మనలాగే పక్షులు, జంతువులు కూడా నివాసాలను ఏర్పాటుచేసుకుంటాయి. అయితే మనం నివసించే ఇళ్లన్నీ ఒకేలా ఉంటాయా? ఒకరోజు సాయంత్రం సంతోష్, సరళ వాళ్ళ అమ్మా నాన్నలతో కలిసి పొలం నుండి ఇంటికి వస్తున్నారు. సరళ, సంతోష్ దారిపక్కనే ఉన్న కొండ ఎక్కారు. కొండపైనుంచి గ్రామంలోని ఇళ్లను చూశారు. అవి ఎలా కనిపించాయో, ఏయే రకాల ఇళ్లు ఉన్నాయో చూద్దామా!





ఇళ్లన్నీ ఒకే రకంగా ఉన్నాయా? ఏ యే రకాల ఇళ్లు ఉన్నాయి?

గ్రామంలోని ఇళ్లన్నీ పక్కపక్కనే ఉన్నాయా? లేక దూరదూరంగా ఉన్నాయా?

సరళ గ్రామంలోని ఇళ్లు ఎలా ఉన్నాయో తెలిసింది కదా! గ్రామంలో రకరకాల ఇళ్లు పక్క పక్కనే ఉండడం చూశారు కదా! మరి మీ ఊళ్లో కూడా ఇళ్లు ఇలాగే ఉన్నాయా? మీ ఊళ్లో ఏ ఏ రకాల ఇళ్లు ఉన్నాయో రాయండి. గ్రామంలో ఇళ్లన్నీ పక్కపక్కనే ఉండడంవల్ల కలిగే లాభం ఏమిటి?






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## తాత్కాలిక నివాసాలు

సంతోష్ బడికి వచ్చాడు. సంతోష్ దిగులుగా ఉండడం జోసెఫ్ చూశాడు. 'ఎందుకు అలా ఉన్నావు?' అని జోసెఫ్ అడిగాడు. 'రాత్రి గాలివాన వచ్చింది కదా! మా గుడిసెలన్నీ పడిపోయాయి' అని సంతోష్ చెప్పాడు. 'అయితే ఇప్పుడు మీరు ఎక్కడ ఉంటున్నారు?' అని జోసెఫ్ అడిగాడు. 'మాకోసం ఊరి బయట డేరాలు వేశారు' అని సంతోష్ చెప్పాడు. మీరెప్పుడైనా డేరాలు చూశారా? వాటిని ఎప్పుడు చూశారు? ఎందుకోసం వేసి ఉంటారు? ఆలోచించండి.



ఊరూరా సంచారంచేసేవాళ్లు, సర్కస్‌వాళ్లు తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకుంటారు. వరదలు, తుఫాన్‌లు, సునామీలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటివి చోటుచేసుకున్నప్పుడు ఇళ్లు కోల్పోయినవాళ్లకు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేస్తారు.

సంతోష్ వాళ్ల మామయ్య పెళ్లికి పట్టణానికి వెళ్లాడు. రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద పైపులను చూశాడు. వెళ్లేదారిలో అందులో కొందరు నివాసం ఉంటున్నారు. అది చూసి సంతోష్‌కు ఆశ్చర్యం కలిగింది. ఇలా పైపుల్లో కూడా నివాసం ఉంటారా? అనుకున్నాడు. 'పైపుల్లో ఎందుకు నివసిస్తున్నారు?' అని వాళ్ల మామయ్యను అడిగాడు. వాళ్ల మామయ్య ఏం చెప్పి ఉంటాడో ఆలోచించండి.







SCERT TELANGANA




దేరాల్లో, పైపుల్లో నివాసం ఉండేవారికి ఏయే సౌకర్యాలు ఉండవో రాయండి.

దేరాలు, పైపులు వంటి తాత్కాలిక నివాసాల్లో ఉండేవారికి ఏయే ఇబ్బందులు ఉంటాయి?

కరువు వచ్చినప్పుడు, ఊళ్లో పనులు లేకపోయినపుడు కొంతమంది ఉపాధికోసం పట్టణాలకు వలసపోతుంటారు. ఇలా పట్టణాలకు వెళ్లినవారికి ఉండడానికి ఇళ్లు ఉండవు. వీళ్లు కొంతమంది దారి పక్కన ఖాళీగా కనిపించే పైపుల్లోగాని, ఖాళీస్థలాల్లో దేరాలు వేసుకుని లేదా గుడిసెలు వేసుకుని గాని తాత్కాలికంగా నివాసం ఉంటారు.



సంతోష్ పట్టణంలో పెద్ద భవనాన్ని చూశాడు? 'అమ్మో! ఎంత ఎత్తుగా ఉందో! దీంట్లో ఎవరుంటారు? అని మామయ్యను అడిగాడు. పట్టణాల్లో స్థలం తక్కువగా ఉంటుంది. కాబట్టి ఉన్న స్థలంలోనే ఎక్కువ కుటుంబాలు నివాసం ఉండడానికి వీలుగా ఇలాంటి పెద్దపెద్ద భవనాలు కడతారు. వీటిని అపార్ట్‌మెంట్లు అంటారని మామయ్య సంతోష్‌కు చెప్పాడు.




ఇలాంటివి మీరెప్పుడైనా చూశారా?

అపార్ట్‌మెంట్లు నగరాల్లో ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా ఒక కుటుంబం ఒక ఇంట్లో ఉంటుంది. అపార్టుమెంట్లో అనేక కుటుంబాలు ఉంటాయి. ఇందుకనుగుణంగా అపార్టుమెంట్లు కడతారు. అపార్టుమెంట్లో ఒక కుటుంబం నివాసం ఉండే భాగాన్ని ఫ్లాట్ అంటారు.

ఒక అపార్ట్‌మెంట్లో సుమారు 10 నుంచి 30 కుటుంబాల వరకు నివాసం ఉండడానికి ఫ్లాట్లు ఉంటాయి. పెద్ద నగరాల్లో 100 వరకు ఫ్లాట్లు ఉన్న అపార్ట్‌మెంట్లు కూడా ఉన్నాయి.




తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20



డేరాలు, పైపులు, అపార్ట్‌మెంట్ల గురించి తెలుసుకున్నారు కదా! ఈ కింది చిత్రాలు చూడండి. వీటిలో మీ ఇల్లు ఏ రకమైనదో చెప్పండి.





మరి మీ మిత్రులు ఉండే ఇళ్లు ఎలాంటివో తెలుసా మీకు? మీ మిత్రులను అడగండి. ఎలాంటి ఇళ్లల్లో నివసిస్తున్నారో కింది పట్టికలో రాయండి.

| మిత్రుని పేరు | ఇల్లు రకం |
|---|---|
| 1 | |
| 2 | |
| 3 | |
| 4 | |
| 5 | |

మీలాగే మీ మిత్రులు కూడా పట్టిక తయారు చేశారు కదా! వాళ్లను అడిగి మీ తరగతిలో ఎంతమంది ఏ రకమైన ఇళ్లలో నివసిస్తున్నారో తెలుసుకోండి. ఎక్కువమంది ఏ రకమైన ఇళ్లలో నివసిస్తున్నారో చెప్పండి.

**మీకు తెలుసా?**



ఇది కలపతో కట్టిన ఇల్లు. భూకంపాలు వచ్చే ప్రాంతాల్లో ఉంటాయి.



ఇది పడవ ఇల్లు. కాశ్మీర్, కేరళ రాష్ట్రాల్లో ఇలాంటి ఇళ్లు ఉన్నాయి.



ఇది ‘ఇగ్లూ’. మంచు ప్రాంతాల్లో ఉంటుంది. దీన్ని మంచుతో కట్టు కుంటారు.

SCERT TELANGANA







## ఇండ్ల పైకప్పులు

ఇండ్ల గురించి తెలుసుకున్నారు కదా!

ఇంటి పైకప్పు అంటే మీకు తెలుసా! ఇంటికి పైన ఉండే భాగాన్ని ఇంటి పైకప్పు అంటారు. కొన్ని ఇండ్ల పైకప్పు చిత్రాలు కింద ఉన్నాయి చూడండి.



అన్ని ఇండ్ల పైకప్పులూ ఒకేలా ఉన్నాయా? కొన్ని ఏటవాలుగా ఉన్నాయి కదా! మరికొన్ని ఇళ్ల పైకప్పులు బల్లలాగా చదునుగా ఉంటాయి. మరి మీ గ్రామం / వాడలోని ఇళ్ల పైకప్పులు ఎక్కువగా ఎలా ఉన్నాయో చెప్పండి.



## చేసి చూడండి

ఇళ్ల పైకప్పులు ఎందుకు ఏటవాలుగా ఉంటాయో తెలుసా?


మూడు రేకులు లేదా పలకలు లేదా లావుపాటి గట్టి అట్టను తీసుకోవాలి. ఒకదాన్ని నేలపైన ఉంచండి. రెండవ దాన్ని ఒక ఇటుకకు ఆనించి ఉంచండి. మూడో దాన్ని రెండు ఇటుకలపై ఆనించి ఉంచండి. ఇలా ఉంచినప్పుడు ఏది ఎక్కువ ఏటవాలుగా ఉంటుంది?



నేలపై ఉంచిన రేకు



ఒక ఇటుకకు ఆనించి ఉంచడం ఉంచిన రేకు.



రెండు ఇటుకలకు ఆనించి ఉంచిన రేకు.

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

ఇప్పుడు గ్లాసులో నీరు తీసుకోండి. మొదటిదానిపైన పోయండి. తర్వాత రెండోదానిపైన పోయండి. ఆ తర్వాత మూడోదానిపైన పోయండి. దేనిపైన పోసిన నీరు ఎక్కువ తొందరగా కిందికి పోయింది?

### ఎందుకో చెప్పండి.

పై కప్పులు ఏటవాలుగా ఉండడంవల్ల నీరు వేగంగా కిందకు పోతుంది. అందుకే ఇళ్ల పైకప్పులు ఏటవాలుగా నిర్మిస్తారు. దీనివల్ల వర్షాకాలంలో వాన పడినప్పుడు ఇంటి పైకప్పుపైన పడిన నీళ్లు జారి కిందికి వస్తాయి.

**భవనాల పైకప్పులు ఏటవాలుగా ఉండవు కదా! వర్షపునీరు కిందికి ఎలా వస్తుంది?**

భవనాలు, అపార్ట్‌మెంట్ల పైకప్పులు చదునుగా కనిపించినా కూడా కొంచెం ఏటవాలుగా ఉంటాయి. వాటిపైన పడే నీళ్లు ఏదో ఒక మూలకు వెళ్లేలా ఏర్పాటు చేస్తారు. అక్కడినుంచి గొట్టాల ద్వారా నీరు కిందకు వెళుతుంది.

మనం నివసించే ఇళ్లు రకరకాలుగా ఉంటాయి. వాటిలో పెంకుటిళ్ళు, గుడిసెలు, డాబాలు, రేకుల ఇళ్ళు వంటివి ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఇవి శాశ్వత నివాసాలు. డేరాలు, గుడారాలు, పైపుల వంటి తాత్కాలిక నివాసాల్లో కూడా కొంతమంది నివసిస్తారు. అయితే పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు కూడా ఉంటాయి. అలాగే కొన్ని ప్రాంతాల్లో అక్కడి అవసరాలకనుగుణంగా ఇండ్లను నిర్మించుకుంటారు.

### కీలకపదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఇళ్ల రకాలు | 2. | సంచారం | 3. | అపార్ట్‌మెంట్ |
| 4. | ఫ్లాట్ | 5. | ఏటవాలు | 6. | ఇళ్ల పైకప్పు |
| 7. | ఇగ్లూ | 8. | పడవ ఇళ్లు | 9. | తాత్కాలిక నివాసం |

### మనం నేర్చుకున్నవి

- గుడిసెలు, పెంకుటిళ్ళు, రేకుల ఇళ్లు, డాబా ఇళ్ళు, బహుళ అంతస్థుల వంటి రకరకాల ఇళ్ళు ఉంటాయి.
- వరదలు, తుఫాన్‌లు వచ్చినపుడు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేస్తారు. సంచారం చేసేవాళ్లు, వలస వెళ్ళినవాళ్లు డేరాలవంటి తాత్కాలిక నివాసాల్లో ఉంటారు.
- నగరాల్లో, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు ఉన్నట్లే కొన్ని ప్రాంతాల్లో మంచుతో కట్టిన ఇళ్లు, కలపతో కట్టిన ఇళ్లు, పడవ ఇళ్లు కూడా ఉంటాయి.
- ఇళ్ల పైకప్పులు ఏటవాలుగా ఉండడంవల్ల వర్షంనీరు వేగంగా కిందకు జారిపోతుంది.

SCERT TELANGANA





## ఇవి చేయండి



### విషయావగాహన

1. కింది ఇళ్లలో ఏవి తాత్కాలిక నివాసాలు? ఎందుకు?

   డేరాలు, అపార్ట్‌మెంట్లు, రేకుల షెడ్లు, పైపులలో నివాసం.

2. మీ నివాస ప్రాంతంలో ఉండే రకరకాల ఇళ్లను గురించి చెప్పండి.

3. ఇంటి పైకప్పులు ఏటవాలుగా ఉంటాయి. ఎందుకు?

4. కింది రెండు ఇళ్లలో పోలికలు, భేదాలు చెప్పండి. రాయండి.








### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మ గీయండి. రంగులు వేయండి.



2. మీ ఇంటిబొమ్మ గీసి రంగులు వేయండి. మీ ఇల్లు గురించి రాయండి..





SCERT TELANGANA



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ ఇంటి చుట్టుప్రక్కల కొన్ని ఇళ్లను చూడండి. వాటి పైకప్పులు ఎలా ఉన్నాయో కింది పట్టికలో రాయండి.

| క్ర.సం. | ఇంటి రకం | ఇంటి పైకప్పు | |
|---|---|---|---|
| | | చదునుగా | ఏటవాలుగా |
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |
| 6. | | | |

1) ఏ రకమైన ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి? ..............................................

2) ఇళ్ల పైకప్పులు ఎలా ఉన్నాయి? ..............................................

2. బెండ్లు, కాగితాలు, అట్టలు, కర్రపుల్లలు, గడ్డిని ఉపయోగించి ఇంటి నమూనా తయారు చేయండి.



## ప్రశంస

1. గుడారాలు, డేరాలు, పైపుల్లో నివాసం ఉండేవారికి మనం ఎలాంటి సహాయం చేయవచ్చు? మీరు వాళ్లకు ఏమేమి సహాయం చేస్తారు?



## ప్రశ్నించడం

1 సంతోష్ హైదారాబాదులో అపార్ట్‌మెంట్‌లో, పైపుల్లో నివాసం ఉండేవాళ్లను చూశాడు కదా! వాటి గురించి సంతోష్ వాళ్ల మామయ్యను రకరకాల ప్రశ్నలు అడిగాడు. ఆ ప్రశ్నలు ఏమై ఉంటాయి? మీరైతే ఏ ప్రశ్నలు అడుగుతారు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | వివిధ రకాల ఇళ్ల గురించి వివరించగలను. | ఔను / కాదు |
| 2. | చదునుగా ఉన్న పైకప్పుకు, ఏటవాలు పైకప్పుకు గల తేడాలనుచెప్పగలను | ఔను / కాదు |
| 3. | వివిధ రకాల ఇళ్ళను గీసి, రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 4. | ఇళ్లకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 5. | రకరకాల ఇళ్లను గురించి ప్రశ్నించగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# 11. శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు



ఒకరోజున రంగయ్య తన స్నేహితుడు కేశవ్‌ను కలవడానికి తన కొడుకు మురళితో కలిసి ఇంద్రవెల్లి గ్రామానికి వెళ్లాడు. అది ఒక ఆదివాసి గ్రామం. ఆ ఊళ్లో రంగయ్యకు తెలిసినవాళ్లు చాలామంది ఉన్నారు. దారి పొడుగునా అందరినీ పలకరిస్తూ కేశవ్ ఇంటికి వెళ్లాడు. “మురళీ! ఇదే కేశవ్ మామయ్య ఇల్లు” ఎలా ఉందో చూద్దామా !



మామయ్య ఇల్లు ఎంతబాగుందో అని మురళి ఎందుకు అన్నాడు?

ఇంటిగోడల మీద ఏం కనిపిస్తున్నాయి?

మీ ఇల్లు కూడా ఇలాగే ఉందా? తేడా ఏమిటి?





SCERT TELANGANA



రంగయ్య, మురళి నాలుగు రోజుల తర్వాత వాళ్ల ఊరికి తిరిగి వచ్చారు. పాఠశాలలో మురళికి వాళ్ల తరగతిలో కొత్తగా చేరిన జహంగీర్‌తో మంచి స్నేహం కుదిరింది.



జహంగీర్, మురళిని వాళ్ల ఇంటికి తీసుకెళ్లాడు. ఇంటిముందు పూలమొక్కలు చూసి మురళి ఈ మొక్కలు ఎంత బాగున్నాయో! అన్నాడు. మా ఇంటిచుట్టూ ఇంకా చాలా మొక్కలు ఉన్నాయి అన్నాడు జహంగీర్.



జహంగీర్ ఇంటిముందు ఏమేమి ఉన్నాయి?

చెప్పులు ఎక్కడ ఉన్నాయి?

జహంగీర్, మురళి ఇద్దరు ఇంటి లోపలికి వెళ్ళారు. జహంగీర్ ఇల్లు చూసి మురళికి చాలా ఆనందం కలిగింది. 'మీ ఇల్లు చాలా బాగుంది' అన్నాడు. మురళి ఇలా ఎందుకు అని ఉండవచ్చు?



ఇంట్లో పుస్తకాలు ఎక్కడ ఉన్నాయి? ఎలా ఉన్నాయి?

దుస్తులు ఎక్కడ ఉన్నాయి?


ఇంటిగోడలు ఎలా ఉన్నాయి?







ఆదివారంనాడు మురళి తన అక్క సరితతో కలసి విజయ్‌వాళ్ళ ఇంటికి వెళ్లాడు. విజయ్ ఇల్లు చూడండి.



విజయ్ ఇంటిముందువాకిట్లో పడేసిన ప్లాస్టిక్ సంచులు, చిత్తు కాగితాలు కనిపించాయి. మురళి, సరిత ఇద్దరూ విజయ్ ఇంట్లోకి వెళ్లారు. వాళ్లకి విజయ్ వాళ్ల ఇంటిలోపల ఇలా కనిపించింది.



విజయ్ ఇల్లు ఎలా ఉందో చూశారు కదా! ఇల్లు ఇలాగేనా ఉండాల్సింది! ఆలోచించండి?

SCERT TELANGANA





విజయ్ ఇంటిముందు తొలగించాల్సినవి ఏవో చెప్పండి. రాయండి?

ఇంటిముందు స్థలాన్ని ఎలా శుభ్రంగా ఉంచుకోవచ్చో చెప్పండి?

చెప్పులు ఎక్కడ ఉన్నాయి? ఎలా సర్దుకోవాలి?

ఇంట్లో ఈగలు, దోమలు ఎందుకు ముసురుకున్నాయి?

దుస్తులు ఎక్కడ ఉన్నాయి? దుస్తులను ఎలా ఉంచుకోవాలి?

పుస్తకాలు, ఆటవస్తువులు ఎలా ఉన్నాయి? మీరైతే ఎలా పెట్టుకుంటారు?

జహంగీర్, విజయ్ ఇళ్లల్లో మీకు ఎవరి ఇల్లు నచ్చింది? ఎందుకు?



మురళీవాళ్ల అమ్మ, నాన్న, అక్క అందరూ కలిసి బంధువుల ఇంట్లో పెళ్లికి ఊరికి వెళ్లారు. వారం తర్వాత తిరిగి వచ్చారు. వాళ్లది ఒకే గది ఉన్న చిన్న ఇల్లు. ఇంటికి వచ్చే సరికి ఇంటిముందు గాలికి కొట్టుకొని వచ్చిన చెత్త కనిపించింది. నేలంతా దుమ్ముతో నిండింది. చీపురుతో ఊడ్చి, వాకిట్లోని చెత్తను ఏరి చెత్తబుట్టలో వేశారు. నీటితో గదిని కడిగారు. అందరూ కలిసి ఇంటిని శుభ్రం చేయడం మొదలుపెట్టారు. సరిత, మురళి కలిసి గదిలో పుస్తకాలను చక్కగా అలమరాలో సర్దినారు.

మొక్కలకు నీరు పోశారు. సరిత టెలివిజన్‌మీద ఉన్న దుమ్ము తుడిచి సర్దిపెట్టింది. మురళీవాళ్ల నాన్న, అమ్మ వంట సామాన్లను సర్దేశారు. వాళ్లు ఎలా సర్దుకున్నారో కింది చిత్రంలో చూడండి.







SCERT TELANGANA



మురళి, సరితలాగ మీరు కూడా మీ ఇంటిపనులు చేస్తారా?
మీ ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటారా?

చదువుకున్న తరవాత మీ పుస్తకాలను, పెన్నులను, పెన్సిళ్లను ఎక్కడ పెడతారు?

మీ దుస్తులను మీరే సర్దుకుంటున్నారా? లేదంటే ఎవరు సర్దుతారు?

ఇంట్లో చింపేసిన కాగితాలు, పేరుకుపోయిన దుమ్ము కనిపిస్తే మీరేం చేస్తారు?

కొన్ని ఇళ్లు చూడముచ్చటగా ఉంటాయి. కొన్ని ఇళ్లను చూస్తే మరింత మంచిగా సర్దుకోవచ్చు అనిపిస్తుంది. మరికొంతమంది ఇళ్లు చూడగానే మురికిగా ఉన్నాయనిపిస్తుంది. పూరిల్లు, పెంకుటిల్లు, డాబా ఇల్లు ఎలాంటిదైనా సరే! ఇంట్లో వస్తువులను పొందికగా అమర్చుకుంటే శుభ్రంగా, సౌకర్యంగా ఉంటుంది. ఆహ్లాదకరంగాను ఉంటుంది.

మన ఇళ్లలో ప్రతి రోజూ పోగయ్యే మురికి, చెత్త, వ్యర్థపదార్థాలను పారేయకుండా అలాగే వదిలేస్తే ఏమవుతుంది?



ప్రతి ఇంట్లో ఎంతో కొంత చెత్త ఉంటుంది. మీరే చెత్తను ఊడ్చి శుభ్రంచేసుకోవాలి. మన ఇంట్లో ఉన్న మురికి, చెత్త, వ్యర్థ పదార్థాలను ఎక్కడ వేస్తే బాగుంటుందో చెప్పండి. కింది చిత్రాలను పరిశీలించండి.







చిత్రంలో చెత్తను ఎక్కడ వేస్తున్నారు?

చెత్తను ఎక్కడ వేయాలి?

మీ ఇంటి చెత్తను ఎక్కడ వేస్తారు?

మీ వీధిలో చెత్తను ఎప్పుడు, ఎవరు తొలగిస్తారు?



తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇంట్లో పోగయిన చెత్త, వ్యర్థ పదార్థాలను అలాగే వదిలేస్తే దుర్వాసన వస్తుంది. ఈగలు, దోమలు వస్తాయి. అలాంటి ఇల్లు అపరిశుభ్రంగా ఉంటుంది. మనకు చికాకును, అనారోగ్యాన్ని కలిగిస్తుంది. అందుకే వ్యర్థాలను వెంటనే తొలగించాలి. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి.

## కీలక పదాలు

1. అందమైన ఇల్లు
2. వస్తువులను సర్దిపెట్టుకోవడం
3. ఇంటిని శుభ్రంచేసుకోవడం
4. ఇంట్లోని వ్యర్థపదార్థాలు

## మనం నేర్చుకున్నవి

- ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, ఇంట్లో వస్తువులను చక్కగా సర్దుకోవడం వల్ల ఇల్లు అందంగా ఉంటుంది.
- ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేస్తే ఇల్లు అపరిశుభ్రంగా ఉండడమే కాకుండా మనకు అసౌకర్యంగా కూడా ఉంటుంది.
- ఇంటిని శుభ్రంగా ఉంచడానికి ఇంట్లోని చెత్తా చెదారం వంటివాటిని చెత్తకుండీలో వేయాలి.
- మనం ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడానికి అవసరమైన పనులలో సహాయం చేయాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. ఇల్లు వేటివల్ల అపరిశుభ్రం అవుతుంది?
2. మీ ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడానికి మీరు చేసిన నాలుగు పనులను చెప్పండి, రాయండి.
3. మీ ఇల్లు అందంగా శుభ్రంగా ఉండాలంటే ప్రతి రోజూ మీరు ఏం చేస్తారో '✓' పెట్టండి.
   - పుస్తకాలు సర్దుకుంటాను. ☐
   - నిద్ర లేచాక పక్కబట్టలు తీస్తాను. ☐
   - చెప్పులను ప్రతిరోజూ అవి ఉండే స్థానంలో పెడతాను. ☐
   - దుమ్ముతో ఉన్న నేలను ఊడుస్తాను లేదా తుడిచి శుభ్రం చేస్తాను. ☐
   - గోడల మూలల్లో పోగయ్యే బూజును తొలగిస్తాను. ☐
   - మొక్కలకు ప్రతిరోజూ నీరు పోస్తాను. ☐
   - ఇంట్లోని చెత్తను చెత్తకుండీలో వేస్తాను. ☐
   - ప్లాస్టిక్ బ్యాగులను ఉపయోగించను. ☐
4. ఇంట్లో పోగయిన చెత్తను, మురికిని ఎప్పటికప్పుడు పారేయాలి. లేకుంటే ఏమవుతుంది?
5. శుభ్రమైన ఇల్లే అందమైన ఇల్లు. ఎందువల్ల?

SCERT TELANGANA







## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. పాఠం చూడండి. పాఠంలోని అందమైన ఇంటిబొమ్మను గీయండి. రంగులు వేయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రుల ఇళ్లకు వెళ్లండి, వాళ్ల ఇళ్లు ఎలా ఉన్నాయో చూసి కింది పట్టికలో రాయండి.

| | మిత్రుని పేరు | ఇల్లు శుభ్రంగా ఉందా? లేదా? | ఎందువల్ల? |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |

ఎవరెవరి ఇళ్లు శుభ్రంగా ఉన్నాయి? ఎందువల్ల? ఎవరెవరి ఇళ్లు శుభ్రంగా లేవు? ఎందువల్ల? ఇళ్లు శుభ్రంగా ఉండాలంటే నువ్వేం చేయాలి?



## ప్రశంస

1. రవి సాయంత్రం పాఠశాలనుంచి ఇంటికి వచ్చాడు. ఇంటిముందు చిందరవందరగా చెప్పులు ఉన్నాయి. ఆరేసిన బట్టలు కిందపడి ఉన్నాయి.ఇవేవీ పట్టించుకోకుండా తన పుస్తకాల సంచిని ఇంట్లో వేసి ఆడుకోడానికి బయటకు వెళ్ళాడు. ఇలా చేయడం సరియైన పనేనా? మీరైతే ఏం చేస్తారు?



## ప్రశ్నించడం

1. మురళి, సరిత, విజయ్‌వాళ్ళ ఇంటికి వెళ్లారు. వాళ్ల ఇల్లు అపరిశుభ్రంగా ఉంది. అపరిశుభ్రంగా ఉన్న ఇంటిని గురించి మురళి, సరిత విజయ్‌ని ఏయే ప్రశ్నలు అడిగి ఉంటారు? విజయ్ ఏమి సమాధానాలు చెప్పి ఉంటాడు?





## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | పరిశుభ్రమైన ఇంటికి అపరిశుభ్రమైన ఇంటికి మధ్యగల భేదాలు చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | ఇంటిని శుభ్రంగా ఉంచడానికి నేను కూడా సహాయపడతాను. | ఔను / కాదు |
| 3. | ఎవరెవరి ఇళ్లు పరిశుభ్రంగా ఉన్నాయి ఎందుకు? పట్టిక తయారుచేసి వివరిస్తాను. | ఔను / కాదు |
| 4. | అందమైన ఇంటి బొమ్మ గీయగలను. | ఔను / కాదు |
| 5. | అపరిశుభ్రమైన ఇళ్లను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 12. మట్టితో చేసిన మాణిక్యాలు



వినాయక చవితి వచ్చింది. గౌతమివాళ్ల ఇంట్లో వినాయకుని విగ్రహం పెట్టాలనుకున్నారు. అందుకోసం గౌతమి తాతయ్యను వినాయకుని విగ్రహం కొందామని అడిగింది. తాతయ్య, గౌతమి కలిసి విగ్రహం కొనడానికి బజారుకు వెళ్ళారు. దారిలో ఒకచోట రకరకాల బొమ్మలు కనిపించాయి.

గౌతమి : తాతయ్యా! ఈ టెలిఫోను, రిమోట్ బొమ్మలు చూడండి. ఎంతబావున్నాయో!



తాతయ్య : అవి ప్లాస్టిక్‌తో చేసిన బొమ్మలు.



గౌతమి : తాతయ్యా ఈ బొమ్మలు చూడండి. ఎంత నున్నగా వున్నాయో!

తాతయ్య : ఇవి కొయ్య బొమ్మలు. మన రాష్ట్రంలోని నిర్మల్ ఈ బొమ్మలకు ప్రసిద్ధి చెందింది.

గౌతమి : తాతయ్యా ఈ బొమ్మలు చూడండి. ఎంత బావున్నాయో! ఇవి కొందాం తాతయ్యా.



తాతయ్య : అవి చూడడానికి చాలా బాగున్నాయి, కాని అవి ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేశారు. అవి పర్యావరణానికి హానిచేస్తాయి. ఈ గణపతి ప్రతిమ చూడు, ఇది మట్టితో చేసిన ప్రతిమ. ఇది అన్నిటికన్నా చౌక, పర్యావరణానికి ఏ మాత్రం హాని కలిగించదు.

గౌతమికి మట్టితో చేసిన బొమ్మలు కూడా నచ్చాయి. వాటిని కొనుక్కొని ముందుకు కదిలారు. కొంచెం ముందుకు వెళ్లాక అక్కడ దీపాంతలు రకరకాల రంగు రంగుల ఆకారాలలో కనిపించాయి. తాతయ్యా! అవి కూడా కొందాం అంది గౌతమి. 'ఈ దీపాంతలు కూడా మట్టితో చేసినవే, తెలుసా!' అన్నాడు తాతయ్య. గౌతమికి ఆశ్చర్యం వేసింది.



SCERT TELANGANA





## మీకు తెలుసా?



వినాయకచవితి పండుగకు వినాయకుని ప్రతిమను మట్టితో లేదా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేస్తారు. అయితే మట్టితో చేసిన ప్రతిమనే మనం వాడాలి. ఎందుకంటే మట్టిప్రతిమను నీటిలో వేసినప్పుడు నీళ్ళలో కరిగిపోతుంది. నీరు కలుషితం కాకుండా ఉంటుంది.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



మట్టితో బొమ్మలే కాకుండా ఇంకా ఏమేమి చేస్తారో చెప్పండి.

కింది బొమ్మలను చూడండి. వీటిని ఏమంటారు? ఇవి దేంతో తయారు చేశారో తెలుసా? ఎందుకు ఉపయోగిస్తారో చెప్పండి.













ఇలాంటి మట్టితో చేసిన వస్తువులు మీ ఇంట్లో కూడా ఉన్నాయా? వాటి పేర్లు తెలుసుకొని చెప్పండి.



మనం మట్టితో చేసే వస్తువుల గురించి తెలుసుకున్నాం కదా! కుండలు, కూజాలు, రంజను వంటివాటిలో నీటిని నింపుకొని వాడుకొంటాం. వేసవికాలంలో వీటిలోని నీరు చల్లగా ఉంటుంది. మన రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో తయారయ్యే రంజనులు ప్రసిద్ధమైనవి. ఐతే మట్టిపాత్రల్లో వడ్లు, జొన్నలు వంటి ధాన్యాలను కూడా నిలువచేస్తారు. పశువులు నీరు తాగడానికి పెద్దపెద్ద మట్టితొట్టెలను ఉపయోగిస్తారు.

దీపావళి పండుగకు మట్టితో చేసిన దీపాంతల్లో దీపాలు వెలిగిస్తారు. కాని ఇటీవల మట్టితోపాటు గాజు, లోహంతో చేసిన రంగు రంగుల దీపాంతల్లో దీపాలను వెలిగిస్తున్నారు. పూలతొట్లలో మట్టిని నింపి చిన్నచిన్న మొక్కలను పెంచుతారు. ఈ పూలతొట్లు కూడా మట్టితో చేసినవే.

SCERT TELANGANA







ఇలాంటి మట్టిపాత్రలు, కుండలు ఎలా తయారు చేస్తారో మీకు తెలుసా? రాజయ్య మట్టిని తెచ్చి కుండలు తయారుచేస్తాడు. రాజయ్య ఎలా తయారు చేస్తాడో కింది చిత్రాలు చూద్దామా!



కుండలు చేయడానికి రాజయ్య బంకమట్టిని తెస్తాడు.




బంక మట్టిలో నీళ్లు పోసి నానబెట్టి కాలితో చాలాసేపు తొక్కి మెత్తగా చేస్తాడు.




మెత్తని మట్టిముద్దను తీసుకుని కుమ్మరి సారెపైన పెట్టి తిప్పుతాడు. చేతితో కుండ ఆకారాన్ని తయారు చేస్తాడు.



సారెమీద తయారైన కుండను సరైన ఆకారం వచ్చేలా చెక్కతో చేసిన **సలప**తో కొడతాడు.



తయారైన కుండలను మొదట నీడలో ఆరనిచ్చి చివరకు ఎండలో ఆరబెడతాడు.



ఎండకు ఆరిన కుండలను ఆవంలో పెట్టి కాలుస్తాడు.

SCERT TELANGANA



ఇలా తయారైన కుండలు, కూజాలు, రంజనులు, తొట్లు మొదలయిన వాటిని అంగడిలో లేదా బజారులో అమ్ముతారు. కుండలను కొనేటప్పుడు వాటిపై వేలితో కొడితే టంగ్, టంగ్‌మని చప్పుడు వస్తేనే కొంటారు. అలా ఎందుకు చేస్తారో ఆలోచించండి.



మట్టిపాత్రలు చాలా శ్రేష్ఠమైనవి. మన పూర్వీకులు మట్టిపాత్రలనే అధికంగా వాడేవారు. వీటి ఖరీదు కూడా చాలా తక్కువ.



మట్టితో రకరకాల వస్తువులు తయారుచేస్తారు. వాటిని మనం ఉపయోగించుకుంటాం. గౌతమి ఒకసారి వాళ్ల చుట్టాల ఇంటికి వెళ్లింది. వాళ్ల ఇంట్లో రకరకాల వస్తువులను చూసింది. ఆ వస్తువులు ప్లాస్టిక్, అల్యూమినియం, మట్టి, ఇనుము, స్టీలు, కర్ర మొదలయిన వాటితో చేసినవి. ఆమె ఏమేమి వస్తువులను చూసి ఉంటుంది? అవి వేటితో తయారైనవో కింది పట్టికలో రాయండి.

| క్ర.సంఖ్య | చూసిన వస్తువులు | అవి వేటితో తయారైనవి '✓' పెట్టండి. | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | స్టీలు | ప్లాస్టిక్ | అల్యూ మినియం | మట్టి | కర్ర | ఇనుము |
| 1. | బకెట్ | | ✓ | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

ఇళ్ళలో వేటితో తయారుచేసిన పాత్రలు ఎక్కువగా వాడుతున్నారు?

ఇళ్ళలో వేటితో తయారుచేసిన పాత్రలు తక్కువగా వాడుతున్నారు?

మట్టిపాత్రల వాడకం ఎందుకు తగ్గింది?





SCERT TELANGANA

## అబ్బో ఎంత బాగున్నాయో!



గౌతమి వాళ్ల చుట్టాల ఇంట్లో రకరకాల కూరగాయలను, పండ్లను చూసింది. ఎంత బాగున్నాయో అనుకున్నది. వాటిని తీసుకొని చూసింది. ఆశ్చర్యపోయింది. ఎందుకో తెలుసా! అవన్నీ మట్టితో చేసి, రంగులు వేసినవి. ఆ బొమ్మలను మీరూ చూడండి. వీటిని మీరు కూడా తయారు చేయవచ్చు. బంకమట్టిని తీసుకొని నీళ్లతో కలపండి. మెత్తటి ముద్దగా చేయండి. దాంతో కూరగాయలు, పండ్ల బొమ్మలను తయారు చేయండి. రంగులు వేయండి.

### కీలక పదాలు

| | | |
|---|---|---|
| 1. కొయ్యబొమ్మలు | 2. మట్టిబొమ్మలు | 3. మట్టిపాత్రలు |
| 4. బంకమట్టి | 5. కుమ్మరిసారె | 6. సలప |

### మనం నేర్చుకున్నవి

- ✦ మట్టితో కుండలు, రంజనులు, కూజాలు, పూలతొట్లు, దీపాంతలు మొదలయినవి తయారుచేస్తారు.
- ✦ బొమ్మల కొలువులో మట్టితో చేసిన బొమ్మలను కూడా పెడతారు.
- ✦ వినాయకచవితి పండుగకు మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పెట్టాలి.
- ✦ బంకమట్టితో కుమ్మరి సారెను ఉపయోగించి కుండలను తయారు చేస్తారు.
- ✦ మన పూర్వీకులు మట్టిపాత్రలనే అధికంగా వాడేవారు.
- ✦ ఈ మధ్యకాలంలో మట్టిపాత్రల వాడకం తగ్గింది.

### ఇవి చేయండి



#### విషయావగాహన

1. మట్టితో తయారుచేసే వస్తువులకు మూడు ఉదాహరణలు చెప్పండి, రాయండి.
2. స్టీలుపాత్రలకు, మట్టిపాత్రలకు భేదాలను చెప్పండి, రాయండి.
3. మీ ఇంట్లో మట్టితో చేసిన వస్తువులు ఏమేమి ఉన్నాయి? వాటిని దేనికి ఉపయోగిస్తారు?





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.





## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. బజారుకు వెళ్లి మట్టితో తయారుచేసిన ఏయే వస్తువులు అమ్ముతున్నారో వాటి పట్టిక తయారుచేయండి. అలాగే వాటి ధర ఎంతో తెలుసుకొని రాయండి.
2. మట్టితో రకరకాల కూరగాయలు, పండ్ల బొమ్మలను తయారు చేయండి. వాటికి రంగులు వేయండి.

## ప్రశంస

1. మట్టితో రకరకాల వస్తువులు, బొమ్మలు తయారుచేస్తారని తెలుసుకొన్నారు కదా! ఇలా మట్టితో చేసిన వస్తువులు వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ఏమిటి? మట్టితో వస్తువులు తయారుచేసే రాజయ్య లాంటివాళ్లు కలిస్తే మీరు ఎలా అభినందిస్తారు?

## ప్రశ్నించడం

1. మీ తరగతి గదికి మట్టితో కుండలు చేసే రాజయ్య, బొమ్మలు చేసే సీతమ్మ వస్తే మీరు వాళ్లను ఏయే ప్రశ్నలు అడుగుతారు?

## నేనివి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | మట్టిపాత్రలకు, ఇతర పాత్రలకు పోలికలు, భేదాలు చెప్పగలను | ఔను / కాదు |
| 2. | మట్టితో కుండలను ఎలా చేస్తారో వివరించగలను. | ఔను / కాదు |
| 3. | మట్టితో రకరకాల కూరగాయలు, పండ్ల బొమ్మలు తయారుచేయగలను. | ఔను / కాదు |
| 4. | మట్టిపాత్రల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. | మట్టితో ఏ ఏ వస్తువులను చేస్తారో వివరించగలను. | ఔను / కాదు |
| 6. | మట్టిపాత్రలను, బొమ్మలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA





# 13. రంగు రంగుల బట్టలు



అమ్మానాన్నలతో కలిసి లక్ష్మి పండుగకు బట్టలు కొనుక్కోవడానికి బజారుకు వెళ్లింది. వాళ్లు అక్కడ బట్టల దుకాణంలో రకరకాల బట్టలు చూశారు. వాళ్ల అమ్మానాన్నా లక్ష్మికి, వాళ్ల అన్నయ్యకు కూడా బట్టలు కొన్నారు. అమ్మానాన్నలు కూడా బట్టలు కొనుక్కున్నారు. లక్ష్మివాళ్ల అమ్మానాన్నలు ఎవరెవరికి ఏయే బట్టలు కొన్నారో ఊహించండి. కింది పట్టికలో రాయండి.

| లక్ష్మికోసం కొన్నవి | లక్ష్మివాళ్ల అన్నయ్య కోసం కొన్నవి | అమ్మకోసం కొన్నవి | నాన్నకోసం కొన్నవి |
|---|---|---|---|
| | | | |



లక్ష్మి, వాళ్ల అన్నయ్య చిన్న పిల్లలు కదా! వాళ్ల అమ్మా నాన్నలు పెద్దవాళ్లు కదా! వీరందరూ ఒకే రకమైన బట్టలు కొనుక్కున్నారా? వేరువేరు బట్టలు కొన్నారా? కింది బొమ్మలు చూడండి. వీటిలో ఏవి పిల్లలు వేసుకొనేవి? ఏవి పెద్దలు వేసుకొనేవి? చెప్పండి.




SCERT TELANGANA





చిన్నపిల్లలు వేసుకునే బట్టలు, పెద్దవాళ్లు వేసుకునే బట్టలు వేరువేరుగా ఉంటాయి కదా! మరి మీ ఇంట్లో చిన్నపిల్లలు, మగవాళ్లు, ఆడవాళ్లు వేసుకునే బట్టలు ఏవి? కింది పట్టికలో రాయండి.

| చిన్నపిల్లలు వేసుకునే బట్టలు | మగవాళ్ళు వేసుకునే బట్టలు | ఆడవాళ్ళు వేసుకునే బట్టలు |
|---|---|---|
| | | |

పై వాటిలో నీకు ఏ దుస్తులు అంటే ఇష్టం? ఎందుకు?



లక్ష్మి కొత్తగౌను వేసుకుని మేరీవాళ్ల ఇంటికి వెళ్లింది. ఈ గౌను బాగుంది. ఎక్కడిది? అని మేరీ అడిగింది. మా నాన్న షాపులో కొన్నాడని లక్ష్మి చెప్పింది. మేరీ వాళ్ల నాన్న కూడా క్రిస్టమస్ పండుగకు బట్ట తెచ్చి గౌను కుట్టించాడని చెప్పింది. లక్ష్మి తయారుగా ఉన్న రెడీమేడ్ గౌను వేసుకుంది కదా! మేరీకి వాళ్ల నాన్న బట్ట కొని కుట్టించాడు కదా!

మీరైతే ఏ ఏ దుస్తులు కుట్టించుకొంటారు?

కుట్టకుండా నేరుగా కొనుక్కుని ఉపయోగించే బట్టలు ఏవి?


మన శరీరాన్ని ఎండ, వాన, చలి వాతావరణాలనుంచి కాపాడుకోవడానికి బట్టలు వేసుకుంటాం. చలికాలంలో చలినుంచి కాపాడుకోవడానికి, వానాకాలంలో తడవకుండా ఉండడానికి ప్రత్యేకమైన దుస్తులు వేసుకుంటాం. కిందిచిత్రాలు చూడండి. అవి ఎప్పుడు ధరిస్తారో చెప్పండి.





SCERT TELANGANA







అందరం బట్టలు వేసుకుంటాం. ఇది ఒక ముఖ్యమైన అవసరం. వివిధ ప్రాంతాల వాళ్లు, వివిధ మతాలవాళ్లు వాళ్ల సంప్రదాయాలను బట్టి రకరకాల దుస్తులు ధరిస్తారు. కింది చిత్రాలు చూడండి. వీటిని ఎవరు ధరిస్తారు? వాటి ప్రత్యేకతలు ఏమిటో చెప్పండి?








సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లు వంటి సందర్భాలలో ప్రత్యేకంగా ఉండే దుస్తులను ధరిస్తారు. మీరు కూడా పండుగలు, లేదా శుభకార్యాలు లేదా పుట్టినరోజువంటి సందర్భాలలో ఎలాంటి దుస్తులు వేసుకుంటారు? మీ మిత్రులు కూడా మీలాగే వేసుకుంటారా?

బడికి వెళ్లే పిల్లలు బడికి ప్రత్యేకమైన దుస్తులు, అంటే యూనిఫాం వేసుకుంటారు కదా! వివిధ వృత్తుల వాళ్లు కూడా పనులు చేసేటప్పుడు ప్రత్యేకమైన దుస్తులను వేసుకుంటారు. పోలీసులు, డాక్టర్లు, నర్సులు, లాయర్లు, విమానం నడిపే పైలెట్లు, పెద్దపెద్ద హోటళ్లలో వంటలు వండేవాళ్ళు (చెఫ్‌లు) ప్రత్యేకమైన దుస్తులు ధరిస్తారు. కింది చిత్రాలు చూడండి. వీటిని ఏయే వృత్తులవాళ్ళు ధరిస్తారో చెప్పండి.




















SCERT TELANGANA



బస్సు డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు, కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు, సెక్యూరిటీ గార్డులు మొదలయిన వాళ్లు కూడా పనిచేసే సమయంలో ప్రత్యేకమైన దుస్తులను ధరిస్తారు. మనదేశ జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు వివిధ ఆటల పోటీలు, క్రీడల్లో పాల్గొనే వాళ్లు కూడా ఆటలాడేటప్పుడు ప్రత్యేకమైన దుస్తులు వేసుకుంటారు.

మరి మీ ప్రాంతంలో ఇలా ఏయే పనులు చేసేవాళ్లున్నారు? వాళ్లు ఏ యే దుస్తులు ధరిస్తారు.

మనం రకరకాల దుస్తులు వేసుకుంటామని తెలుసుకున్నారు కదా! మనం దుస్తులు వేసుకోవడం ఎంత ముఖ్యమో, శుభ్రమైనవాటిని వేసుకోవడం అంతకంటే ముఖ్యం. తప్పనిసరిగా ప్రతి రోజూ ఉదయం స్నానం చేయగానే ఉతికిన దుస్తులు వేసుకోవాలి. మనం వాడుకునే చేతిరుమాలు (దస్తీ), తువాళ్లు వంటివి కూడా ప్రతి రోజూ ఉతుక్కొని వాడుకోవాలి.

**మీకు తెలుసా?**

నూలు బట్టలను పత్తిదారంతో నేస్తారు. పట్టుపురుగులనుంచి వచ్చే దారంతో పట్టుబట్టలు నేస్తారు.




## గతంలో ఎలాంటి బట్టలు వేసుకునేవారు!

ఇప్పుడు మనం రకరకాల బట్టలు వేసుకుంటున్నాం. వీటిలో కొన్ని కుట్టించుకున్నవి కాగా, మరికొన్ని నేరుగా తయారైనవి. వాటినే రెడీమేడ్ బట్టలుగా కొనుక్కొంటున్నాం. గతంలో అంటే మన తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు వాళ్ల చిన్నప్పుడు ఎలాంటి దుస్తులు వేసుకునేవారు? అలాగే అమ్మానాన్నలు వాళ్ల చిన్నతనంలో ఏయే దుస్తులు వేసుకునేవారు? అవి ఇప్పుడు చిన్నపిల్లలు వేసుకుంటున్న దుస్తులలాగే ఉండేవా? తెలుసుకొని పట్టికలో రాయండి.

| అమ్మానాన్నలు చిన్నప్పుడు వేసుకున్న బట్టలు | తాతయ్య, నాయనమ్మ వాళ్ల చిన్నతనంలో వేసుకున్న బట్టలు | ఇప్పుడు చిన్నపిల్లలు వేసుకుంటున్న బట్టలు |
|---|---|---|
| | | |






SCERT TELANGANA



## మనం డిజైన్లు వేద్దామా!

ఏ బట్టలైనా రంగులు, వాటిపైన ఉండే డిజైన్ల వల్ల అందంగా కనిపిస్తాయి. వీటిని బట్టే నచ్చినవాటిని ఎంపిక చేసుకుంటాం. కింది చిత్రాలు చూడండి. అవి ఎలా ఉన్నాయి? వాటిలో మీకు ఏది నచ్చింది? ఎందుకో చెప్పండి.




ఇలా మనం కూడా డిజైన్లు వేయవచ్చు! మీకు తెలుసా?



## డిజైన్లు వేద్దామా!

మీ దగ్గరలో ఉన్న టైలర్ దగ్గరకు వెళ్లి బట్టముక్కలు సేకరించండి.

ఒక బెండకాయను తీసుకోండి. దాన్ని అడ్డంగా కోయండి. ముక్కను రంగులో లేదా ఇంకులో ముంచండి. తెల్లకాగితం మీద లేదా బట్టమీద ముద్రించండి. మీకిష్టమైన డిజైన్ వేసుకోండి.

ఇలా బెండకాయ ముక్కలతో పాటు ఆలుగడ్డ ముక్కలు లేదా చేతిబొటనవేళ్లు, పాదముద్రలు మొదలయిన వాటిని రంగులో ముంచి కూడా రకరకాల డిజైన్లు వేయవచ్చు.



### కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | బట్టల అవసరం | 2. | రకరకాల బట్టలు | 3. | వృత్తులనుబట్టి బట్టలు |
| 4. | వాతావరణాన్నిబట్టి బట్టలు | 5. | శుభ్రమైన బట్టలు | 6. | డిజైన్లు |
| 7. | రెడీమేడ్ బట్టలు | 8. | కుట్టించుకునే బట్టలు | 9. | యూనిఫారం |




తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

## మనం నేర్చుకున్నవి

- దుస్తులు మనకు ప్రాథమిక అవసరం. పిల్లలు, పెద్దలు, ఆడవాళ్లు, మగవాళ్లు వివిధ రకాల దుస్తులు ధరిస్తారు.
- కొంతమంది రెడీమేడ్ బట్టలు కొనుక్కుంటే, మరికొంతమంది బట్ట కొని కుట్టించు కుంటారు.
- సాంప్రదాయాలను బట్టి పండుగలు, పెళ్లిళ్లవంటి సందర్భాలలో ప్రత్యేక దుస్తులు ధరిస్తారు.
- వివిధ వృత్తుల వారు పనిచేసేటప్పుడు ఆ వృత్తికి సంబంధించిన ప్రత్యేక దుస్తులు ధరిస్తారు.
- వాతావరణాన్ని బట్టి కాలానుగుణంగా వివిధ రకాల దుస్తులు వేసుకుంటారు.
- బట్టల మీద రంగులతో రకరకాల డిజైన్‌లు వేస్తారు.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. మనం బట్టలు ఎందుకు వేసుకోవాలి?
2. పిల్లలు, ఆడవాళ్లు, మగవాళ్లు ధరించే బట్టలకు మూడేసి ఉదాహరణలు రాయండి.
3. ఏయే వృత్తులవాళ్లు ఎటువంటి ప్రత్యేకమైన దుస్తులు ధరిస్తారు?
4. మగవాళ్ల బట్టలకు, ఆడవాళ్ల బట్టలకు పోలికలు, భేదాలు రాయండి.
5. కుట్టించుకున్న బట్టలు, కొనుక్కుని వేసుకునే (రెడీమేడ్) బట్టలలో మీకు ఏవంటే ఇష్టం? ఎందుకు? మూడు కారణాలు చెప్పండి. రాయండి.
6. మనం శుభ్రమైన బట్టలు వేసుకోవాలి కదా! ఎందుకు?




### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది డిజైన్‌ను చూడండి. మీరూ గీయండి. మీకు నచ్చిన రంగులు వేయండి.



SCERT TELANGANA





2. మీకు నచ్చిన దుస్తుల బొమ్మలు గీసి, రంగులు వేయండి.

3. చీరలమీద రకరకాల డిజైన్లు ఉంటాయి కదా! మీరు కూడా మీ ఇంట్లో చీరలను చూసి మీకు నచ్చిన డిజైన్‌ను నోటుపుస్తకంలో గీయండి. ప్రదర్శించండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. మీ మిత్రులనడిగి పండుగలకు వాళ్లు కొనుక్కున్న బట్టల వివరాలు సేకరించి, పట్టికలో రాయండి.

| క్ర.సం. | మిత్రుని పేరు | పండుగ పేరు | ఏ బట్టలు కొన్నారు? | రెడీమేడ్ బట్టలా? కుట్టించుకున్నవా? |
|---|---|---|---|---|
| | | | | |

- ఎక్కువమంది కొన్న బట్టలు ఏవి? ఏయే పండుగలకు కొన్నారు?
- ఎక్కువమంది రెడీమేడ్‌వి కొనుక్కున్నారా? లేక బట్టలుకొని కుట్టించుకున్నారా?

2. మీకు నచ్చిన డిజైన్‌లున్న బట్టముక్కలను సేకరించండి. వాటిని చార్టుమీద అతికించి ప్రదర్శించండి.

3. వివిధ ప్రాంతాల వారు ధరించే దుస్తుల చిత్రాలను వార్తాపత్రికల నుండి సేకరించి, చార్ట్‌పై అతికించండి.



## ప్రశంస

1. కొంతమందికి వేసుకోడానికి సరైన బట్టలుండవు. అలాగే అగ్నిప్రమాదాలు, వరదలు, భూకంపాలు, తుఫానులు మొదలయిన వాటివల్ల కూడా అన్నీ కోల్పోయినవాళ్లకు కూడా బట్టలు ఉండవు. ఇలాంటి వాళ్లకు మనం ఎలా సహాయం చేయవచ్చు?



## ప్రశ్నించడం

1. బట్టలు కొనడానికి లక్ష్మివాళ్ల అమ్మానాన్నతో షాపుకు వెళ్లింది కదా? లక్ష్మివాళ్ల అమ్మానాన్నలు షాపులో బట్టలమ్మేవాళ్లను ఏమేమి ప్రశ్నలు అడిగి ఉంటారు? మనం బట్టలు కొనేటప్పుడు ఎందుకు ప్రశ్నించాలి?





## నేనివి చేయగలను

| | | |
|---|---|---|
| 1. | బట్టల ఆవశ్యకతను వివరించగలను. | ఔను / కాదు |
| 2. | రకరకాల బట్టలకు సంబంధించిన వివరాలను పట్టికలో రాయగలను. | ఔను / కాదు |
| 3. | వివిధ వృత్తులవారు వేసుకునే బట్టలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 4. | శుభ్రమైన బట్టలు వేసుకోడం అవసరమని తెలుసుకున్నాను. కాబట్టి రోజూ శుభ్రమైన దుస్తులు ధరిస్తాను. | ఔను / కాదు |
| 5. | రకరకాల డిజైన్ల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |
| 6. | రకరకాల బట్టల గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |




తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 14. ఏవేవి ఎక్కడెక్కడ?

బిందు మూడో తరగతి చదువుతున్నది. బిందుతోపాటు రాజు, రమ, సతీష్ ఇలా చాలామంది పిల్లలున్నారు. వాళ్లందరూ వరుసలో బెంచీలమీద కూర్చున్నారు. వాళ్ల తరగతిగదిని చూద్దామా!







SCERT TELANGANA

- ముందువరుసలో కూర్చున్నవాళ్లెవరు?
- వెనుకవరుసలో కూర్చున్నవాళ్లెవరు?
- మధ్యవరుసలో ఎవరెవరు ఉన్నారు?
- కింది పట్టికలోని పేర్లను చదవండి. వీరికి ముందు, వెనక, కుడి, ఎడమ పక్కన ఎవరెవరు ఉన్నారో పట్టికలో రాయండి.

| విద్యార్థి పేరు | ముందు | వెనుక | కుడి | ఎడమ |
|---|---|---|---|---|
| బిందు | | | | |
| మేరి | | | | |
| ఇస్మాయిల్ | | | | |
| రహీం | | | | |




బిందువాళ్ళ తరగతిగది చూశారు కదా! ఎవరెవరు ఎక్కడ కూర్చున్నారో మీ మిత్రులతో చర్చించండి. కింది చిత్రంలో రాయండి.



SCERT TELANGANA



బిందువాళ్ల తరగతిగది ఎలా ఉందో, ఎవరెవరు ఎక్కడెక్కడ కూర్చున్నారో రాశారు కదా! మరి మీ తరగతిగదిలో ఎంతమంది ఉన్నారు? ఎవరెవరు ఎక్కడ కూర్చుంటారో చూపగలరా? కింది చదరాన్ని మీ తరగతి గది అనుకోండి. బిందువాళ్ల తరగతి గదిలాగా మీ తరగతిగదిలో




- నల్లబల్ల ఎక్కడ ఉంది?
- కుర్చీ ఎక్కడ ఉంది?
- టేబుల్ ఎక్కడ ఉంది?
- ముందువరుసలో ఎవరెవరు కూర్చుంటారు? వారి పేర్లు రాయండి.
- మిగతా వరుసల్లో ఎవరెవరు కూర్చుంటారో వాళ్ల పేర్లు రాయండి.


మీ తరగతిగదిలో ఎవరెవరు ఎక్కడ కూర్చుంటారో పటంలో చూశారు కదా! బిందువాళ్ల బడిని చూద్దామా?



SCERT TELANGANA



బిందువాళ్ల బడిని ఇలా కూడా గీయవచ్చు తెలుసా? ఆ బడి పటం చూడండి.





బిందువాళ్ల బడిలో కింద ఏడు గదులు, పైన కూడా ఏడు గదులు ఉన్నాయి. అలాగే ఖాళీస్థలంలో ఎనిమిది కొబ్బరిచెట్లు ఉన్నాయి. ఆ బడిబొమ్మను పైన చూపిన విధంగా గుర్తులతో గీయవచ్చు. మరి మీ బడిలో ఎన్ని గదులు ఉన్నాయి? ఖాళీస్థలంలో ఏయే చెట్లు ఉన్నాయి? ఎన్ని ఉన్నాయి?

మీరు మీ బడి పటాన్ని పైన చూపిన విధంగా తెల్లకాగితం మీద గీయండి.

మీరు గీయడానికి ముందు చెట్లకోసం ఒక గుర్తును ఏర్పరుచుకోవాలి.

గదులకు తలుపులు ఎక్కడ ఉన్నాయో చూసి పైన చూపిన విధంగా గీయాలి.


బడికి ప్రహరీగోడ, బడిగేటు, జెండాగద్దె వంటివి ఎక్కడ ఉన్నాయో చూసి బొమ్మలో గుర్తులతో చూపాలి.






SCERT TELANGANA

బిందువాళ్ళ ఊరిలో ఏమేమి ఉన్నాయో, బిందు రోజూ ఇంటినుంచి బడికి వచ్చేటప్పుడు దారిలో ఏమేమి కనిపిస్తాయో కింది చిత్రంలో చూడండి. మీ మిత్రులతో కలిసి చర్చించండి.




- బడికి ఎవరి ఇల్లు దగ్గరగా ఉంది? బిందుదా? రేఖదా?
- బిందు పార్కుమీదుగా పాఠశాలకు వెళ్లే దారిలో ఏమేమి ఉన్నాయి?
- బిందు బడికి ఏ ఏ మార్గాలలో వెళ్ళవచ్చో గీతలు గీసి చూపండి.




S PO

SCERT TELANGANA


ఒక ప్రాంతంలో ఉండే ఇళ్లు, పాఠశాల, ఆస్పత్రి, తోట, బోరుబావి మొదలయిన వాటిని ఉన్నవి ఉన్నట్లుగా చిత్రంలో చూపడం వీలుపడదు. ఇలాంటి వాటిని గుర్తులతో సూచిస్తారు.



కింది గుర్తులను ఉపయోగించండి. బిందువాళ్ళ ఊరి పటంలో ఏవేవి ఎక్కడ ఉన్నాయో గుర్తులతో చూపండి.




బిందువాళ్ల ఊరిపటం చూశారు కదా! దీంట్లో గుర్తులుపెట్టి చూపారు. మరి మీ ఊరు / వాడ నుంచి మీ బడికి వచ్చే దారిని గీయగలరా? ఇందుకోసం కింది విధంగా చేయండి.

- మొదట మీ బడిని మధ్యలో గుర్తించండి. దానికి గుర్తు S పెట్టండి.
- మీ బడినుంచి మీ ఇల్లు ఎక్కడ ఉందో గుర్తించండి. దానికి గుర్తు  పెట్టండి.
- అలాగే మీ మిత్రుల ఇళ్లు కూడా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటికి కూడా గుర్తులు పెట్టండి.
- ఇపుడు మీ ఇంటి నుండి మీ బడికి రోడ్డు / దారిని గీయండి.
- అలాగే మీ మిత్రుల ఇళ్లనుంచి కూడా బడికి రోడ్డును గీయండి.






SCERT TELANGANA

- ఇప్పుడు మీ ఇంటినుంచి బడికి వచ్చే తోవలో రోడ్డుకు ఎడమవైపు, కుడివైపు ఏమేమి ఉన్నాయో చూడండి. ఒకవేళ చెట్టు ఉంటే  గుర్తు పెట్టండి. గుడి ఉంటే  పెట్టండి. మసీదు ఉంటే  గుర్తు పెట్టండి. చర్చి ఉంటే  గుర్తు పెట్టాలి. పోస్టాఫీసు ఉంటే PO గుర్తు పెట్టండి. హాస్పిటల్ ఉంటే  గుర్తు పెట్టాలి. పార్కు ఉంటే  ఉంచండి.

మీ బడినుంచి మీ ఇళ్లకు వెళ్లే దారిని పటంలో చూశారు కదా! ఇలా మీ గ్రామపటాన్ని గీయవచ్చు. అలాగే మీ ఊరు గురించైనా, ఏ ప్రాంతం గురించైనా గుర్తులు ఉపయోగించి పటాలు గీయవచ్చు.

## కీలక పదాలు

1. పటం
2. ప్రాంతం
3. గుర్తులు
4. ముందు వెనుక
5. మార్గం

## మనం నేర్చుకున్నవి

- తరగతి గది, బడి, వీధి, గ్రామం ... ఇలా అన్ని పటాలూ గీయవచ్చు
- పటంలో పాఠశాల, ఆసుపత్రి, పార్కు వంటివాటిని గుర్తులతో సూచిస్తారు.
- ఒక చోటునుంచి మరొక చోటికి వెళ్లడానికి గుర్తులు ఉపయోగపడతాయి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. మీ ఇంటినుంచి పాఠశాలకు వెళుతూ ఉంటే ఏవి ఏవైపున ఉన్నాయి?

 కుడివైపున ..................................

 ఎడమవైపున ..................................

2. మీ ఇంటికి ఏ వైపున ఎవరి ఇల్లు ఉన్నదో చెప్పండి.

| కుడివైపు | ఎడమవైపు | ముందు | వెనుక |
|---|---|---|---|
| | | | |




SCERT TELANGANA



S PO



## పటనైపుణ్యాలు




1. పటం చూడండి.
   - గుర్తులు ఆధారంగా రామువాళ్ల ఊరిలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.
   - రాము ఇంటినుండి హాస్పిటల్‌కు వెళ్లే దారిని గీయండి.
   - రాము ఇంటినుంచి బడికి వెళ్లే దారులను చూపండి.

## సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని



మీ గ్రామంలో / వాడలో ఏమేమి ఉన్నాయో వివరాలు సేకరించండి. (పోస్టాఫీసు, బడి, గుడి, బ్యాంకు, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చౌకధరల దుకాణం, వైద్యశాల మొదలయినవి). ఒక్కొక్క దానికి ఒక గుర్తును కేటాయించుకోండి. మీ గ్రామంలోని వీధులను, రోడ్లను గీయండి. గ్రామంలో ఏవేవి ఎక్కడ ఉన్నాయో గుర్తులతో పటంలో చూపండి. గ్రామపటం తయారుచేయండి. అవి చేసే పనులు, అవి బాలలకు ఏవిధంగా సహాయపడతాయో రాయండి.

## ప్రశ్నించడం



బిందువాళ్ల మిత్రులంతా ఊరిపటం గీయాలని అనుకున్నారు. ఇందుకోసం వాళ్లందరూ వాళ్ల టీచర్ దగ్గరికి వెళ్లారు. టీచర్‌ను రకరకాల ప్రశ్నలు అడిగారు. అలాగే మీరు కూడా మీ ఊరు / వాడ పటం గీయడానికి టీచర్‌ని ఏయే ప్రశ్నలు అడుగుతారు? వాటిని రాయండి.

2. మీరు ఏ, యే సందర్భాలలో మీ టీచర్ సహాయం పొందుతారు ?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | నేను పటాన్ని చదువగలను. | ఔను / కాదు |
| 2. | పటంలో సూచించే గుర్తులను అర్థం చేసుకోగలను. | ఔను / కాదు |
| 3. | ఇంటినుంచి బడికి దారిని గీయగలను. | ఔను / కాదు |
| 4. | తరగతి, బడి పటాలు గీయగలను. | ఔను / కాదు |
| 5. | గ్రామపటం గీయడానికి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |






SCERT TELANGANA

# 15. నీరు - మన అవసరాలు





తరగతిలో పిల్లలందరూ కలిసి ఈ పాట పాడుతున్నారు. మీరూ పాడండి. పాట గురించి మాట్లాడండి.

చిటపట చినుకుల వాన - చిరుజల్లై కురిసే వాన
నేలంతా తడిపే వాన - హరివిల్లై విరిసేనా?

నల్ల మబ్బులతో ఆకాశంలో కదిలే ఈ వాన
గాలితరగల సాయంతో జాలువారే ఈ వాన
జలజల గలగల పారే సవ్వడి ఈ వాన
చెరువులు, బావులు నిండుగ నింపే ఈ వాన.

అందరి దాహం తీర్చగ దిగివచ్చే ఈ వాన
జీవరాశులన్నిటికి జీవధార ఈ వాన
పసిడి పంటల నవ్వగా పరుగెత్తే ఈ వాన
పరిసరాలను పచ్చదనంతో నింపే ఈ వాన.

వాననీరు ఎక్కడెక్కడికి చేరుతుంది?
నీరు ఎక్కడెక్కడ లభిస్తుంది?

SCERT TELANGANA





వాగులు, వంకలు, కాలువలు, బావులు, చెరువులు, నదుల వంటి నీటివనరులనుంచి మనకు నీరు లభిస్తుంది. సాధారణంగా మనం బావులు, కుళాయిలు, చేతిపంపు, కాలువల నుండి నీళ్లను తెచ్చుకొని పాత్రల్లో నిలవ చేసుకొని అవసరాలకోసం వాడుకుంటాం.



సలీంవాళ్ల ఇంట్లో నీళ్లు నిలువ చేసుకోవడానికి ఈ కింది పాత్రలు ఉపయోగిస్తారు. వాటిని చూడండి.



చిత్రంలో చూపిన పాత్రల్లో నీరు నిండుగా నింపితే –

దేంట్లో నీరు ఎక్కువగా పడుతుంది?
మీ ఇంట్లో ఏయే పాత్రల్లో నీరు నిలువ చేస్తారు?

మనం ఇళ్లలో నీటిని నిలువ ఉంచుకోవడంకోసం బిందెలు, కుండలు, బకెట్లు, సిమెంటు తొట్టెలు మొదలైనవి ఉపయోగిస్తాం. మన అవసరాలకు వాడుకుంటాం.

## మనకు నీరు ఎందుకు అవసరం?



మనం ప్రతిరోజూ నిద్రలేచినప్పటినుంచి రాత్రి నిద్రపోయేవరకు నీటిని అనేక అవసరాలకు ఉపయోగించుకుంటాం. కింది చిత్రాలను చూడండి. వాళ్లు ఏం చేస్తున్నారు?



SCERT TELANGANA





నీళ్లు ఇంకా ఏయే పనులకు ఉపయోగిస్తామో మీ మిత్రులతో చర్చించి రాయండి.

ఏయే పనులకు నీరు ఎక్కువ కావాలి! ఏయే పనులకు నీరు తక్కువ కావాలి?

## మొక్కలు బతకడానికి నీరు అవసరమా?

మనకు నీళ్లు అవసరం అని తెలుసుకున్నారు కదా! మనలాగే ఇంకా వేటికి నీళ్లు అవసరమో తెలుసా? మనతో పాటు మొక్కలకు కూడా నీరు అవసరమా? ఆలోచించండి. ఇందుకోసం కింది విధంగా చేయండి.



### చేసి చూడండి. ఏం జరిగిందో చెప్పండి.

రెండు మొక్కలను తీసుకోండి. ఒకదానికి రోజూ నీళ్లు పోయండి. రెండో దానికి నీళ్లు పోయకండి. ఇలా వారం రోజులు చేయండి. తర్వాత ఆ రెండు మొక్కలను చూడండి. ఏమి జరిగిందో పట్టికలో రాయండి.

| వారం | ఏం జరిగింది? | |
|---|---|---|
| | 1వ మొక్క | 2వ మొక్క |
| సోమవారం | | |
| మంగళవారం | | |
| బుధవారం | | |
| గురువారం | | |
| శుక్రవారం | | |
| శనివారం | | |
| ఆదివారం | | |



1వ మొక్క



2వ మొక్క



నీళ్లు లేకపోతే మొక్కలు వాడిపోతాయి. అందుకే మన ఇళ్లలో, పాఠశాలలో ఉండే మొక్కలకు రోజూ నీళ్లు పోయాలి. అప్పుడే మొక్కలు బాగా పెరుగుతాయి. అందంగా కనిపిస్తాయి.

సలీం పాఠశాల పరిశుభ్రత కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు. మిత్రులతో కలిసి పాఠశాలలో గులాబి, మందారం, గన్నేరు వంటి మొక్కలు తెచ్చి నాటాడు. వాటికి రోజు నీళ్లు పోశాడు. కొద్ది రోజులకు ఆ చెట్లన్నీ పూలు పూశాయి. ప్రార్థనాసమయంలో ఉపాధ్యాయులు సలీం చేసిన పనిని మెచ్చుకున్నారు. బడిలో పిల్లలందరూ మొక్కలకు నీళ్లు పోయాలని చెప్పారు.

మరి మీరు కూడా ఇలా చెట్లకు నీళ్లు పోస్తున్నారా? మీ ఇంట్లో లేదా బడిలో చెట్లకు, మొక్కలకు నీళ్లు పోయండి. మీరు నీళ్లుపోసి పెంచుతున్న మొక్కకు పూలు పూస్తే మీకు ఎలా అన్పిస్తుందో! చెప్పండి.

SCERT TELANGANA







## జంతువులకు నీళ్లు అవసరం

ఒకరోజు మధు, కిషన్ ఇంటికి వచ్చాడు. కిషన్ ఇంట్లో అక్కడక్కడ చిన్న చిన్న నీటిపాత్రలు కన్పించాయి. కిషన్ ఆ పాత్రల్లో నీళ్లు పోయగానే కోళ్లు వచ్చి నీళ్లు తాగసాగాయి. కోడి నీళ్లు తాగే విధానం చూసిన మధుకు భలే ముచ్చటేసింది. దీన్ని బట్టి మీకేమి తెలిసింది? మనకూ, మొక్కలకూ నీరు అవసరమున్నట్లే జంతువులకు కూడా నీరు అవసరం. జంతువులకు కూడా నీరు అవసరమని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు చెప్పండి. మీ మిత్రులతో కలిసి ఆలోచించండి.

మీరు ఏ ఏ జంతువులు నీళ్లు తాగడం చూశారు?

జంతువులకు నీళ్లు తాగడానికే కాకుండా ఇంకా ఎందుకోసం అవసరం?

### మీకు తెలుసా?



ఒంటె ఒకసారి నీళ్లను తాగితే చాలా రోజుల వరకు నీళ్లు తాగకుండా ఉండగలుగుతుంది. నీళ్లు దొరికినపుడు బాగా తాగి నీటిని తన శరీరంలో నిలువ చేసుకుంటుంది.

మొక్కలు, జంతువులు, మనుష్యులు బతకడానికి నీళ్లు అవసరం.

## మనం ఎలాంటి నీటిని తాగాలి?




మధు, కిషన్ పాఠశాలలో ఆడుకుంటున్నారు. మధుకు దాహం వేసింది. వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్లి గ్లాసును కుండలో ముంచబోయాడు. కిషన్ వెంటనే మధు చేయి పట్టుకుని అలా నీళ్లలో గ్లాసుతో పాటు చేతిని ముంచవద్దని అన్నాడు. కిషన్ మధుతో ఇలా ఎందుకు అని ఉంటాడు? చేత్తో గ్లాసును పట్టుకొని నేరుగా కుండలో ముంచితే ఏమౌతుందో? ఆలోచించండి.



## చేసి చూడండి. ఏం జరిగిందో చెప్పండి.

కిషన్ రెండు పెద్దగాజు గ్లాసులు తీసుకొచ్చాడు. రెండింటిని నీటితో నింపాడు. ఒక గ్లాసులోని నీళ్లలో మధు చేయిని ముంచమన్నాడు. మధు అలాగే చేశాడు. ఏం జరిగి ఉంటుంది? మీరు కూడా ఇలాగే చేసి చూడండి. మొదటి గ్లాసులో మీ చేతిని ముంచండి. గ్లాసులోని నీటిరంగు ఎలా మారింది? రెండో గ్లాసులోని నీరు ఎలా ఉంది? ఏ గ్లాసులోని నీరు మురికిగా మారింది? ఈ మురికి ఎక్కడినుంచి వచ్చింది? దీన్నిబట్టి మీరేమి తెలుసుకొన్నారు?




మనం ఆడుకునేటప్పుడు, పనులు చేసేటప్పుడు మన





SCERT TELANGANA

చేతులకు దుమ్ము, ధూళి, మలినాలు అంటుకుంటాయి. చేతులను కడుక్కోకుండా, తాగేనీటిలో చేతులను పెడితే ఆ మలినాలన్నీ నీటిలోకి చేరతాయి. అలాంటి నీళ్లు తాగితే రోగాలు వస్తాయి. కాబట్టి దుమ్ము, ధూళి మలినాలు కలువనటువంటి పరిశుభ్రమైన నీరు తాగాలి.



బావులు, కుంటలు, చెరువులు, కాలువలు మొదలయిన వాటిలో నీరు ఉంటుందని తెలుసుకదా! కింది చెరువు బొమ్మ చూడండి.






చెరువులో ఎవరెవరు ఏమేమి చేస్తున్నారు?

వాళ్లు చేస్తున్న పనులవల్ల చెరువులోని నీరు ఏమౌతుంది?

ఈ చెరువులోని నీళ్లు తాగితే ఏమౌతుంది?

చెరువులు, బావుల్లో చెత్తా చెదారం, దుమ్ము, ధూళితోపాటు బట్టలు ఉతకడం, పాత్రలు కడగడం వంటివాటివల్ల మలినాలు చేరతాయి. వాటితోపాటు మనకు హానిచేసే క్రిములు కూడా నీటిలోకి చేరతాయి. ఇలాంటి నీరును 'అపరిశుభ్రమైన నీరు' లేదా 'కలుషితమైన నీరు' అని అంటారు. ఇలాంటి నీళ్లు తాగితే వాంతులు, విరేచనాలు, కామెర్లు, కలరా వంటి రోగాలు వస్తాయి.







## మంచి అలవాట్లు

మనకు వచ్చే వ్యాధుల్లో ఎక్కువ వ్యాధులు కలుషితమైన నీటిని తాగడంవల్లనే వస్తాయి. ఇందుకోసం మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మనకు మంచి అలవాట్లు ఉండాలి! అవి ఏమై ఉంటాయో ఆలోచించండి.

కుండలోని నీటిని గరిటెతో గ్లాసులో పోసుకొని తాగాలి.

గ్లాసుతో నీళ్లు తాగేటపుడు నోటికి ఆనించి తాగకూడదు. గ్లాసు ఎత్తి తాగాలి.

చెరువుల్లోని, బావుల్లోని నీరు తాగగూడదు.

బోరు, నల్లాల ద్వారా వచ్చే సురక్షితమైన నీరు మాత్రమే తాగాలి;
వడబోసిన నీరు మాత్రమే తాగాలి.

ఒకసారి వాడిన, మందంలేని ప్లాస్టిక్ సీసాలో నీళ్లు తాగరాదు.

ప్లాస్టిక్ సీసాలోని నీళ్లలో ప్లాస్టిక్ కరిగిపోయి విషపదార్థాలు చేరతాయి.

మందమైన ప్లాస్టిక్ సీసాలోనే నీళ్లు తెచ్చుకోవాలి.



## శుభ్రమైన నీళ్లు అందరికీ అందుబాటులో ఉంటాయా?



రజని వాళ్ల ఇంట్లో నల్లా ఉంది. నల్లాలో వచ్చిన నీళ్లను మాత్రమే వాడుకుంటారు. వెంకన్న వాళ్లింట్లో నల్లా లేదు. వాళ్లు వీధిలోని నల్లా దగ్గర నీళ్లు తెచ్చుకుంటారు. ఆ వీధి నల్లా దగ్గర ఎలా ఉందో కింది చిత్రం చూడండి.

ఇలాంటి పరిసరాలలోని నీళ్లు తెచ్చుకుని తాగితే ఏమౌతుంది?

వీధి నల్లా దగ్గర శుభ్రంగా ఉండాలంటే మనం ఏం చేయాలి?

సాధారణంగా నీటిని బిందెల్లో, కుండల్లో నింపి పెట్టుకొంటారు. కొంతమంది ఇళ్లలో రంజనులో కూడా నీటిని నింపి పెట్టుకుంటారు. రంజనులో నీళ్లు నువ్వెప్పుడైనా తాగావా? ఎలా ఉంటాయి? రంజనులో నీళ్లుపోసిన తర్వాత ఒక గంట తరవాత చూడండి. ఏం గమనించారు? రంజనులోని నీరు చల్లగా ఉంటుంది. రజని వాళ్ల మామయ్య ఇంట్లో వాటర్ బబుల్‌ను చూసింది. అట్లాగే కరెంటు ద్వారా నీటిని శుద్ధిచేసే పరికరాన్ని చూసింది. ఇది ఎందుకని అడిగింది.




తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA




'ఇది నీటిని శుద్ధిచేస్తుంది' అని రజనికి వాళ్ల మామయ్య చెప్పాడు. మరి మీ ఊళ్లో కూడా ఇలా నీళ్లక్యాను లేదా బబుల్స్‌తో నీళ్లు తెప్పించుకుంటున్నారా? ఎందుకు తెప్పించుకొంటున్నారు? ఇంకా ఎవరెవరి ఇళ్లలో నీటిని శుద్ధిచేసే పరికరాలు ఉన్నాయో తెలుసుకొని చెప్పండి.

నీటిలో క్లోరిన్ బిళ్లలు వేయడం లేదా బ్లీచింగ్ పౌడరు వేస్తే నీటిలోని క్రిములు చనిపోతాయి.



## నీటికొరత



రజనివాళ్లింట్లో చేదబావి ఉంది. రజనివాళ్లమ్మ వేసవిలో బకెట్‌ను బావిలోకి వదిలింది. కానీ బకెట్‌కు నీళ్లు అందలేదు. తాడు సరిపోలేదు. తాడు తీసుకునిరమ్మని రజనికి చెప్పింది. తాడు ఉంది కదా! మళ్లీ ఎందుకు? అని అడిగింది రజని. వేసవికాలం కదా! బావిలో నీళ్లు లోతుకు వెళ్లాయి. బకెట్‌కు అందడం లేదు అని రజని వాళ్ల అమ్మ చెప్పింది.

ఇలా బావిలోని నీరు లోపలికి ఎందుకు వెళ్లి ఉంటుంది?

ఏ కాలంలో బావిలో నీరు తగ్గుతుంది? ఎందుకు?

వేసవి కాలంలో బావులు, చెరువులు ఎండిపోతాయి. బోరుబావుల్లో కూడా నీరు అడుగంటిపోతుంది. ఊళ్లలో జనానికి అవసరానికి చాలినంత నీళ్లు దొరకవు. ఇలాంటి పరిస్థితినే 'నీటి ఎద్దడి' అంటారు. అలాంటి సమయాల్లో ప్రభుత్వమే ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేస్తుంది. ఇలా మీ గ్రామంలో ఎప్పుడైనా జరిగిందా? ట్యాంకర్లో నీటిని ఎప్పుడైనా తెచ్చారా? ఎందుకు తెచ్చి ఉంటారు? ఇంకా ఏయే సందర్భాలలో ట్యాంకర్లలో నీటిని తెస్తారు?

SCERT TELANGANA



వేసవిలో నీరు దొరక్కపోతే ఏ ఏ ఇబ్బందులు కలుగుతాయి?
వేసవిలో నీటికొరత తీరాలంటే ఏం చేయాలి?



## నీటిని పొదుపు చేయడం

రహీం వేసవి సెలవుల్లో హైదరాబాద్‌కు వచ్చాడు. వాళ్ల చిన్నాన్న ఇంటి పెరట్లో ఉన్న పెద్ద గుంతను చూశాడు. 'ఇది ఎందుకు?' అని అడిగాడు రహీం. ఇది ఇంకుడు గుంత. వర్షాకాలంలో వర్షపు నీటిని, ఈ గుంతలోకి మళ్లిస్తే భూమిలో నీటినిలువలు పెరుగుతాయి. నీటినిలువలు పెంచుకోవడం ఎంత ముఖ్యమో, నీటిని పొదుపుగా వాడుకోవడం కూడా అంతే ముఖ్యం అని రహీంవాళ్ల చిన్నాన్న చెప్పాడు.

నీటిని పొదుపుగా వాడాలి. కాపాడుకోవాలి అని తెలుసుకున్నారు కదా! మరి కింది చిత్రాలు చూడండి. వీటిని చూసి మీరేం గ్రహించారు?







మొదటి చిత్రంలో నీరు ఏమౌతున్నది? ఇలా ఎందుకు జరుగుతున్నది?
రెండో చిత్రంలో ఏం జరుగుతున్నది? ఇంకా ఇలా ఎప్పుడెప్పుడు నీరు వృథా అవుతుంది?
మూడో చిత్రం చూడండి. నీరు ఎలా వృథా అవుతున్నది? దీనివల్ల ఎవరికి నష్టం కలుగుతుంది?
ఇలాంటి సందర్భాలలో నీరు వృథాకాకుండా ఉండటానికి ఏం చేయాలి?



SCERT TELANGANA

నీరు మనకు ఎంతో ముఖ్యమైనది. మనం జీవించడానికి నీరు అవసరం. ఇలాంటి నీటిని వృథా చేయకూడదు. పొదుపుగా వాడాలి. పరిశుభ్రమైన నీటినే తాగాలి. కలుషితమైన నీటిని తాగడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి.

**నీటి వృథాను అరికడదాం - నీటిని పొదుపుగా వాడుకుందాం - ఇది మన కర్తవ్యం**

## కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | నీటినిలువలు | 2. | నీటి ఉపయోగాలు | 3. | పరిశుభ్రమైన నీరు |
| 4. | కలుషితమైన నీరు | 5. | నీటిని వృథాచేయడం | 6. | ఇంకుడు గుంత |

## మనం నేర్చుకున్నవి

- వాగులు, కాలువలు, బావులు, చెరువులు, నదులు వంటి నీటివనరులనుంచి నీరు లభిస్తుంది.
- తాగడం, బట్టలు ఉతకడం, పాత్రలు కడగడం, స్నానంచేయడం వంటివాటికి నీటిని ఉపయోగిస్తారు.
- జంతువులు, మొక్కలు, మనుష్యులు బతకడానికి నీరు అవసరం.
- సాధారణంగా నీటిని కుండ, బకెట్, బిందె, తొట్టి, ట్యాంక్‌లలో నిలువచేస్తారు.
- కలుషితమైన నీటిని తాగడంవల్ల అనేక వ్యాధులు వస్తాయి.
- నీటిని పొదుపుగా వాడుకోవాలి. శుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి.
- పైపులనుంచి, ట్యాంకులనుంచి, నల్లాల నుండి నీరు వృథా కాకుండా చూడాలి.

## ఇవి చేయండి



### విషయావగాహన

1. నీరు లేకుంటే ఏమవుతుంది?
2 నీటి వనరులకు కొన్ని ఉదాహరణలు చెప్పండి. మీ ప్రాంతంలో ఉన్న నీటివనరులేవి?
3. మీ ఇంట్లో నీటిని వేటిలో నిలువ చేస్తారు?
4. మీ ఇంట్లో ఎప్పుడెప్పుడు నీరు వృథా అవుతుంది? దీన్ని అరికట్టడానికి మీరేం చేస్తారు?
5. మీ పరిసరాల్లో నీరు ఎక్కడెక్కడ వృథా అవుతుందో ఉదాహరణలు చెప్పండి.
6. చెరువు నీళ్లు, నల్లా నీళ్లల్లో ఏవి తాగడానికి మంచిది? ఎందుకు?
7. నీటిని మనం పొదుపుగా వాడాలి కదా! ఇందుకోసం మీరు చేసే కనీసం 5 పనులు రాయండి.





SCERT TELANGANA

8. మనమందరం పరిశుభ్రమైన నీరు తాగాలి? ఎందుకంటే ................................

9. కొన్ని ప్రాంతాలలో తాగడానికి, ఇతర అవసరాలకు కూడా ట్యాంకరులో నీళ్లను సరఫరా చేస్తారు. ఆ ప్రాంతంవాళ్లు నీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలి? వృథాకాకుండా ఏమేమి చేయాలి?



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. మీ ఇంట్లో నీటిని దేంట్లో నిలువచేస్తారు? వాటి బొమ్మలు గీయండి.




## సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మనం ప్రతి రోజూ నీళ్లు తాగుతాం కదా! ఎన్నిసార్లు తాగుతామో తెలుసుకుందామా! మీరు ఉదయంనుంచి రాత్రి పడుకొనే వరకు ఎన్ని గ్లాసుల నీరు తాగుతారో లెక్కించండి. ఆ వివరాలను కింది పట్టికలో రాయండి.

| నీళ్లు తాగిన సమయం | ఎన్ని గ్లాసులు నీళ్లు తాగారు? |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

SCERT TELANGANA



- మొత్తం ఎన్ని గ్లాసులు నీళ్లు తాగావు?
- ఏ సమయంలో ఎక్కువ సార్లు నీళ్లు తాగావు?
- నీలాగే మీ మిత్రులు కూడా రాశారు కదా! వాళ్లు కూడా ఎన్ని గ్లాసులు తాగారో తెలుసుకోండి?
- నీ కంటే ఎక్కువ నీళ్లు తాగిన వాళ్లు ఎవరు?
- నీకంటే తక్కువ నీళ్లు తాగిన వాళ్లు ఎవరు? అందరి కంటే ఎక్కువ నీళ్లు ఎవరు తాగారు?
- అందరికంటే తక్కువ నీళ్లు తాగింది ఎవరు?



## ప్రశంస

1. లత ఒకరోజున ఆడుకోవడానికి తన స్నేహితురాలు ఇంటికి వెళుతున్నది. దారిలో నల్లా (కుళాయి) దగ్గర కొందరు బట్టలు ఉతుకుతున్నారు. ఆమె నల్లాను ఆపివేసి అక్కడున్నవారికి నీటిని వృథా చేయవద్దని వివరించింది.

లత చేసిన పని మంచిదా? కాదా? ఎందుకు?



## ప్రశ్నించడం

1. సోము నీటి పొదుపు గురించి, నీరు పరిశుభ్రం కావడం గురించి తెలుసుకోవాలనుకున్నాడు. ఇందుకోసం వాళ్ల టీచరు దగ్గరికి వెళ్లాడు. సోము వాళ్ల టీచరును ఏమేమి అడిగి ఉంటాడు? టీచరు ఏం చెప్పి ఉంటారు?

2. జంగు ఒకసారి హైదరాబాదుకు వచ్చాడు. అక్కడ ట్యాంకర్లలో నీళ్లు తేవటం చూశాడు. జంగుకు చాలా ఆశ్చర్యం అనిపించింది? ట్యాంకర్లలో నీరు తేవడం ఎందుకని? అక్కడే ఉన్న హుస్సేన్ తాతను అడిగాడు. జంగు చాలా ప్రశ్నలు అడిగాడు. నీవైతే ఏమేమి అడుగుతావు?



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | ఏయే వనరులనుంచి మనకు నీరు లభిస్తుందో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | నీరు ఎలా అపరిశుభ్రం అవుతుందో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | నీటిని పొదుపుగా ఎలా, ఎందుకు వాడుకోవాలో చెప్పగలను. | ఔను / కాదు |
| 4. | మా ప్రాంతంలోని నీటివనరులను గుర్తిస్తాను. | ఔను / కాదు |
| 5. | నీటి వృథా, పొదుపు గురించి ప్రశ్నించగలను. | ఔను / కాదు |





SCERT TELANGANA

# 16. ఊరికి పోదాం



అబ్దుల్లా వాళ్లబంధువుల ఇంట్లో పెళ్ళికి అమ్మా నాన్నలతో కలిసి ముంబాయి బయలుదేరాడు. వాళ్లంతా కలిసి ఇంటి నుంచి రైల్వేస్టేషన్‌కు  లో వెళ్లారు. ప్లాట్‌ఫారంమీదికి ముంబాయి వెళ్లే  వచ్చి ఆగింది. అబ్దుల్లా, వాళ్ల అమ్మానాన్నా ముంబాయి వెళ్లే  ఎక్కారు. రైలులో రాత్రంతా ప్రయాణంచేసి ఉదయం ముంబాయికి చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌కు దగ్గరగా ఉన్న బంధువుల ఇంటికి  లో వెళ్లారు. ఉదయం అమెరికానుంచి పెళ్లికి వస్తున్న, వాళ్ల మామయ్యను కలుసుకోవడానికి  లో విమానాశ్రయానికి వెళ్లారు. అక్కడ  చూశారు.  దిగిన మామయ్యను కలుసుకొని అందరూ  లో ఇంటికి చేరుకొన్నారు. సాయంత్రం  లో సముద్రం మధ్యలో ఉన్న ఎలిఫెంటా గుహలకు వెళ్లారు. మరుసటి రోజున పెళ్లి బాగా జరిగింది. పెళ్లి సామాన్లు  లో వేసుకొని అందరూ తిరుగు ప్రయాణమయ్యారు.

ప్రయాణం అంటే ఏమిటి?


అబ్దుల్లా ఏ ఏ వాహనాలలో ప్రయాణించాడు?

ఏ ఏ వాహనాలు చూశాడు?

పై వాహనాలలో మీరు వేటిని చూశారు? వేటిలో ప్రయాణించారు?

SCERT TELANGANA









అబ్దుల్లా ఏయే వాహనాలు చూశాడో, వేటిలో ప్రయాణించాడో తెలుసుకున్నారు కదా! వాహనాలు ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి ఉపయోగపడతాయి. వీటిలో ప్రయాణం చేసి మనం వెళ్లాలనుకున్న ప్రాంతాలకు చేరవచ్చు.

ఇప్పటి వరకు వివిధ రకరకాల వాహనాలను గురించి తెలుసుకున్నారు కదా! వీటిలో కొన్ని నీటిలో ప్రయాణిస్తాయి, మరికొన్ని గాలిలో ప్రయాణిస్తాయి, ఇంకొన్ని నేలమీద ప్రయాణిస్తాయి. కింది చిత్రాన్ని చూడండి. ఏవేవి ఎక్కడ ప్రయాణిస్తున్నాయో చెప్పండి.





నేలమీద, నీటిమీద, గాలిలో ప్రయాణించే వాహనాలు మీకు తెలుసా? వాటి పేర్లను కింది పట్టికలో రాయండి.

| నేలమీద ప్రయాణించేవి | నీటిలో ప్రయాణించేవి | గాలిలో ప్రయాణించేవి |
|---|---|---|
| | | |

మీ ఊరిలో ఏ ఏ రకాల వాహనాలు ఉన్నాయి?


SCERT TELANGANA







కింది చిత్రాలు చూడండి. వీటిలో మీ ఊరిలో ఉపయోగించేవాటికి రంగులు వేయండి.



మీ ఊరిలో వేటిని ప్రయాణానికి ఉపయోగిస్తున్నారో గుర్తించారు కదా! ఇవి కాకుండా ఇంకా ఏయే వాహనాలను మీ ఊరిలో ప్రయాణించడానికి ఉపయోగిస్తారు?





SCERT TELANGANA



మీరున్న చోటునుంచి దగ్గరి ప్రాంతాలకు వెళ్లడానికి ఏ వాహనాలను ఉపయోగిస్తారు? దూరంగా ఉన్న ఊర్లకు వేటిలో వెళ్తారు. సుదూర ప్రాంతాలకు వేటిలో వెళ్తారో చెప్పండి. వాటిని కింది పట్టికలో రాయండి.

| దగ్గరి ప్రాంతాలకు వెళ్లడానికి | దూర ప్రాంతాలకు వెళ్లడానికి | చాలా దూర ప్రాంతాలకు (సుదూర ప్రాంతాలకు) వెళ్లడానికి |
|---|---|---|
| | | |

ప్రయాణించే దూరం, అవసరాన్ని బట్టి వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తారు. దగ్గరగా ఉండే ప్రదేశానికి నడిచి వెళతారు. సైకిల్, ఆటో, రిక్షా, పడవ, గుర్రపు బండి వంటి వాహనాలపై కూడా వెళతారు. దూరంగా ఉండే ప్రాంతాలకు బస్సు, రైలు, కారు, మోటార్ సైకిల్, జీపు వంటివాటిల్లో వెళతారు. చాలా దూర ప్రాంతాలకు, విదేశాలకు విమానాలలో, ఓడలలో ప్రయాణిస్తారు.



సూరారం ఊరు అడవికి దగ్గరగా ఉంది. ఆ ఊరిలోనివాళ్లు అప్పుడప్పుడు అడవికి వెళుతూ ఉంటారు. బంక, తేనె, కుంకుడుకాయలు మొదలయిన వాటికోసం అడవికి వెళతారు. అయితే అడవిలోకి పోవడానికి రోడ్డు లేదు.

వీళ్ళు అడవిలోకి వెళ్లడానికి దేనిపైన వెళతారో ఆలోచించండి.

సూరారం ఊరికి బస్సులు కూడా వస్తాయి. సూరారంనుంచి ఇంకా దూరంగా ఉండే గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంవల్ల బస్సులు వెళ్లవు. మరి ఇలాంటి గ్రామాలకు ఎలా వెళతారు? శివరాత్రికి సూరారం ఊర్లోనివాళ్లందరూ మల్లన్న జాతరకు వెళ్లాలనుకున్నారు. ఇందుకోసం వాళ్లు ఒక బస్సును మాట్లాడుకున్నారు. బస్సులో అందరూ శివరాత్రికి మల్లన్న జాతరకు కొమరవెల్లి వెళ్లి వచ్చారు.



- ఏయే సందర్భాలలో ప్రత్యేకంగా బస్సులు మాట్లాడుకుని వెళతారు?
- ఒకవేళ ఆ ఊళ్లకు బస్సులు లేకుంటే ఎలా వెళతారు?

బస్సు సౌకర్యంలేని ఊర్లు ఇంకా ఉన్నాయి. ఇలాంటి ఊర్లలో ఏయే ప్రయాణ సాధనాలు ఉంటాయి? అలాగే కొన్ని ఊళ్లకు బస్సులు రావు. అలాంటి ఊళ్లలోని వాళ్లు ఎలా ప్రయాణాలు చేస్తారు?

కింది ప్రయాణ సాధనాల పేర్లను చదవండి. వాటిలో ఏవేవి, ఏయే ప్రాంతాల్లో ఉపయోగిస్తారు? ఆలోచించి రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సైకిల్ | ఎడ్లబండి | ఆటో | స్కూటర్ | ట్రాక్టర్ | రిక్షా |
| జీప్ | బస్సు | వ్యాన్ | లారీ | బైక్ | పడవ |





SCERT TELANGANA

| అటవీప్రాంతంలో తిరగడానికి ఉపయోగపడేవి | రోడ్డులేని ఊర్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి | బస్సులేని ఊర్ల నుంచి ఇతర ఊర్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి | జాతరలకు, పెళ్లిళ్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి |
|---|---|---|---|
| | | | |



ప్రతి ఊరిలోని వాళ్లకూ ప్రయాణం చేయడానికి రకరకాల వాహనాలు అవసరమౌతాయి. చాలా ఊర్లకు రోడ్డు సౌకర్యం ఉంది. ఇలాంటి ఊర్లకు బస్సులు వస్తాయి. బస్సులలో ఇతర ఊర్లకు వెళతారు. రోడ్డు సౌకర్యం లేని ఊర్లో వాళ్లు ఇతర ఊర్లకు వెళ్లడానికి ఎడ్లబండ్లను, సైకిళ్లను, మోటార్ సైకిళ్లను, ఆటోలను, జీపులను ఉపయోగిస్తారు.







SCERT TELANGANA

బండ్లను లాగడానికి ఎడ్లను ఉపయోగిస్తాం. కొన్ని బండ్లను లాగడానికి గుర్రాలను కూడా కడతారు. ఏనుగులు, గాడిదలు, ఒంటెలను కూడా ప్రయాణాలకు ఉపయోగిస్తారు. కింది చిత్రాలు చూడండి. వీటిని మీరెప్పుడైనా చూశారా?











ఈ మధ్య కాలంలో ఎడ్లబండ్ల, గుర్రపు బండ్ల వాడకం తగ్గింది కదా! ఎందుకో ఆలోచించండి.

కొన్ని ఊర్లలో పెళ్లిళ్లకు, జాతరలకు వెళ్లడానికి బస్సు, వ్యాన్, లారీ, ట్రాక్టర్లలో వెళుతూంటారు. మరికొన్ని ఊర్లలో ఇప్పటికీ కూడా ఎడ్లబండ్లపైనే ఒక ఊరి నుంచి మరొక ఊరికి వెళుతూంటారు.

మరి మీ ఊరిలో జాతరలు, పెండ్లిళ్లు వంటివాటికి వేటిపైన వెళతారు?



కొంతమంది వాళ్ల ఊరిలో పనులు దొరకక వేరే ఊళ్లకు వలస వెళుతుంటారు. ఇలాంటి వాళ్లు తమకు అవసరమైన సామగ్రిని తమతో తీసుకెళతారు. ఇందుకోసం ఎడ్లబండి, ట్రాక్టర్లు, వ్యాన్‌లమీద వెళుతుంటారు. కొన్ని ప్రాంతాలలో పడవల్లో కూడా ప్రయాణం చేస్తుంటారు.





SCERT TELANGANA



## ఇలా ప్రయాణం చేయవచ్చా?

కింది చిత్రాలు చూడండి. వేటిలో ప్రయాణం చేస్తున్నారు? ఇలా ప్రయాణం చేయడంవల్ల ఏం జరగవచ్చు? ఆలోచించండి.














వీటిద్వారా మీరేం తెలుసుకున్నారో చెప్పండి. చిత్రాల్లో ఉన్న విధంగా ప్రయాణం చేయడం ప్రమాదకరం. ఇలాంటి ప్రయాణాలు చేయగూడదు.

SCERT TELANGANA





### ఇప్పుడు మనం చూస్తున్న వాహనాలు గతంలో కూడా ఉండేవా?

ఇప్పుడు ఆటోలు, స్కూటర్లు, సైకిళ్లు, బస్సులు, రైళ్లు, విమానాలు, పడవలు మొదలయిన వాటిని ప్రయాణాలు చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఇవి పూర్వకాలంలో కూడా ఉండేవా? ఇవి లేని కాలంలో ఎలా ప్రయాణం చేసేవారు? మీరు మీ ఊరిలోని పెద్దవారిని లేదా తాతయ్యను లేదా ముసలివాళ్లను, అమ్మమ్మను, నాన్నమ్మను ఇలా ఎవరినైనా అడగండి. వాళ్లు చిన్నతనంలో ఎక్కడికైనా ప్రయాణించాలంటే ఎలా ప్రయాణం చేసేవారు? తెలుసుకొని చెప్పండి.



### మీరూ ఇలా చేయగలరా?



కొన్ని ఖాళీ అగ్గిపెట్టెలు తీసుకోండి. అగ్గిపెట్టెలన్నింటినీ ఒక దానితో ఒకటి దారంతోగాని తీగతో గాని కట్టండి. ప్రతి పెట్టెకూ ఇంజక్షన్ సీసా మూతకు ఉపయోగించే రబ్బరులను చక్రాలుగా బిగించండి. ముందున్న అగ్గిపెట్టెకు దారం కట్టి లాక్కుంటూ వెళ్ళండి. అగ్గిపెట్టె రైలుతో ఆటలు ఆడుకోండి. అగ్గిపెట్టెలతో కాకుండా ఇంకా వేటితో ఇలా తయారు చేసుకోవచ్చు? చేసి చూడండి.

### కీలక పదాలు

1. ప్రయాణం
2. ప్రయాణ సాధనాలు
3. వాహనాలు
4. గాలిలో ప్రయాణించేవి
5. నీటిమీద ప్రయాణించేవి
6. నేలమీద ప్రయాణించేవి
7. ప్రయాణానికి జంతువులు
8. ప్రయాణాల్లో ప్రమాదాలు
9. పూర్వకాలంలోని ప్రయాణ సాధనాలు

### మనం నేర్చుకున్నవి

- ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతం వెళ్ళడానికి వాహనాలను ఉపయోగిస్తారు.
- ప్రయాణానికి బస్సు, ఆటో, రైలు, విమానం, పడవ లాంటి సాధనాలను ఉపయోగిస్తారు.
- ఎడ్లబండ్లు, గుర్రపుబండ్లను కూడా ప్రయాణానికి ఉపయోగిస్తారు. అలాగే ఒంటెలను, గాడిదలను, ఏనుగులను కూడా అక్కడక్కడ ప్రయాణానికి వాడుతున్నారు. అయితే వీటి వాడకం తగ్గింది.
- ప్రయాణించే దూరం, అవసరాన్ని బట్టి వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తారు.
- కిక్కిరిసిన వాహనాలలో, ఎక్కువమంది ఎక్కిన ఆటోలలో ప్రయాణించడం ప్రమాదకరం. అలాగే ప్రైవేటు వాహనాలైన జీపులు, ట్రాక్టర్లు, లారీలు మొదలయిన వాటిలో ప్రయాణం చేయగూడదు.

SCERT TELANGANA





## ఇవి చేయండి

### విషయావగాహన

1. ప్రయాణం అంటే ఏమిటి? మీరు ఏయే వాహనాల్లో ప్రయాణించారు?

2. కింది వాహనాల పేర్లు చదవండి. వాటిని పట్టికలో రాయండి.

   లారీ, బస్సు, ఆటో, రైలు, ట్రాలీ ఆటో, విమానం, పడవ, గాడిద, గుర్రం, ఎడ్లబండి, హెలికాప్టర్, జీపు, గుర్రపు బండి, గాడిద, సైకిలు, రిక్షా, ఒంటె, ఏనుగు, ట్రాక్టర్.

| నేలమీద వెళ్లేవి | నీటి మీద వెళ్లేవి | గాలిలో వెళ్లేవి |
|---|---|---|
| | | |

3. సైకిల్‌కు, మోటర్ సైకిల్‌కు మధ్య పోలికలు, భేదాలు రాయండి.

4. ఏయే జంతువులను ప్రయాణం చేయడానికి ఉపయోగిస్తారు?

5. చిత్రాలు చూడండి.





చిత్రాల్లో చూపిన విధంగా ప్రయాణించడం ప్రమాదకరం. ఎందువల్లనంటే.........................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

SCERT TELANGANA



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. మీకు నచ్చిన రెండు వాహనాల బొమ్మలు గీయండి. పేర్లు రాయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. ఆదివారంనాడు ఒక గంటసేపు మీ వీధిలో తిరిగిన వాహనాలను చూడండి. పట్టికలో రాయండి.

| తిరిగిన వాహనం పేరు | తిరిగినవాటి సంఖ్య |
|---|---|
| | |
| | |
| | |
| | |

- ఏ వాహనాలు ఎక్కువగా తిరిగాయి? ఏ వాహనాలు తక్కువగా తిరిగాయి?

2. బంకమట్టి, చొప్పబెండ్లు, అట్టముక్కలతో బస్సును / బండిని తయారుచేయండి. ప్రదర్శించండి.



## ప్రశంస

1. ప్రయాణానికి వాహనాలే కాకుండా, జంతువులు కూడా ఉపయోగపడుతున్నాయి కదా! వాటిపట్ల మనం ఎలా ఉండాలి?

2. మీ తరగతిలో బస్సు / బండి బొమ్మలు ఎవరు బాగా తయారు చేశారు? అవి మీకు ఎందుకు బాగా నచ్చాయి ?



## ప్రశ్నించడం

1. గతంలో ప్రయాణించడానికి వేటిని ఉపయోగించేవారో తెలుసుకోడానికి అబ్దుల్లా తాతయ్య దగ్గరకు వెళ్లాడు. అబ్దుల్లా తాతయ్యను ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు.



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | మా ప్రాంతంలో ఏ ఏ వాహనాలు తిరుగుతున్నాయో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | ప్రయాణసాధనాల గురించి వివరిస్తాను. వాటిని పట్టికలో రాస్తాను. | ఔను / కాదు |
| 3. | వాహనాల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |
| 4. | ఏయే సందర్భాలలో ఏయే వాహనాలను ఉపయోగిస్తారో చెప్పగలను. | ఔను / కాదు |
| 5. | ప్రయాణానికి ఏయే జంతువులను ఉపయోగిస్తారో చెప్పగలను. | ఔను / కాదు |
| 6. | ప్రయాణసాధనాలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA



